Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 | సంచిక : 24 | బుధవారం | నవంబర్ 19, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 02 | Issue No : 24 | Wednesday | 19 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## మారేడుమిల్లిలో కాల్పులు

**ఆరుగురు మావోయిస్టులు మృతి**

మారేడుమిల్లి (అల్లూరి) : అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. మారేడుమిల్లిలో మావోయిస్టుల కదలికలపై భద్రతా బలగాలకు సమాచారం అందడంతో ఆ ప్రాంతంలో పటిష్టమైన కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తున్నది. అక్కడ ఇంకా కాల్పులు కొనసాగుతున్నట్లు సమాచారం.

## నేడు పుట్టపర్తికి మోడీ రాక



**కోయంబత్తూరులో దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సుకు శ్రీకారం**

- 9 కోట్ల రైతులకు - 18,000 కోట్లు పంపిణీ
- పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొననున్న ప్రధాని
- స్మారక నాణెం-స్టాంపుల విడుదల


న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నవంబర్ నేడు ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడులలో పర్యటించను న్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మరియు కోయంబత్తూరులో పలు ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొననున్న ప్రధాని ఉదయం 10 గంటల ప్రాంతంలో ప్రధాని పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా పవిత్ర మందిరం మరియు మహాసమాధిని సందర్శించి నివాళులు అర్పిస్తారు.

తర్వాత ఉదయం 10:30 గంటలకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొని, ఆయన జీవితం, బోధనలు మరియు శాశ్వత వారసత్వాన్ని స్మరించేందుకు రూపొందించిన స్మారక నాణెం మరియు తపాలా స్టాంపుల సమితిని విడుదల చేస్తారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సభను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. కోయంబత్తూరులో దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సు ప్రారంభం పుట్టపర్తిలో కార్యక్రమాలు ముగిసిన అనంతరం ప్రధానమంత్రి తమిళనాడులోని కోయంబత్తూరుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1:30 గంటలకు నిర్వహించే దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సును ఆయన అధికారికంగా ప్రారంభిస్తారు.

2లో

### నేడు సత్యసాయి, కడప జిల్లాలకు

## సీఎం చంద్రబాబు



- శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు
- కడప జిల్లా నుంచి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల
- అన్నదాత సుఖీభవ రెండో విడతలో 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్ల జమ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి నేరుగా మంగళవారం సాయంత్రం పుట్టపర్తికి చేరుకోనున్న సీఎం రాత్రికి అక్కడే బస చేయనున్నారు. నేటి ఉదయం 9.25 నిముషాలకు పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి ప్రధాని మోదీతో కలిసి శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. 10 గంటలకు సాయి కుల్వంత్ హాల్లో భగవాన్ శ్రీసత్యసాయి మహా సమాధిని ఇరువురు నేతలు దర్శించుకోనున్నారు.

అనంతరం శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే శతజయంతి ఉత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరు అవుతారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం 1.15 గంటలకు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రికి సీఎం చేరుకోనున్నారు. స్థానికంగా గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శించి అనంతరం రైతులతో సీఎం ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు.

2లో



### పెద్దశేష వాహనంపై పరమపద నాధుడు

## అలంకారంలో సిరులతల్లి

ప్రజాభూమిప్రతినిధి – తిరుచానూరు : తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన మంగళవారం ఉదయం ఏడు తలలు గల పెద్దశేషవాహనంపై పరమపద వైకుంఠనాథుని అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయి ద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు.

- మిగతా 2లో..



## ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

**నేటి వరకు 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**

- గత ఏడాదితో పోలిస్తే 30 శాతం అదనం
- 560 కోట్ల 48 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ
- మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ :

రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పారదర్శకంగా 32,793 మంది రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసి దాదాపు రూ. 560 కోట్ల రైతుల ఖాతాల్లో జమ చేశామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ రూరల్ లోని కానూరు సివిల్ సప్లైస్ భవన్ లో మంగళవారం ధాన్యం కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రైతులు మాపై ఉంచిన నమ్మకం, భరోసా తో నిజాయితీగా, పారదర్శకంగా ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేస్తున్నామన్నారు.

రైతులు ఆశించిన మేరకు క్షేత్ర స్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఇందుకు కృషి చేస్తూ జిల్లా స్థాయిలో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం కొనగోళ్ల ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. దీనిలో భాగంగా నేటి వరకు 32,793 మంది రైతుల నుండి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసి రూ. 560 కోట్ల 40 లక్షలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇది గత సంవత్సరంతో పోల్చితే 30% అదనంగా పెరిగిందన్నారు. గత ఏడాది ఇదే రోజున 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.

2 పేజీలో..



## సుందర మచిలీపట్నం లక్ష్యంగా అభివృద్ధి పనులకు శ్రీకారం

- దశాబ్దాల చరిత్ర కలిగిన మచిలీపట్నం అభివృద్ధిలో వెనుకబడకూడదు
- ప్రతి వీధికీ సిమెంటు రోడ్డు వేసి చూపిస్తాం
- ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి సాకారం చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పని చేస్తున్నాం
- మచిలీపట్నంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం :

దశాబ్దాల చరిత్ర కలిగిన మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో వెనుకబడకుండా చూసుకుంటానని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నంలోని పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. 48వ డివిజన్లో డ్రైనేజీ పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 35వ డివిజన్ రాజుపేట కొత్త మసీదు సెంటర్లో మూడు కల్వర్టులు, రెండు డ్రైన్ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

2 పేజీలో..

### భవానీ భక్తులు సంతృప్తి చెందేలా

## అమ్మ దర్శనం కల్పిద్దాం..

**డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణ**

- ఆరు లక్షల మంది భవానీ భక్తులు తరలివస్తారని అంచనా..
- భవానీ దీక్షా విరమణలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయండి..
- దసరా విజయోత్సవ స్ఫూర్తితో భవానీ దీక్షా విరమణలనూ విజయవంతం చేద్దాం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, సీపీ ఎస్వీ రాజశేఖరబాబు

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ :

మాలధారణ చేయడం ద్వారా భవానీ దీక్షలను స్వీకరించి అత్యంత నియమనిష్టలతో 41 రోజుల పాటు పూజలు చేసి కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనానికి తరలివచ్చే భవానీ భక్తులు సంతృప్తి చెందేలా అమ్మవారి దర్శనభాగ్యం కల్పించడంతో పాటు ఇరుము డుల సమర్పణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి దీక్షా విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు.




డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు నిర్వహించన్ను భవానీ దీక్షల విరమణ కార్యక్రమంపై మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇల క్కియా, ఆలయ ఈవో వి.కె. శీనానాయక్ లతో కలిసి

2 పేజీలో..




## రాజధాని ఢిల్లీలో మరోమారు బాంబు బెదిరింపులు

**పాటియాల కోర్టు తదితర ప్రాంతాల్లో స్క్వాడ్ తనిఖీలు**

న్యూఢిల్లీ :దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. రాజధానిలోని పలు కోర్టులు, పాఠశాలలే లక్ష్యంగా బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. సాకేత్ కోర్టు, పాటియాలా హౌస్ కోర్టు, తీస్ హజారీ కోర్టు సహా ఇతర జిల్లా కోర్టులకు మంగళవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి.

- మిగతా 2లో..

### పత్తి రైతుల సమస్యలపై కేంద్రం

## సానుకూల స్పందన

**రంగుమారిన పత్తిని కూడా సిసిఐ ద్వారా కొనాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి**

- మూడు ప్రధాన అంశాలను కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కు వివరించిన మంత్రి అచ్చెన్న
- రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర టెక్స్టైల్ మంత్రి సానుకూల హామీ
- రైతులకు పూర్తి న్యాయం జరిగే వరకూ చర్యలు
- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై మంచి పురోగతి జరుగుతోందని వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాల -మత్స్య శాఖల మంత్రి కింజరపు అచ్చెన్నా యుడు ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో లేఖ ద్వారా కేంద్రానికి సూచించిన ఆరు కీలక అంశాలపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మూడు అంశాల అమలు ప్రక్రియను ప్రారంభించింది. దీనివల్ల పత్తి కొనుగోలులో ఏర్పడిన సమస్యలు పరిష్కారం వైపు సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు కూడా దశలవారీగా ప్రారంభమయ్యాయని, కొనుగోలు ప్రక్రియ మొదలైందని తెలిపారు.

2 పేజీలో..



# నేడు పుట్టపర్తికి మోడీ రాక

మొదటి పేజీ తరువాయి

ఈ వేదికపై ప్రధానమంత్రి **PM-KISAN** యోజన 21వ విడతను విడుదల చేస్తారు, దీని ద్వారా దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు రు.18,000 కోట్లకు పైగా నిధులు పంపిణీ చేయబడతాయి. ఈ సందర్భంగా కూడా ప్రధానమంత్రి రైతులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.


**సదస్సు లక్ష్యం – సహజ వ్యవసాయం ప్రోత్సాహం**

2025 నవంబర్ 19 నుండి 21 వరకు కొనసాగే ఈ సదస్సును తమిళనాడు సహజ వ్యవసాయ వాటాదారుల వేదిక నిర్వహిస్తోంది.

**సదస్సు ప్రధాన ఉద్దేశ్యం :**

- స్థిరమైన, పర్యావరణానికి అనుకూలమైన, రసాయన రహిత వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం
- సహజ మరియు పునరుత్పాదక వ్యవసాయానికి ప్రాముఖ్యత ఇవ్వడం
- భారత వ్యవసాయ రంగానికి వాతావరణ–స్మార్ట్, ఆర్థికంగా లాభదాయకమైన నమూనాలను అందించడం
- అదనంగా, ఈ సదస్సు ద్వారా రైతు–ఉత్పత్తి సంస్థలు (FPOs) మరియు గ్రామీణ వ్యవస్థాపకులకు కొత్త మార్కెట్ లింకేజీలు సృష్టించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. సదస్సులో:
- సేంద్రీయ ఇన్‌పుట్‌లు
- వ్యవసాయ ప్రాసెసింగ్
- పర్యావరణ అనుకూల ప్యాకేజింగ్
- స్వదేశీ సాంకేతికతలు
- వంటి రంగాల్లోని తాజా ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయి.

తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి 50,000 మందికి పైగా రైతులు, సహజ వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలు, సేంద్రీయ ఇన్‌పుట్ సరఫరాదారులు మరియు వివిధ వాటాదారులు ఈ సదస్సులో పాల్గొననున్నారు.



## నేడు సత్యసాయి, కడప జిల్లాలకు సీఎం చంద్రబాబు

అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగిస్తారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం రెండవ విడతలో రూ.7 వేల చొప్పున 46,85,838 మంది రైతుల ఖాతాలకు రూ.3,135 కోట్లను జమ చేయనుంది. ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన మొదటి విడతగా రూ.7 వేలను ప్రభుత్వం జమ చేసింది. రేపు రెండో విడతగా మరో రూ.7 వేల చొప్పున రైతులకు ప్రభుత్వం జమ చేయనుంది. రెండు విడతల్లో మొత్తంగా రూ.6,309.44 కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం రైతులకు కలుగు తోంది. ఈ కార్యక్రమం అనంతరం స్థానిక కేడర్ తో ముఖ్యమంత్రి సమావేశం కాను న్నారు. అనంతరం రాత్రికి అమరావతికి రానున్నారు.

## పెద్దశేష వాహనంపై పరమపద నాధుడు అలంకారంలో సిరులతల్లి

ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో రెండవ వాహనం పెద్దశేషుడు. లక్ష్మీ సహితుడైన శ్రీవారికి దాసుడిగా, సఖుడిగా, శయ్యగా, సింహాసనంగా, ఛత్రంగా సమయోచితంగా సేవలందిస్తాడు. అభయ వరదహస్తయైన శ్రీవారి పట్టమహిషి అలిమేలు మంగకు వాహనమై తన విశేష జ్ఞానబలాలకు తోడైన దాస్యభక్తిని తెలియజేస్తున్నాడు. సర్పరాజైన శేషుని వాహన సేవను తిలకించిన వారికి యోగశక్తి కలుగుతుంది. రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు అమ్మవారు హంస వాహనంపై భక్తులకు కనువిందు చేయనున్నారు. వాహన సేవల్లో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జెఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, పలువురు అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాజధాని ఢిల్లీలో మరోమారు బాంబు బెదరింపులు

అంతేకాదు నగరంలోని ద్వారకా, ప్రశాంత్ విహార్ ప్రాంతాల్లోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలలను లక్ష్యంగా చేసుకొని బెదిరింపులకు పాల్పడ్డారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే భద్రతా చర్యలు చేపట్టారు. బృందాలుగా విడిపోయి కోర్టులు, పాఠశాలల ప్రాంగణాలకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా కోర్టు ప్రాంగణాలతోపాటూ పాఠశాలలను ఖాళీ చేయించిన అధికారులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. అంతేకాదు, నగరంలోని అన్ని జిల్లా కోర్టుల్లోని సిబ్బందిని అప్రమత్తం చేసి భద్రతా తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం సోదాలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఈ బెదిరింపు మెయిల్‌పై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజధానిలో భారీ ఉగ్ర కుట్రకు ప్లాన్ అంటూ వార్తలు వస్తున్న వేళ బాంబు బెదిరింపులు కలకలం రేపాయి.

### సుందర మచిలీపట్నం లక్ష్యంగా
# అభివృద్ధి పనులకు శ్రీకారం

48వ డివిజన్ నిజాం పేట రంగా విగ్రహం పక్క రోడ్డులో కల్వర్టు మరియు హెచ్ డీ పీ ఈ పైపులైన్ పనులను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. సుమారు 150 సంవత్సరాల చరిత్ర కలిగిన మచిలీపట్నం మున్సిపాలిటీని 2014–19 మధ్య కార్పొరేషన్‌గా మార్చాం. వడ్డె రంగారావు చొరవతో మచిలీపట్నంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మించారు. తర్వాత నడకుదిటి నరసింహరావు , బచ్చుల అర్జునుడు మచిలీపట్నంలో సిసి రోడ్లకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం 95 శాతం వరకు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు నిర్మించాం. మిగిలిన ప్రాంతాల్లో కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాం. నేను తొలిసారిగా ప్రమాణ స్వీకారం చేసి వెంటనే నియోజకవర్గంలో సిసి రోడ్ల నిర్మాణాలకు పెద్దపీట వేశాను. టిడ్కో ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టాను. మంచినీటి ఇబ్బందులు పరిష్కరించడం లక్ష్యంగా 20 ఎం.ఎల్.డి వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాం. 8 రిజర్వాయర్లు నిర్మించడంతోనే అన్ని ప్రాంతాల్లో తాగునీరు అందిస్తున్నాం. విద్యుత్ సమస్యలను కూడా శాశ్వతంగా పరిష్కరించబోతున్నాం. మున్సిపాలిటీల్లో డ్రైనేజీల నిర్మాణానికి రూ.60 కోట్ల ప్రతిపాదనలు పంపించాం. ఆ నిధులతో రెండు అడుగుల్లోపు ఉన్న డ్రైన్లు పూర్తి చేస్తాం. పెద్ద డ్రైన్ల కోసం మరో రూ.13 కోట్లు కావాలని ముఖ్యమంత్రిగారిని కోరాం. త్వరలోనే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం కేటాయించి ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టబోతున్నాం.ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. హామీ మేరకు పెన్షన్లను తొలి నెలలోనే రూ.4000కు పెంచాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలన్నీ పక్కాగా అమలు చేసి చూపించాం. అన్నదాత సుఖీభవతో ఇప్పటికే రూ.7వేలు ఇచ్చాం. రేపు మరో రూ.7000 ఇవ్వబోతున్నాం.
20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న ఎన్నికల హామీ మేరకు గతంలో ఎన్నడూ లేనంత ఘనంగా సీఐఐ సదస్సు నిర్వహించాం. రెండు రోజుల్లోనే సుమారు 13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నాం. తద్వారా 15 లక్షల మందికి పైగా ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. ఒకప్పుడు విజన్ 2020లో భాగంగా ఐటీని ప్రోత్సహిస్తే.. కంప్యూటర్లు కూడు పెడతాయా అని అవహేళన చేశారు. కానీ నాటి ఐటీ విప్లవం నేడు ఎంత మందికి ఉద్యోగాలు కల్పిస్తోందో, ఎన్ని కంపెనీలు రావడానికి దిక్సూచిలా నిలిచిందో ప్రజలు ఆలోచించుకోవాలి.
విభజన తర్వాత రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ.. ఒక్కో ఇటుక పేర్చి నిర్మించుకుంటూ వచ్చాం. అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పెట్టుబడుల్ని ఆకర్షించడం కోసం 25 రకాల పాలసీలను తీసుకొచ్చాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నినాదంతో పెట్టుబడి దారులకు భరోసా కల్పించాం. రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రిగారు నిరంతరం శ్రమిస్తున్నారు. వారి కష్టానికి ప్రజలంతా సహకరించడం ద్వారా మాత్రమే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జి పల్లపాటి సుబ్రహ్మణ్యం , మున్సిపల్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జనసేన నాయకులు వాసు , భాగ్యరాజు , మద్ది వెంకటేశ్వరరావు , బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

మొదటి పేజీ తరువాయి

తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా క్షేత్ర స్థాయిలో కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహిస్తూ రైతాంగానికి కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో కొంతమంది రైతులకి కొన్ని ప్రాంతాల్లో రైస్ మిల్లర్లకు లబ్ధి చేకూర్చేలా గత ప్రభుత్వాలు చేసిన నిర్వాహకాలు అందరికే తెలిసిందేనన్నారు.
గత ఏడాదితో పోల్చుకుంటే ఇప్పటివరకు ధాన్యం అమ్మిన రైతుల సంఖ్య 36% కు పెరిగిందన్నారు. వీరిలో ఎక్కువగా చిన్న సన్నకారు రైతులు ఉన్నారని దాదాపు 6,600 మంది కౌలు రైతులు కూడా సద్వినియోగం చేసుకోగలిగారన్నారు. గత సంవత్సరం సుమారు రూ. 12 వేల కోట్ల దాకా ధాన్యం కొనుగోలు చేసినప్పుడు 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చెప్పిన మాట నెరవేర్చుతూ రైతుల ఖాతాల్లో నగదు చెల్లిస్తున్నామన్నారు.
దేశంలోనే తొలిసారి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ఈసారి ఒక ఛాలెంజ్ గా రైతులకు నగదు చెల్లింపుల విషయాన్ని సవాల్ గా తీసుకుని 48 గంటలు కాస్తా 24 గంటలకే రైతుల ఖాతాలో నగదు జమ చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటివరకు రూ. 560 కోట్ల 48 లక్షల మంది రైతుల ఖాతాల్లో 24 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. దీనికొక ఉదాహరణగా గుంటూరు మండలంలోని పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఆయన ఖాతాలోకి రూ. 2 లక్షల 8 వేల ను 6 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఏలూరు జిల్లా భీమడోలు లో నీలం త్రిమూర్తులు అనే రైతు ఖాతాలోకి 5 గంటల్లోనే జమ చేయడం జరిగిందన్నారు. గోనె సంచుల సమస్య లేకుండా 6 కోట్ల 34 లక్షల గోతాలను రైతు సహాయ కేంద్రాల్లో రైతాంగానికి అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి వాహనానికి జిపిఎస్ డివైస్ ఏర్పాటు చేసి పూర్తి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఈ నెల 23, 24 తేదీల్లో అల్పపీడన తుఫాన్ హెచ్చిరికల నేపథ్యంలో 50 వేల టార్పాలిన్ లు ప్రతి రైతు సహాయ కేంద్రాల్లో జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంచామన్నారు. అందులో భాగంగా ఇప్పటివరకు సుమారు 19 వేల టార్పాలిన్ లు రైతు సహాయ కేంద్రాల్లో రైతాంగానికి ఉచితంగా అందించడం జరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ ద్వారా రైతాంగానికి వాళ్ళు ధాన్యాన్ని ఎక్కడ, ఏ టైమ్ కు, ఏ రోజు, ఏ మిల్లుకి అమ్ముకోవాలనేది వాళ్ళే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఈరోజు వరకు దాదాపు 500 మంది రైతులు ఈ వాట్సాప్ సేవలను సద్వినియోగం చేసుకున్నారన్నారు. 73373 59375 ఈ నెంబర్ కి హాయ్ అని మెసేజ్ పెడితే ప్రాంతం, విస్తీర్ణం, పండిన ధాన్యం వివరాలన్నీ వాట్సాప్ మెసేజ్ లోనే ఆటోమేటిక్ గా వస్తుందన్నారు. ఎక్కడా ఇబ్బంది లేకుండా రైతులు ధాన్యం అమ్ముకోవడానికి ఒక షెడ్యూల్ అనేది ఈ ప్రక్రియ ద్వారా అందించగలుగుతున్నామన్నారు. అదే విధంగా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ కార్యాలయంలో 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఇబ్బందులు, సమస్యలు తెలియజేయవచ్చన్నారు. మొట్టమొదటిసారి చరిత్ర సృష్టించబోతున్నామని 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కూటమి ప్రభుత్వం ఈ సీజన్ లో సిద్ధంగా ఉన్నామన్నారు. ఫైన్ వెరైటీ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, ఫైన్ రకం మధ్యాహ్న భోజన పథకం కోసం, పాఠశాలలకు నాణ్యమైన బియ్యం అందించే విధంగా ఒక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు. పాత్రికేయుల సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ మరియు ఎండీ ఎస్. ఢిల్లీ రావు ఉన్నారు.

## సంపాదకీయం

### భారత్‌కు తలనొప్పిగా బంగ్లా పరిణామాలు !



ఏదేశాన్ని తిన్నగా బతకనీయకుండా ఆటలాడడం అమెరికాకు అలవాటుగా మారింది. అన్ని దేశాలపైనా ఆంక్షలు విధించడం, మోయలేని సుంకాలు విధించడం, బెదిరిం చడం పరిపాటిగా మారింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే, 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిం చారు. ప్రపంచ దేశాలన్నీ తన కనుసన్నల్లో ఉండాలన్న కోరిక అమెరికాలో బలంగా నాటుకుంటోంది. అందుకు అవసరమైన అన్ని కుయుక్తులు పన్నుతోంది. ఒక్కో దేశంలో వేలుపెడుతూ వాటిని కంట్రోల్ చేస్తోంది. ఇజ్రాయిల్‌ను అడ్డం పెట్టుకుని పాలస్తీనాపై దాడికి తెగిం చింది. ఇరాన్, ఖతార్‌లపైనా విరుచుకు పడింది. అలాంటి అవకాశం లేని చోట్ల రాజకీయంగా వేలుపెట్టి అక్కడున్న పాలకులను మార్చేస్తోంది. ఒక్క భారత్‌లోనే అది సాధ్యం కావడం లేదు. చైనాలో అస్సలు సాధ్యం కాదు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావడం, విభిన్న మతాలు, కులాల సమాహారం కావడంతో ఇక్కడ దాని పప్పులు ఉడకలేదు. ఇక్కడా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి వరుస ఆందోళనలు చూస్తుంటే సిఐఎ బాగా పని చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. మన పక్కనే ఉన్న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో పరోక్షంగా అమెరికా పాత్ర ఉంది. అలాగే పాక్‌ను మరోమారు దువ్వుతున్నారు. నేపాల్‌లో గొడవలు సృష్టించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు చుట్టుపక్కల దేశాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించారు. వీసాల విషయంలో అనేక రకాల నిబంధలను పెట్టారు. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడా అలజడుల వెనక అమెరికా హస్తం ఉందని అంతర్జాతీయ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇతరదేశాల్లో వేలు పెట్టడం వల్ల తాము చాలా నష్టపోయామని అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసీగబ్బార్ ఆమధ్య అంగీకరించారు. అయినా వెనకటి గుణమేల మారు అన్న చందంగా అమెరికా పరిస్థితి ఉంది. బంగాదేశ్‌లనే తీసుకుంటే అక్కడ హసీనాను గద్దె దించడం, యూనస్‌ను గద్దెనెక్కించడం చకచకా జరిగి పోయాయి. ఇప్పుడు హసీనాకు ఉరిశిక్షను కూడా విధించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం రసాయన ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడిచేసి అక్కడ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా గద్దె దింపింది. అలాగే సద్దాంను విచారణ పేరుతో బంధించి ఉరితీసే వరకు నిద్రపోలేదు. సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తీరు కూడా ఇరాక్‌ను పోలివుంది. హసీనా భారత్‌కు అనుకూలంగా ఉండడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదని అర్థం అవుతోంది. అందుకే ఆమెను పదవీచ్యుతురాలిని చేశాక భారత్‌లో ఆశ్రయం పొందారు. ఇప్పుడు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని అక్కడి ట్రిబ్యునల్ నిర్ణయించింది. ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ హసీనా ఎన్నో దుర్మార్గాలకు పాల్పడిందని ఏకరువు పెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్న వారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశిం చారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరు చుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశా రని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించా రంటూ, తీవ్రంగా గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలు నిరాకరించాయని న్యాయమూర్తులు ప్రకటించారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం చూస్తూనే ఉన్నాం. ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి

స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజిబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటే ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండా డారు. హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలిక సదుపాయాల ప్రాజె క్టులు పూర్తయ్యాయి, పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరు తెచ్చుకుంది. తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించు కున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామీ, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు. పాకిస్థాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజిబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్ ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉ న్నాం. ఓ రకంగా పాకిస్థాన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిది. ఇలా భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను, బంగ్లాదేశ్‌ను ఎగదో యడం వెనక ఎవరున్నారన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే పలుమార్లు ఆమె అప్పగిం చాలని యూనిస్ ప్రభుత్వం కోరుతూ వచ్చింది. ఇప్పుడు ఉరిశిక్ష విధిం చారు. కనుక భారత్ మీద ఒత్తిడి పెంచేం దుకు ఇప్పుడు మరో ఆయుధం చేతికి అందివచ్చింది. ఇదంతా పెద్దన్న ఆడిస్తున్న నాటకమని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి తేటలు అక్కర్లేదు.

### పత్తి రైతుల సమస్యలపై
# కేంద్రం సానుకూల స్పందన

అయితే మోంథా తుఫాన్ ప్రభావంతో పత్తి నాణ్యత సి.సి.ఐ నిర్దేశించిన ప్రమాణాలకు విరుద్ధంగా ఉండటంతో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని, మిగిలిన మూడు అంశాలైన %ా1, ూ2, ూ%3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు, వాతావరణం కారణంగా తేమ శాతం 12% నుండి 18% వరకు ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయడం, వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధర తగ్గింపులతో కొనుగోలు చేయాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఈ అంశాల ప్రాధాన్యతను వివరించి, రైతులకు తక్షణ ప్రయోజనం కలిగేలా చూడాలని అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ సమావేశంపై కేంద్ర టెక్స్టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారని, త్వరలో అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశముందని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకూ నిరంతరం అనుసరిస్తాం, కేంద్రం నుండి మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేస్తాం అని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో 5.39 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరిగి, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదయ్యే అవకాశం ఉందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు సి.సి.ఐ ద్వారా కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు సంబంధిత జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి కొనుగోలు కేంద్రానికి జిల్లా మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో 11 మార్కెట్ యార్డులతో పాటు 64 జిన్నింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 19 జిన్నింగ్ మిల్లుల ద్వారా రూ.56.59 కోట్ల విలువైన 72,240 క్వింటాళ్ల పత్తిని 2,793 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు చెప్పారు. అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ, అధిక తేమ శాతం, కొన్ని జిల్లాల్లో పత్తి తీతలు పూర్తిగా ప్రారంభం కాకపోవడం, అలాగే కొంతమంది రైతులు మొదటి-రెండవ తీత పత్తిని కలిపి విక్రయించాలని ఎదురు చూస్తుండటంతో, అన్ని కేంద్రాలలో కొనుగోలు పూర్తి స్థాయిలో జరుగాలంటే కొంత సమయం పడుతుందని మంత్రి వివరించారు. పత్తి కొనుగోలు కోసం కపాస్ కిసాన్ యాప్, సీఎం యాప్ లలో రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునేటప్పుడు గ్రామాలలో పనిచేసే వ్యవసాయ సహాయకులు (%ూూూ%) చొరవ తీసుకొని స్లాట్ బుకింగ్ చేయటంలో రైతులకు సహాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# భవానీ భక్తులు సంతృప్తి చెందేలా అమ్మ దర్శనం కల్పిద్దాం..




సమన్వయ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.
సమావేశంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ డిసెంబర్ 11 నుండి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు.
భవానీ దీక్షల విరమణకు గత ఏడాది 3.20 లక్షల మంది భవానీ భక్తులు దర్శనానికి తరలిరావడం జరిగిందని.. ఈ ఏడాది ఆరు లక్షల మందికిపైగా భక్తులు తరలివస్తారని అంచనా వేయడం జరిగిందన్నారు. భవానీ మాలధారణ చేసి 41 రోజులు కఠోరమైన నియమనిష్టలు భక్తి శ్రద్ధలతో పూజలు ఆచరించి అమ్మవారికి ఇరుముడులు సమర్పించేందుకు రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు తరలివస్తారన్నారు. అయిదు రోజుల పాటు భవానీ దీక్షా విరమణలు ఉంటాయని రోజుకు దాదాపు లక్ష వరకు భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. చివరి రెండు రోజుల్లో దాదాపు లక్షా 50 వేల మంది భవానీ భక్తులు రానున్న దృష్ట్యా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలలో అంచనాలకు మించి భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివచ్చినప్పటికి అధికారులు సమన్వయంతో చేసిన ఏర్పాట్లు కారణంగా ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని విజయవంతంగా ఉత్సవాలను నిర్వహించామన్నారు. ఇదే స్ఫూర్తితో టీమ్ ఎన్టీఆర్ జిల్లా భవానీ దీక్షల విరమణను విజయవంతం చేయడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఏర్పాట్లను పరిశీలించేందుకు 36 సెక్టార్లను ఏర్పాటు చేసి ఒక్కో సెక్టార్‌కు ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందన్నారు. ముఖ్యంగా భక్తుల హోల్డింగ్ పాయింట్లు కేశఖండన ప్రదేశాలు, స్నాన ఘట్టాలు, గిరిప్రదర్శన, క్యూ లైన్లు, ఇరుముడుల సమర్పణ, హోమ గుండం, లడ్డు విక్రయ కేంద్రాలకు సంబంధించిన సెక్టార్ అధికారులు అత్యంత అప్రమత్తంతో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి విచ్చేసే భవానీ భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా సమాచార కేంద్రాలు నిరంతరం అనౌన్స్మెంట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని లడ్డు విక్రయ కేంద్రాలు, ఉచిత భోజన సౌకర్యకేంద్రాల సంఖ్య పెంచాలన్నారు. ఈ ఏడాది 10 వేల మందికి పైగా భక్తులు కలశ జ్యోతులను సమర్పిస్తారని ఇందుకు అవసరమైన ఏర్పాటు చేయాలన్నారు. క్యూ మార్గంలో వాటర్ ప్రూఫ్ షామియానాలు, క్వాయిర్ మ్యాట్లు ఏర్పాటు చేయాలని మ్యాట్లను మూడో రోజు మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు అవసరమైన తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, హోల్డింగ్ పాయింట్ల వద్ద మరుగుదొడ్ల సంఖ్య పెంచాలని టోల్ గేట్ నుండి ఓం టర్నింగ్ మధ్యలో మరుగుదొడ్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవానీ భక్తుల దీక్షా వస్త్రాలను స్నాన ఘట్టాల వద్ద వదిలివేస్తారని ఆయా ప్రాంతాలలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వస్త్రాలను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏర్పాట్ల పరిశీలనకు కమాండ్ కంట్రోల్ కేంద్రంలో సమన్వయ శాఖలకు సంబంధించి ఇద్దరు సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు.
నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు మాట్లాడుతూ.. పోలీసు అధికారులు, సిబ్బంది.. వివిధ శాఖల అధికారులు, సెక్టార్ అధికారులను సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసి ఎటువంటి అవాంఛనీయల సంఘటనలు జరగకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగరంలో 300లకు పైగా సీసీటీవీలను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమైన ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.
భవానీ దీక్షా విరమణలకు ప్రణాళికాయుత ఏర్పాట్లు: ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల తరహాలోనే భవానీ దీక్షా విరమణలను విజయవంతం చేసేందుకు ప్రణాళికాయుత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భవానీ భక్తులు ఇరుముడులు సమర్పించేందుకు మూడు ప్రదేశాలలో హోమ గుండాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కలశ జ్యోతుల భక్తులు, భవానీ భక్తులకు చిన్న లడ్డు, పులిహోర ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ సహకారంతో గిరి ప్రదర్శన, అమ్మవారి ఊరేగింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం సామాన్ల క్లోక్‌రూమ్‌ల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. లడ్డుల విక్రయానికి 14 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 850 మంది నాయి బ్రాహ్మణులతో 24 గంటలు కేశఖండన కేంద్రం నిర్వహించేలా ఏర్పాట్లు చేయనున్నామన్నారు. భవానీ భక్తుల సౌకర్యార్థం ఈ ఏడాది 20 లక్షల లడ్డులు సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 15 లక్షల వాటర్ బాటిల్స్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆద్యంతం ఆధ్యాత్మిక వాతావరణంలో దీక్షా విరమణలు జరిగేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయం భవానీ దీక్షలు విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఈవో శీనా నాయక్ వివరించారు.
సమావేశంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమీషనర్ జి.రామకృష్ణ, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఈఈలు కె. కోటేశ్వరరావు, పి. రాంబాబు, ఆలయ సహాయ ఇంజనీయర్లు, పర్యవేక్షకులు, వైద్య, ఆరోగ్య, అగ్నిమాపక, నగరపాలక సంస్థ, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, మత్స్యశాఖ వీఎంసీ, సమాచార శాఖ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

బుధవారం, నవంబరు 19, 2025



# గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం: జిల్లాలోని గృహ నిర్మాణాల పూర్తి అత్యంత ప్రాధాన్యతాంశంగా భావించి లబ్ధిదారులను ప్రోత్సహించి గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని తన చాంబర్ నుంచి హౌసింగ్ పిడి, ఇంజనీరింగ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలోని ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పట్టణ, గ్రామీణ గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే మార్చి 31వ తేదీ లోపు గృహ నిర్మాణాలను పూర్తి చేస్తేనే లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు జరుగుతాయని, ఆ లోపుగా పూర్తి చేయకపోతే పథకం ముగింపు అయ్యి నష్టపోయే అవకాశం ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కాంట్రాక్టర్లు, లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కృషి చేయాలని, దీనికోసం సచివాలయాల ద్వారా టామ్ టామ్ వేయించి లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు.సొంత స్థలం లేదా ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలం ఉండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై) పథకం కింద ఇల్లు నిర్మించుకునే వారికి గడువు నవంబర్ 5వ తేదీతో ముగిసి ఉండగా, కేంద్ర ప్రభుత్వం మరోసారి ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించిందన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల లబ్ధిదారులకు అదనపు సాయం అందిస్తుందన్న విషయాన్ని వివరించాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. కావున ఆ గడువు లోపల అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పిఎంఎవై 1.0 పథకం కింద మిగిలిన ఇళ్లన్నీ ఉగాది నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఈ నేపథ్యంలో జిల్లాలో మిగిలి ఉన్న 31,381 ఇళ్లను ఆ లోపుగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా మంజూరైన వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.టెలికాన్ఫరెన్స్లో హౌసింగ్ పీడీ విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, ఈఈలు, డిఈఈ లు, ఏఈ లు, ఎంపీడీవోలు మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తితో అడుగేద్దాం

-పారిశ్రామిక అభివృద్ధిలో జిల్లాను రోల్‌మోడల్‌గా మారుద్దాం

- లోటుపాట్లు లేకుండా అన్ని కోణాల్లోనూ పెట్టుబడిదారులకు చేయూత

- డీఐఈపీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తితో అడుగులేద్దామని.. పారిశ్రామిక అభివృద్ధిలో జిల్లాను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడంలో సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. పారిశ్రామిక అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలు తదితరాలతో పాటు వివిధ పథకాల అమలుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సులో జిల్లాకు సంబంధించి దాదాపు రూ. 69 వేల కోట్లతో 100 ఎంవోయూలు కుదిరాయని.. ప్రభుత్వం అన్ని కోణాల్లో పెట్టుబడిదారులకు అవసరమైన సహాయసహకారాలను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర సాకారానికి పారిశ్రామిక అభివృద్ధి కీలకమని.. ఇటీవల విజయవాడ సెంట్రల్, మైలవరం నియోజ కవర్గాల్లో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులతో పాటు జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుకు శంకుస్థాపన జరిగినట్లు తెలిపారు. వివిధ అనుమతులకు సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి నవంబర్ 17 వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 6,037 దరఖాస్తులు రాగా 5,949 దరఖాస్తులు పరిష్కారమయ్యాయని, మిగిలిన వాటిని నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వివిధ పారిశ్రామిక అభివృద్ధి విధానాల కింద 18 క్లెయిమ్‌లకు రూ. 1.54 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలకు కమిటీ ఆమోదం తెలిపింది. పరిశ్రమల ఏర్పాటుకు అత్యుత్తమ వాతావరణం రాష్ట్రంలోనూ జిల్లాలోనూ ఉందన్నారు. ఒక కుటుంబం – ఒక పారిశ్రా మికవేత్త కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. 2025-26కు సంబంధించి పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమల్లో పురోగతిని కమిటీలో చర్చించి.. దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించేందుకు, యూనిట్ల ప్రారంభానికి కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్‌ఫార్మెన్స్ (ర్యాంప్)కు సంబంధించి షెడ్యూల్ ప్రకారం వర్క్ షాప్‌లను నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, డీపీవో పి.లావణ్యకుమారి, సాంఘిక సంక్షేమ అధికారి రమాదేవి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు, ఏపీఐఐసీ, వివిధ శాఖల అధికారులు, పారిశ్రామిక అసోసియేషన్ల ప్రతినిధులు కనకదుర్గ, మురళీకృష్ణ, వక్కలగడ్డ భాస్కరరావు, బుచ్చిబాబు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక నగర్ లో నూతన విద్యుత్తు లైట్లను ఏర్పాటు

ప్రజాభూమి, ధర్మవరం



ప్రజా భూమి, ధర్మవరంధర్మవరం పట్టణంలోని 25 వ వార్డు ప్రియాంక నగర్ నందు విద్యుత్ లైట్లు పడక ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని వార్డ్ ఇన్చార్జ్ శారదమ్మకు తెలిపారు. వార్డులో మంగళవారం ఇన్చార్ శారదమ్మ పర్యటించారు. వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సమస్య ఉందని తెలపడంతో సచివాలయం సిబ్బందికి, విద్యుత్ అధికారుల సిబ్బందికి సమాచారాన్ని అందజేశారు. వార్డు సచివాలయం, విద్యుత్ అధికారులు స్పందించి వార్డులో విద్యుత్తు చేశారు. ఈ సందర్భంగా వార్డు ఇన్చార్జ్ శారదమ్మ మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సూచనల మేరకు బిజెపి పట్టణ అధ్యక్షుడు జింక చంద్రశేఖర్ సూచనలతో వార్డులోని సమస్యలను పరిష్కరించామన్నారు. అనంతరం విద్యుత్ లైట్లు వేయడంతో వార్డులోని ప్రజలందరూ మంత్రి సత్య కుమార్ కు, హరీష్ బాబు, చంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డులోని మహిళలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాడు జర్నలిస్టులకు బీమా సౌకర్యాన్ని కల్పించాడు

-నేడు ఆ ఉదారతను చాటుకున్న పాత్రికేయులు

-రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డికి ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సమాజంలో నాలుగో స్తంభంగా కొనియాడారు. పడుతున్న జర్నలిస్టు రంగానికి ఏదో రకంగా సేవ చేయాలని రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి ముందుకు వచ్చారు. ఆయన గతంలో దాదాపు 70 మంది జర్నలిస్టులకు సొంత నిధులు వెచ్చించి తపాలా బీమా ఏర్పాటు చేయించారు. దీనికి ముఖ్య కారణం ప్రతిరోజు సమాజంలో జరుగుతున్న సంఘటనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చూపిస్తూ వారి ఆరోగ్యాలను కూడా లెక్కచేయకుండా జర్నలిస్టులు పోరాడుతున్న తరుణంలో ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే వారి ఆరోగ్యం నిమిత్తం తపాలా బీమా సౌకర్యాన్ని వెంకటేష్ రెడ్డి కల్పించారు. ఇందులో భాగంగానే ఇటీవల జర్నలిస్ట్ అల్లీపీరా ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. దీంతో అప్పట్లో వెంకటేష్ రెడ్డి చేయించిన తపాలా బీమా జర్నలిస్టుకు ఎంతగానో ఉపయోగపడింది. దీంతో పోస్టల్ బీమా సంస్థ యాజమాన్యం అతనికి బీమా సౌకర్యం ఎమ్మెల్యే బాలయ్య చేతుల మీదుగా అందించారు. జర్నలిస్టులందరూ అప్పట్లో వెంకటేష్ రెడ్డి ముందుకు వచ్చి జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించడం పట్ల జర్నలిస్టుకి ఎంతగానో ఉపయోగపడిందని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన చేసిన సేవకు గాను మంగళవారం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు ఘనంగా ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ తన వంతు సాయం చేయడంలో ముందుంటానని, జర్నలిస్టులు బాగుంటే సమాజం బాగుంటుందన్న విషయాన్ని ఆయన సమావేశంలో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# కష్ట సమయాల్లో టీడీపీ సభ్యత్వం ఆదుకుంటోంది..

పరిటాల శ్రీరామ్

### ఇది జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆలోచన వలనే

### మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి 5లక్షల బీమా

### బీమా పత్రాన్ని అందజేసిన పరిటాల శ్రీరామ్



ప్రజాభూమి , ధర్మవరం

టీడీపీ కార్యకర్త ఏదైనా జరిగి కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు సభ్యత్వ నమోదు అన్నది ఆదుకుంటోందని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండలం మలక వేముల గ్రామానికి చెందిన రూపేంద్ర ఇటీవల ప్రమాదంలో మరణించారు. రూపేంద్రకు టీడీపీ సభ్యత్వం ఉండటంతో ఆయన కుటుంబానికి 5లక్షల బీమా వర్తించింది. పరిటాల శ్రీరామ్ సహకారంతో వారికి బీమా పత్రం వచ్చింది. ఈ పత్రాన్ని ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో రూపేంద్ర కుటుంబ సభ్యులకు అందజేశారు. ముందుగా రూపేంద్ర మరణం గురించి తెలుసుకుని వారి కుటుంబసభ్యులకు శ్రీరామ్ ధైర్యం చెప్పారు. ఇది పార్టీ తరుపున మీ కుటుంబానికి అందిస్తున్న సాయం మాత్రమేనని.. భవిష్యత్ లో మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆలోచన వలనే ఇలా కష్ట కాలంలో ఎంతో మంది కార్యకర్తల కుటుంబానికి సాయం అందుతోందన్నారు. ఒక కార్యకర్త గురించి ఇంతగా ఆలోచించే పార్టీ టీడీపీ తప్ప మరేది లేదని శ్రీరామ్ అన్నారు.

## పాల సహకార సంఘ స్థలం కబ్జాకు యత్నం

-అడ్డుకున్న రైతులు

-పోలీసులకు ఫిర్యాదు

-పరిరక్షించాలంటున్న పాడి రైతులు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రాంతంలో వ్యవసాయం తర్వాత అత్యధికంగా ఆధారపడి జీవనం సాగిస్తున్న పాడి పరిశ్రమ రానురాను దిగజారి పోవడంతో ఆ పరిశ్రమకు చెందిన స్థలాలపై కబ్జాదారుల కన్ను పడింది. లక్షల రూపాయలు విలువ చేసే స్థలాన్ని హస్తగతం చేసుకునేందుకు విఫలయ వ్యక్తం చేశారు. గతమ1983లో ప్రారంభించిన హిందూపూర్ కోఆపరేటివ్ మిల్క్ సప్లై యూనియన్ లిమిటెడ్ భవనాన్ని ఏడాది క్రితం గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికి రాత్రి కూల్చివేశారు. అందులో ఉన్న 20 లక్షల విలువ చేసే పాల శీతలీకరణ యంత్రాలు, పాలకేన్లు, ఇనుప పెట్టె, పత్రాలను తీసుకెళ్లిపోయారు. ఆ సమయంలో రైతులు హిందూపురం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అయితే తాజాగా సోమవారం రాత్రికి రాత్రి ఆ ఖాళీ స్థలంలో షెడ్డు ఏర్పాటు చేసి కబ్జా చేయడానికి ప్రయత్నించారని రైతులు తెలిపారు. సూగూరు సడ్లపల్లి, పోచనపల్లి, ధనాపురం, శాసనకోట తదితర గ్రామాల రైతులు పాల ఉత్పత్తి చేసి పాలు సరఫరా చేయడానికి ఒక కేంద్రాన్ని సొంత నిధులు వెచ్చించి స్థలాన్ని కొనుగోలు చేసి అందులో పాల డైరీ ఏర్పాటు చేసుకుని సొసైటీ ద్వారా డైరీ నిర్వహించేవారు. అయితే కాలక్రమేణా ప్రైవేట్ డైరీలు రావడంతో ఏ గ్రామానికి ఆ గ్రామంలో ప్రైవేటీ డైరీలకు పాలు వేసుకోవడంతో హిందూపూర్ కోఆపరేటివ్ మిల్క్ సప్లై యూనియన్ లిమిటెడ్ కార్యకలాపాలు తగ్గిపోయి మూతపడింది. దీన్ని అదునుగా భావించిన కబ్జాదారులు ఆ స్థలాన్ని చేజిక్కించుకునేందుకు ప్రయత్నాలు చేశారు. రహదారికి పక్కనే ఉండడంతో లక్షల రూపాయలు విలువ చేసే స్థలాన్ని రాత్రికి రాత్రే కైవసం చేసుకునేలా ప్రయత్నించారు. ఇప్పటికైనా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్పందించి రైతులకు సంబంధించిన పాల డైరీ భవనాన్ని పునర్నిర్మాణం చేయించి తమకు న్యాయం చేయాలని పాడి రైతులు కోరారు. కాగా రాత్రికి రాత్రి గుర్తు తెలియని దుండగులు వేసిన షెడ్డును ముందు భాగాన్ని రైతులు ఆగ్రహంతో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు రైతులను రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు పిలిపించి పోలీసులకు ఫిర్యాదు చేయాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని పోలీసులు చెప్పడం గమనార్హం. సంవత్సరం క్రితం పక్కాభవనాన్ని కూల్చితేనే పోలీసులు ఇప్పటివరకు కూల్చిన వారిని పట్టుకోలేదని, కూటమి ప్రభుత్వంలో ఎక్కడికక్కడ దౌర్జన్యాలు కబ్జాలు పెరిగిపోయాయని రైతులు ఆరోపిస్తున్నారు.

## అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఇటీవల వైకాపా కార్యాలయంపై జరి గిన దాడి సందర్భంగా భారత రా జ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ చిత్రపటం ధ్వంసమయింది. ఈ నేపథ్యంలో వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి సూచన మేరకు మంగళవారం రాష్ట్ర ఎరుకల హక్కుల పరిరక్షణ సమితి సమితి అధ్యక్షులు కెబి శంకరయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ, గత మూడు రోజుల క్రితం టిడిపి కార్యకర్తలు స్థానిక వైఎస్ఆర్సీపి కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేసి పార్టీ కార్యకర్తల మీద భౌతిక దాడులు జరిపి, అక్కడున్న భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని ధ్వంసం చేసి రాజ్యాంగ స్ఫూర్తిని, రాజ్యాంగాన్ని అవహేళన చేయడానికి నిరసిస్తూ అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినట్లు తెలిపారు. వైకాపా కార్యాలయంపై దాడి చేసి అంబేద్కర్ చిత్రపటాన్ని ధ్వంసం చేసి రాక్షసానందం పొందిన నాయకులను మందలించకుండా ఎమ్మెల్యే బాలకృష్ణ తన ఎదుట ముందు వరుసలో కూర్చోబెట్టుకొని ప్రజలకు ఏమి సందేశం ఇవ్వాలనుకున్నారో బహిర్గతం చేయాలన్నారు. ఇలాంటి దాడులతో వైకాపా కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని నాయకులు పేర్కొన్నారు. వైకాపా కార్యాలయంపై దాడి చేసిన సంఘటనకు సంబంధించి తెలుగుదేశం పార్టీ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అమానుల్లా, జంగం చందు, లేపాక్షి మండలం వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి, జే. వెంకటేష్, శబరీష్, హనుమంతప్ప, నాగభూషణ, మనోజ్, శ్రీనివాసులు, సతీష్ బాబు, శ్రీరాములు, వాల్మీకి వెంకటేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో మల్లికార్జున స్వామిని దర్శించుకున్న సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మంగళవారం శ్రీశై లం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశై లం మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజల ను నిర్వహించారు. సామినేని ఉదయభాను తో పాటు వారి కుమార్తె పద్మ ప్రియాంక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు మేలు కలిగేలా యస్ జి యస్ కాలేజీ ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించాలి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇంటూరి చిన్న



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

జగ్గయ్యపేట నియోజకవర్గంలోని నీరు పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని స్థలం ఇచ్చిన దాతల సేవా గుణానికి అనుగుణంగా కాలేజీ ఆస్తులను ప్రభుత్వానికి అప్పగిస్తే ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎస్ జి ఎస్ కళాశాల నిర్వహణ జరుగుతుందని దానివల్ల నియోజకవర్గంలోని పేద విద్యార్థులకు మేలు జరుగుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) అన్నారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో గెంటేల వంశానికి చెందినవారు ఈ ప్రాంతంలో విద్య అవకాశాలను మెరుగుపరిచేందుకు దాతృత్వంతో ప్రభుత్వానికి ఇచ్చిన స్థలంలో ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో బాలుర హైస్కూల్ నడుస్తుందని అది ప్రభుత్వానికి ఆ స్థలం ఇవ్వటంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే హై స్కూల్ ఏర్పడి దాతల పేరుతో హై స్కూల్ నడుస్తుందని అన్నారు. బాలుర హైస్కూల్ నిర్వహణ ఉపాధ్యాయుల ఏర్పాటు ప్రభుత్వపరంగా జరుగుతుండటంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యా విధానం సాగుతోందని పేద విద్యార్థులు హైస్కూల్లో చేరేందుకు మగ్గుచూపుతున్నారని అన్నారు.

అదేవిధంగా కాలేజీ కోసం స్థలం ప్రభుత్వానికి కాకుండా కమిటీకి అప్పగించడంతో ఇప్పటివరకు కమిటీల ఆధ్వర్యంలోని ఎస్ జి ఎస్ కాలేజీ నిర్వహణ జరిగిందని గత ప్రభుత్వ హయాంలో ఎయిడెడ్ విధానాన్ని రద్దు చేస్తూ కాలేజీలకు ఉన్న ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కాలేజీలను ప్రభుత్వ కాలేజీలుగా గుర్తిస్తూ జీవోలు ఇచ్చిందని, కాలేజీ ఆస్తులను ప్రభుత్వానికి స్వాధీనం చేయకపోతే మీరే సొంత ఖర్చులతో కాలేజీలను నడుపుకోవాలని తెలియజేసిందని తెలిపారు. జగ్గయ్యపేట ఎస్జీఎస్ కళాశాలను కమిటీ వారు కాలేజీ ని ప్రభుత్వానికి అప్ప చెప్పకపోవడం వలన ఎస్ జి ఎస్ కాలేజీ ప్రభుత్వ సిబ్బందిని ప్రభుత్వం వారు వేరే కాలేజీలకు బదిలీ చేశారని తెలిపారు. కాలేజీకి తగినంత ఆదాయం లేకపోవడంతో నైపుణ్యం కలిగిన సిబ్బంది లేకపోవడం తో పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక కాలేజీ చదువుకోటానికి రాలేక పోవడం వల్ల స్వంత ఖర్చులతో కమిటీ వారు కాలేజీని నడపలేక నిర్వహణ భారంగా మారుతోందని అన్నారు. ఇప్పటికైనా దాతల ఆశయం నెరవేరేలా ఎస్ జి ఎస్ కాలేజీ ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించాలని కోరారు. కమిటీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఈ ప్రాంత నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని స్థలం ప్రభుత్వానికి అప్ప చెప్పాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిఇంటూరి ఇంటూరి చిన్న ప్రకటనలో కోరారు.

## జగ్గయ్యపేటలో పర్యటించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి

ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్లు



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ్ ప్రతాపరెడ్డి మంగళవారం జగ్గయ్యపేటలో ఆకస్మికంగా పర్యటించారు. పలు హాస్టళ్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలను చేశారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ జగ్గయ్యపేట రాక సందర్భంగా ఏపీ డీలర్స్ సంక్షేమ వేదిక సంఘం తరఫున రేషన్ డీలర్స్ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ వేదిక నేత ముత్యాల శేషగిరిరావు ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాపరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా కమిషన్ పెంచే అంశం లో త్వరలోనే శుభవార్త వింటారని అంతా మంచి జరుగుతుందని చైర్మన్ ప్రతాపరెడ్డి రేషన్ డీలర్ల ప్రతినిధులతో అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ వేదిక నేతలు ఉప్పుతోళ్ల వెంకటేశ్వరరావు, గుంజి దుర్గారావు బట్టు గోపి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

యన్.టి.ఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గల అంగన్వాడీ కేంద్రాలను ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్తా ప్రతాప రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యత గల ఆహారాన్ని అందించాలని,లేని వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేసారు. పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని ఆయన తనిఖీ చేసి పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు పొట్ట బత్తిన గంగాధర్ రావు, కాట గాని స్వామి, భారత జగన్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమ గోదావరి 4

బుధవారం 19, నవంబర్ 2025


## అర్ధరాత్రి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ ఆకస్మిక తనిఖీ

- దాదాపు 45 నిమిషాలు ఆస్పత్రిలో తిరుగుతూ సమస్యలు, రోగులకు అందుతున్న వైద్యం గురించి ఆరా
- రోగులకు, వారి సహాయకులకు తన ఫోన్ నెంబర్ తో కూడిన విజిటింగ్ కార్డు అందజేత.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం రాత్రి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. రాత్రి 11.30 సమయంలో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దాదాపు 45 నిమిషాలు అన్ని విభాగాలను కలియ తిరిగి పలువురు రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పలువురు రోగులకు, వారి సహాయకులకు తన ఫోన్ నెంబర్ తో కూడిన విజిటింగ్ కార్డును స్వయంగా ఇచ్చిన ఎంపీ.. సరైన వైద్యం అందకపోయినా, ఆసుపత్రిలో ఏదైనా ఇబ్బందులు ఎదురైనా లేదా వారు అందరి ముందు చెప్పుకోలేని సమయాలను తనకు నేరుగా కాల్ చేసి చెప్పాలని సూచించారు. ఐసీయూ, అత్యవసర విభాగం, జనరల్ వార్డ్ మరియు మహిళా ప్రసూతి ఆసుపత్రిలో పిల్లలకు మరియు తల్లులకు అందుతున్న సేవలను పరిశీలించిన ఎంపీ రాత్రి డ్యూటీ రిజిస్టర్ తనిఖీ చేసి, విధుల్లో ఉన్న డాక్టర్లు, ఇతర ఆసుపత్రి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు అందించే మెడిసిన్స్ తనిఖీ చేసారు. డ్యూటీ లో ఉన్న వైద్యులు, నర్సులతో మాట్లాడుతు వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతను ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు నర్సింగ్ సిబ్బంది. ప్రభుత్వంతో, ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి సిబ్బంది కొరత తొలగించేందుకు ప్రయత్నిస్తానని ఎంపీ వారికి హామీ ఇచ్చారు.

## అంజన్నను దర్శించుకున్న రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శేషు



ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

కార్తీక మాసం చివర మంగళవారం కావడంతో జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెంలో స్వయంబు శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు. అనంతరం పండితులచే ఆశీర్వచనం పొందడం జరిగింది అందరూ బావుండాలి అని ఆ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులు ఈ రాష్ట్ర ప్రజలకు ఉండాలని వారు కోరుకున్నారు స్వామివారిని దర్శించుకున్నా వారిలో జంగారెడ్డిగూడెం మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు మండల బీసీ సెల్ అధ్యక్షుడు బుసా సత్యనారాయణ రెడ్డి రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు రాజనా సత్యనారాయణ త్రిమూర్తులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సిఐటియు మున్సిపల్ యూనియన్ 15వ రాష్ట్ర మహాసభలు




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

నవంబర్ 15, 16 తేదీలలో ఒంగోలు నగరంలో జరిగిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర మహాసభలు లో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గా ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ జాన్ బాబు ఎన్నికయ్యారు. ఈ మేరకు మహాసభలు విశేషాలు తీర్మాణాలు వివరాలను పత్రికల కు విడుదల చేశారు రాష్ట్ర కమిటీ సభ్యుడు గా ఎన్నికైన ఏ జానుబాబు మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులకు 12వ పిఆర్సి అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, వర్క్ అవుట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని పలు తీర్మానాలను రాష్ట్ర మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని అన్నారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్మికులందరూ సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏలూరు నగరంలో మున్సిపల్ కార్మికులు గ్యాంగ్ వర్క్ ల వలన తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని సిబ్బందిని పెంచి కార్మికులపై పెరిగిన పని ఒత్తిడి తగ్గించాలని కోరారు. మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరానికి సమరశిల పోరాటాలు చేస్తామన్నారు.

## సెల్ ఫోన్ల చోరీ కేసులో ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

### 35 సెల్ ఫోన్స్ స్వాధీనం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

చెడు వ్యసనాలకు బానిసలై సెల్ ఫోన్ల చోరీ కి పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను చాట్రాయి పోలీస్ స్టేషన్ పరిధి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి మొత్తం 35 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ప్రకారం నూజివీడు సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరు సమావేశములో డీఎస్పీ ప్రసాద్ వెల్లడించారు. నిందితులు పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలలో ఒకరు మైనర్ ఉండటం గమనార్హం. నిందితులు ఇద్దరూ చెడు వ్యసనాలకు అలవాటు పడి, వాటి అవసరాల కోసం డబ్బు సంపాదించేందుకు సెల్ ఫోన్ల చోరీలకు పాల్పడుతున్నట్లు డీఎస్పీ తెలిపా రు. పోలీసులు ఈ దర్యాప్తులో ముఖ్యంగా రెండు చోరీలకు సంబంధించిన సెల్ ఫోన్లను రికవరీ చేశారు. చాట్రాయి పోలీస్ స్టేషన్ పరిధి చాట్రాయిలోని ఒక సెల్ షాపులో చోరీ చేసిన రెండు లక్షల రూపాయల విలువైన 25 సెల్ ఫోన్లు రికవరీ చేయబడ్డాయి. విస్సన్న పేట పోలీస్ స్టేషన్ పరిధి విస్సన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన 10 సెల్ ఫోన్లు కూడా రికవరీ చేయబడ్డాయి.

**పోలీస్ సిబ్బందికి అభినందన**

సెల్ ఫోన్ దొంగలను పట్టుకోవడంలో విశేష కృషి చేసిన నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ, సిబ్బందిని ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ అభినందించారని డీఎస్పీ ప్రసాద్ తెలియజేశారు. కృషి చేసిన సిబ్బందికి రివా ర్డులు అందజేయాలని ఎస్పీఆదేశించినట్లు చెప్పారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పోతునూరు శాఖ గ్రంధాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం, కోకో కబడ్డీ వ్యాసరచన క్రీడల నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి- దెందులూరు

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 5వ రోజు గ్రంథాలయంలో పిల్లలకు చిత్రలేఖనం,ఖో-ఖో,కబడ్డీ, వ్యాసరచన, క్విజ్ మొదలైన క్రీడలను గ్రంధపాలకుడు జి.రాంబాబు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జయ శంకర్ మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయుడు జి.విశ్వేశ్వరరావు మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.పాల్ ,గ్రంథాలయ అభివృద్ధి కమిటి కోశాధికారి డి.సందీప్ మరియు కె.రాహుల్, డి.సురేశ్ ల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది మరియు పాఠకులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ నిధి ఎప్పుడు ఇస్తారు !

### వైఎస్ఆర్సిపి దెందులూరు నియోజకవర్గం మహిళా విభాగ అధ్యక్షురాలు అంగడాల సీతారావమ్మ



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ఆడబిడ్డ నిధిని బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని వైఎస్ఆర్సిపి దెందులూరు నియోజకవర్గం మహిళా విభాగ అధ్యక్షురాలు అంగడాల సీతారామమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం మేదిన రావు పాలెం గ్రామంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు నమ్మబలికి సూపర్ సిక్స్ పేరిట ఆడబిడ్డ నిధి నిరుద్యోగ భృతి హామీలు ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు 17 నెలలు కావస్తున్న లక్షలాదిమంది మహిళలు చంద్రబాబు ప్రభుత్వం బ్యాంకు ఖాతాలకు జమ చేసే ఆడబిడ్డ నిధి కోసం ఎదురుచూస్తున్నారు. ఆలస్యం చేయకుండా ఆడబిడ్డలు అందర్నీ ఉసురుమనిపించకుండా వెంటనే ఆడబిడ్డ నిధి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

### ఏలూరులో 'యూనిటీ ఆఫ్ ఇండియా' కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

భారతదేశ ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఏలూరు ఇండోర్ స్టేడియంలో 'యూనిటీ ఆఫ్ ఇండియా' (భారతదేశ ఏకత్వం) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రముఖులు, ఎన్ సి సి క్యాడెట్లు వివిధ పాఠశాలలో కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు సుమారు 500 మంది ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీఎన్. సూర్య చంద్రరావు సర్దార్ పటేల్ గొప్ప సేవలను గుర్తు తెచ్చారు.వల్లభాయ్ పటేల్ 31.10. 1875న గుజరాత్ రాష్ట్రంలో జన్మించారన్నారు.సర్దార్ బిరుదు స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన నిరుపమాన సేవలను గుర్తించిన మహాత్మా గాంధీ ఆయనకు 'సర్దార్' అనే బిరుదును అంకితం చేసినట్లు తెలిపారు. భారతదేశానికి మొదటి ఉప ప్రధాని మరియు హెూం మినిస్టర్ గా పనిచేసిన సమయంలో, దాదాపు 562 సంస్థానాలను భారతదేశంలో ఏకతాటిపైకి తీసుకువచ్చి, దేశాన్ని ఏకం చేశారు. ఈ అసాధారణ కృషి కారణంగానే ఆయనకు ""ఉక్కు మనిషి""అనే మరొక బిరుదు లభించింది అన్నారు.భారత దేశంలో సివిల్ సర్వీసెస్ వ్యవస్థాపకులు భారతదేశంలో సమర్థవంతమైన పాలన కోసం ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత సివిల్ సర్వీసులను ప్రవేశపెట్టిన ఘనత కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్ కే దక్కుతుంది. ఆయన పేరు మీదే హైదరాబాద్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ స్థాపించబడిందని తెలియ చేసినారు. నేటి తరం యువతీ యువకులు, విద్యార్థులు స్వాతంత్ర్య సమరంలో ఆయన నిర్వర్తించిన పాత్రను తెలుసుకుని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఎన్ సూర్య చంద్రరావు సూచించారు.ఈ కార్యక్రమం లో ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ అభిషేక్ గౌడ్, జిల్లా పరిషత్ అధికారులు, రెవెన్యూ అధికారులు,ఈగల్ ఆర్ ఎస్ ఐ ఉదయ భాస్కర్ హెడ్ కానిస్టేబుల్ సూర్య చక్రి పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, ఎన్ సీ సీ క్యాండిడేట్లు పాల్గొన్నారు.

## పేరయ్య కోనేరు రామకోటి ప్రాంగణంలో నిర్విరామంగా కొనసాగుతున్న భిక్షా కార్యక్రమం

- **36వ రోజు భిక్షప్రదాతులు కొట్టు సత్యనారాయణ కుటుంబ సభ్యులు, కూనపరెడ్డి మురళి కృష్ణ కుటుంబ సభ్యులు..**
- **ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు , ఎంఆర్ డి బలరాం..**
- **అనంతరం ఘనంగా కొట్టు మనోజ్ స్వామి పుట్టినరోజు వేడుకలు..**



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరులోని స్థానిక పేరయ్య కోనేరు రామకోటి మైదానం ప్రాంగణం నందు సర్వ మాలధారణ స్వాములకు నిర్విరామంగా కమిటీ వారి ఆధ్వర్యంలో భిక్షా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. సుమారు 55 రోజుల పాటు ఈ భిక్ష కార్యక్రమం కొనసాగుతుందని అన్నపూర్ణ సహిత హరిహరపుత్ర అయ్యప్ప అన్నదాన సమాజం కమిటీ సభ్యులు తెలిపారు. దానిలో భాగంగా 36 వ రోజు భిక్షప్రదాతలుగా దివ్య కొట్టు సత్యనారాయణ నాగేశ్వరమ్మ మనువడు కొట్టు మధు వెంకటరావు, నాగకుమారి దంపతుల కుమారుడు కొట్టు మనోజ్ సత్య సాయినాథ్ లక్ష్మీ హాస దంపతులు, కూనపరెడ్డి మురళి కృష్ణ, నాగ భాగ్యలక్ష్మి రమామణి దంపతులు వ్యవహరించారు. తొలుత అయ్యప్ప స్వామి వారికి కొట్టు మనోజ్, లక్ష్మీ హాస దంపతులచే శాస్త్రోక్తంగా అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, ఎంఆర్డి బలరాం పాల్గొన్నారు. తొలుత ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. అయ్యప్ప స్వామి వారికి పూజలు, మహా నైవేద్యం, హారతులు ఇచ్చిన అనంతరం భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన ప్రభువులను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరు పేరయ్య కోనేరులోని రామకోటి మైదానం ప్రాంగణంలో అన్నపూర్ణ సహిత హరిహర పుత్ర అయ్యప్ప స్వామి అన్నదాన సమాజం కమిటీ వారి ఆధ్వర్యంలో సర్వమాల ధారణ స్వాములకు 55 రోజులపాటు భిక్షా కార్యక్రమం నిర్విరామంగా నిర్వహిస్తున్నారని, గత నాలుగు సంవత్సరాలుగా కొట్టు కొట్టు మధు, కొట్టు మనోజ్ బృందం, అన్నపూర్ణ సహిత హరిహర పుత్ర అయ్యప్ప స్వామి అన్నదాన సమాజం కమిటీ వారి ఆధ్వర్యంలో స్వాములకు ఉదయం వడై, మధ్యాహ్నం భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. గత నాలుగు సంవత్సరాలుగా అనేకమంది నిత్యం వెయ్యి మందికి పైగా స్వాములు ఈ భిక్ష కార్యక్రమాన్ని ఆరగిస్తున్నారని, దీక్ష ధారణ స్వాములకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా, అన్ని సౌకర్యాలతో పాటు అందజేయడం జరుగుతుందన్నారు. అయ్యప్ప భక్తులకు గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో నిర్వహిస్తున్న అన్నపూర్ణ సహిత హరిహర పుత్ర అయ్యప్ప స్వామి అన్నదాన సమాజం కమిటీ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. ఆ అయ్యప్ప స్వామి పట్ల వీళ్ళు చూపించే భక్తి భావనతో అయ్యప్ప స్వామి వారి కృప చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఇది చాలా గొప్ప కార్యక్రమం అని, ఏలూరు నగరానికి ఇది ఒక శుభకరంగా భావిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి మంచి జరగాలని దీక్ష ధారణ చేపట్టిన సర్వమాలధారణ స్వాములందరూ భక్తి భావనతో క్రమశిక్షణతో ఉండాలని ఆయన కోరారు. అనంతరం కొట్టు మనోజ్ స్వామి పుట్టినరోజు సందర్భంగా పుష్ప గుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు నూకల రామకృష్ణ, అధ్యక్షులు కొట్టు మధు వెంకటరావు, ప్రధాన కార్యదర్శి సామర్ల కిరణ్ కుమార్, ప్రధాన కోశాధికారి మద్దుల శ్రీనివాస్, గోపాల్, సహాయ కార్యదర్శి వీరమాచనేని చందు, సహాయ కోశాధికారి కొట్టు మనోజ్, జగపతి మనోహరం గురుస్వామి, ఆదివారపు పేట సాయిబాబా ఆలయ చైర్మన్ ఇసుకపల్లి తాతారావు, ఇతర కార్యవర్గ సభ్యులు, జనసేన నాయకులు లక్కింశెట్టి కిరణ్ కుమార్, మేక సాయి, అధిక సంఖ్యలో సర్వమాల ధారణ స్వాములు భక్తులు పాల్గొన్నారు. ప్రాంగణం అంతా అయ్యప్ప నామస్మరణతో శరణు ఘోషలతో మారుమ్రోగింది.

## ట్రాక్టర్ ఢీ కొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజా భూమి ప్రతినిధి- దెందులూరు



మండూరు నుండి మేదిన రావుపాలెం మోటార్ సైకిల్ పై వస్తుండగా రోడ్డు పోస్తున్న రోడ్డు కాంట్రాక్టర్ కు మట్టి వెళ్తున్న మట్టి ట్రాక్టర్ బలంగా మోటార్ సైకిల్ ను ఢీకొట్టడంతో మేదిన పాలెం గ్రామానికి చెందిన కనుబోయిన వెంకట సత్యనారాయణ తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు బంధువులు కనుబోయిన వెంకట సత్యనారాయణను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవల కోసం విజయవాడలోని తీగల రమేష్ ఆస్పత్రి లో తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు పరిస్థితి విషమంగా ఉంది.

## శబరిమలకు వెళ్లే భక్తులు అప్రమత్తంగా ఉండాలి

### -కేరళ ఆరోగ్య శాఖ హెచ్చరిక



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

శబరిమలకు వెళ్లే భక్తులు అప్రమత్తం గా ఉండాలి అని కేరళ ప్రభుత్వ ఆరోగ్య శాఖ హెచ్చరిక జారీ చేసింది.కేరళ రాష్ట్రంలో సరికొత్త వ్యాధి వైరస్ కేంద్ర ఆరోగ్యశాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది.కొత్త గా బ్రెయిన్ ఫీవర్ కేసులు కేరళలో 69 నమోదు అయినట్లు చెబుతున్నారు. 19 మంది మరణించినట్లు గా కూడా సమాచారం.శబరిమల అయ్యప్ప దర్శనానికి వెళ్లే భక్తులు నది స్నానం చేసేటప్పుడు కాస్త అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది. కేరళ రాష్ట్రంలో అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయని పేర్కొంది . ఈ బ్రెయిన్ ఫీవర్ కేసులు క్రమక్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ అలర్ట్ అయింది.నది స్నానాలు చేసే సమయంలో ముక్కులోకి, చెవుల్లోకి నీరు పోకుండా చూసుకోవాలని అయ్యప్ప భక్తులకు సూచనలు చేసింది. అలాగే వేడి చేసిన నీటిని మాత్రమే తాగాలని పేర్కొంది. తినేముందు చేతులు శుభ్రంగా కడుకోవాలని స్పష్టం చేసింది. ఈ బ్రెయిన్ ఫీవర్లు పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర సహాయం కోసం 04735 203232 అనే హెల్ప్ లైన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

# నడకే... మధుమేహానికి మందు : డాక్టర్ ఎంఎస్ బాలగంగాధర్



ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

వాకర్స్ హెల్త్ క్లబ్ జగ్గంపేట నందు మధుమేహంపై అవగాహన సదస్సును అధ్యక్షులు ముమ్మిడివరం సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. సమావేశంలో జగ్గంపేట ఆదిత్య హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎంఎస్ బాలగంగాధర్ మధుమేహంపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధుమేహానికి మందులు కంటే మొదట నడక కే ప్రాధాన్యత ఇవ్వాలని , తర్వాత ఆహారానికి ఆపై మందులకు అని తెలిపారు. భారతదేశంలోనే అందులోనూ దక్షిణ భారత దేశంలో అత్యధికంగా మధుమేహ వ్యాధి గ్రస్తులు ఉన్నారని తెలిపారు. అందుకు ఈ ప్రాంతంలో ప్రజలు తీసుకునే ఆహారమే ప్రధాన మన్నారు. తెల్లటి పదార్థాలు అనగా తెల్లటి అన్నము , తెల్లటి షుగరు, తెల్లటి మైదా , తెల్లటి ఉప్పు మొదలైనవి వాడకూడ దని, నిత్యం వ్యాయామం చేస్తూ ఆహార విషయంలోనూ, మధుమేహం పట్ల, అవగాహన ప్రతి ఒక్కరికీ ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఎలెక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ మాట్లాడుతూ వాకర్స్ డిస్టిక్ 103 కన్వెన్ష్ అమలాపురంలో ఈనెల 19 బుధవారం జరుగుతుందని వీలైనంత ఎక్కువమంది హాజరుకావాలని కోరారు. ఇప్పటికే ఇంటర్నేషనల్ కు 50 చైర్ పర్సన్స్ అందజేయడం జరిగిందని అందులో ఎనిమిది వాకర్ హెల్త్ క్లబ్ జగ్గంపేట నుంచి వచ్చాయని ఇచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పి డి జి కొత్తకొండ బాబు , ఆర్ సి సమ్మెట సాయిరాం మాట్లాడుతూ వచ్చే సంవత్సరం తోలేటి సూర్యనారాయణ , మన క్లబ్ నుంచి గవర్నర్గా రావడం సంతోషమ ని అందుకు మనమంతా వారికి సహాయ సహకారాలు అందించాలని మరియు ఈ సంవత్సరంతో మన క్లబ్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఘనంగా రజితోత్సవాలు నిర్వహించాలని అందుకు అందరు సహకరించాలని కోరారు. కార్యదర్శి మానేపల్లి సతీష్ మాట్లాడుతూ పిలిచిన వెంటనే మధుమేహం అవగాహన సదస్సుకు వచ్చి మంచి అవగాహన కల్పించిన డాక్టర్ యం.యస్. బాలగంగాధర్‌కి ధన్యవాదాలు తెలిపారు. జెడ్ సి వెత్సా నాగ సత్య మాట్లాడుతూ ఆతిధ్యాన్ని అందించిన డాక్టర్ బాలగంగాధర్‌కి, వేదిక నిచ్చిన పెన్షనర్ల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్ హెల్త్ క్లబ్ ఉపాధ్యక్షుడు కంటే ఉదయ భాస్కర్ చౌదరి, సీనియర్ వాకర్స్ చంద్రమౌళి వెంకట శాస్త్రి, బొండా వీర సత్య, కర్రీ సత్తి బాబు, వల్లూరి వెంకట గంగాధర్, ఇల్ల బుద్ధాజి, బొట్టా అప్పలరాజు, దామెర భాస్కర్ రావు, బీవీ పవన్ కుమార్, మాతంశెట్టి శ్రీనివాస్, జి రామారావు, పొట్టి వీర్రాజు, కృష్ణారెడ్డి, మంచాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ మొత్తం గో- ఆధారిత ప్రకృతి వ్యవసాయానిదే

- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- త్వరలోనే రావులపాలెం, కొత్తపేటల్లో గో- ఆధారిత సేంద్రీయ ఉత్పత్తుల రిటైల్ దుకాణాలు ప్రారంభించే దిశగా చర్యలు.



ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం అంకంపాలెంలో గ్రామ వికాస్ ఆంధ్రప్రదేశ్, వ్యవసాయ శాఖ, ప్రకృతి రైతు కుదప కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన గో- ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారుల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సదస్సులో శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ శావల దేవదత్తు, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ముందుగా రైతులు ఏర్పాటు చేసిన గో- ఆధారిత సేంద్రీయ ఉత్పత్తుల స్టాల్లను పరిశీలించారు. గో- ఆధారిత ఉత్పత్తులతోనే పంటలు పండిస్తున్నామని, మంచి రాబడి వస్తోందని రైతులు తెలిపారు. సేంద్రీయ పంటలే ఆరోగ్యానికి పునాది సదస్సులో ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ దేశంలో ధాన్యం కొరత లేకపోయినా, రసాయన ఎరువులు అధికంగా వాడిన ఆహారం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా క్యాన్సర్ ముప్పు ఎక్కువవుతోందని పేర్కొన్నారు. సేంద్రీయ వ్యవసాయం, గో- ఆధారిత ప్రకృతి వ్యవసాయం తప్పనిసరి అవసరమైందని అన్నారు. "మన ఆరోగ్యం మన ఆహారంపై ఆధారపడిందని, మంచి ఆహారం అందించడం రైతుల చేతుల్లోనే ఉందని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయానికి సీఎం చంద్రబాబు ప్రోత్సాహం. దేశవ్యాప్తంగా గో- ఆధారిత వ్యవసాయం చర్చనీయాంశమైందని, సీఎం నారా చంద్రబాబు నాయుడు సేంద్రీయ వ్యవసాయానికి విస్తృతంగా ప్రోత్సాహం అందించే చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వమే ప్రత్యేకంగా ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని వివరించారు. నియోజకవర్గంలో విస్తరణ చర్యలు రైతులకు అవగాహన కల్పించేందుకు నాలుగు మండలాల్లో ఇలాంటి సదస్సులను నిర్వహించే యోచన ఉందని చెప్పారు. కుదప కృష్ణమూర్తిని నియోజకవర్గ స్థాయి కమిటీ చైర్మన్‌గా నియమించి, ప్రతి మండలంలో కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రావులపాలెం, కొత్తపేటల్లో గో- ఆధారిత సేంద్రీయ ఉత్పత్తుల రిటైల్ దుకాణాలు ప్రారంభించే దిశగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే వెల్లడించారు. వరి, అరటి రైతులు ప్రకృతి విపత్తులతో నష్టపోతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటికే కొందరు రైతులు కోకో, పామాయిల్, ఉద్యాన పంటల సాగు వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి బోసుబాబు, ప్రకృతి వ్యవసాయ సలహాదారులు బొప్పన సీతా రామదాసు, ఏపీసీఎన్ఎఫ్ పి ఎమ్ లు కొత్తపల్లి శ్రీనివాస్, బొర్రా తాతారావు, జె. ఎలియాజరు, కృశివల కోకోనట్ ఫార్మ్ ప్రొడ్యూసర్ కంపెనీ సిఈఓ అడ్డాల గోపాలకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి 5.1/2 సెంట్ల స్థలం దానం



ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - ఉచ్చిలి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ నిర్మాణం కోసం మొత్తం 5%-%1/2 సెంట్ల స్థలాన్ని ఒక కుటుంబం దానం చేశారు. ఉచ్చిలి గ్రామానికి చెందిన నంబూరి ఎర్రతాత రాజు జ్ఞాపకార్థం వారి కుమారుడు సూర్యనారాయణ రాజు జ్ఞాపకార్థం వారి కుమారులు యం.వి.ఎస్. ఎస్.ఎన్. రాజు (దొర మాస్టారు), ఎన్.వి. సుబ్బరాజు (శ్రీను), నంబూరి అప్పలరాజు (చిన్నదొర) మొదలైన వారు తమ అంగీకారంతో తదుపరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఆత్రేయపురం మండల గ్రామ పెద్దలు తోటకూర సుబ్బరాజు, ఉర్రింకల త్రిమూర్తులు వారి సమక్షంలో మంగళవారం (18 నవంబర్ 2025) తేదీన స్థలమును ఉచ్చిలి గ్రామ పంచాయితీ కి విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి దానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ వారు, గ్రామ ప్రజలు వారి దాతృత్వానికి హర్షాతిరేకాలతో స్వాగతించి గ్రామ అభ్యున్నతికి చేసిన ఈ సేవకు అభినందనలు తెలియజేశారు.

## రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు జలసంచాయ్ అవార్డు

- మునిసిపల్ కార్పొరేషన్ల విభాగంలో నాల్గవ స్థానం
- ఢిల్లీలో కేంద్రమంత్రి చేతులమీదుగా అవార్డు అందుకున్న కమిషనర్ రాహుల్ మీనా



ప్రజాభూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన 6వ జాతీయ జల అవార్డులు-2024 లో జల్ సంచాయ్-జన్ భాగీదారీ విభాగం కింద రాజమహేంద్రవరం నగరం జాతీయ స్థాయిలో నాల్గవ ర్యాంకును సొంతం చేసుకుంది. ఈ మేరకు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో మంగళవారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ వేడుకలలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి చంద్రకాంత్ రఘునాథ్ పాటిల్ చేతులమీదుగా నగర కమిషనర్ రాహుల్ మీనా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన జల సంరక్షణ పనులకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం గర్వంగా ఉందని కమిషనర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ మొత్తం 13,298 నీటి సంరక్షణ పనులు పూర్తి చేసి ఈ ఘనతను సాధించినట్లు వెల్లడించారు. ఈ క్యాటగిరీ కింద లభించిన అవార్డుకు రూ. 2 కోట్ల నగదు పురస్కారం లభిస్తుందన్నారు. నగరపాలక సంస్థ చరిత్రలో ఈ పురస్కారం ఓ కీలక మైలురాయి అని.. ఈ అవార్డు రానున్న రోజుల్లో చేపట్టే పనులకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ ఘనత సాధించడంలో ముఖ్యంగా నగరపాలక ఇంజనీరింగ్ మరియు ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాత్ర అభినందనీయమన్నారు. నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం, భూగర్భజలాల పెంపు అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ఈ విజయం సాధ్యమైందని కమిషనర్ అన్నారు. కార్యక్రమంలో ఈఈ ఎం.వి.కె.మాధవి, ఏఈ వి.వెంకటేష్ పాల్గొన్నారు.

## వాడపల్లి ఆలయ అభివృద్ధి పనులు పరిశీలించిన ఆర్డీవో శ్రీకర్, డిప్యూటీ కమిషనర్ చక్రధరరావు



ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కొత్తపేట ఆర్డీవో పి శ్రీకర్, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తో కలిసి మంగళవారం పరిశీలించారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణం, కోనేరు అభివృద్ధి పనులతో పాటుగా క్యూ లైన్ల ఏర్పాటు పరిశీలించడంతో పాటుగా, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామన్, ఎమ్.ఆర్.ఓ రాజేశ్వరావు తో పాటు రెవెన్యూ సిబ్బంది, పలువురు అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 20 లక్షలతో సి.సి డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



నియోజవర్గ వ్యాప్తంగా ప్రధాన సమస్య డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడానికి ప్రభుత్వం ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ పి.ఎం.ఏ.జి.వై పథకం ద్వారా డ్రైనేజీలు నిర్మాణం చేపడుతుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు పి.ఎం.ఏ.జి.వై పథకం ద్వారా డ్రైనేజీ నిర్మాణానికి వీలు లేకపోవడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. పి.ఎం.ఏ.జి.వై పథకం అమలు ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలు తీసుకున్న నిర్ణయం తో తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామానికి మంజూరైన 20 లక్షల రూపాయల విలువైన డ్రైన పనులకు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు భూమి పూజ చేశారు. మండలాల్లో డ్రైన్ సమస్యకు పరిష్కారం లభించింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కు ఎన్డీయే కూటమి నాయకుకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాకర్ల శ్రీనివాస్, మద్దుకూరి శంకర, జగదీష్, ఉప్పులూరు రమేష్, కైగాల శ్రీను, మండల టిడిపి అధ్యక్షులు నామన పరమేశ్వరరావు, నాయకులు సిద్ధన దుర్గాప్రసాద్, దత్తుడు, కూచిపూడి గణపతి కృష్ణ, తిగిరిపల్లి గోపి తదితర నాయకులు పాల్గొన్నారు

## అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్" పథకం ద్వారా జిల్లాలో 1,34,439 మంది రైతులకు మొత్తం 90.59 కోట్ల నిధులు జమ

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



జిల్లా స్థాయి కార్యక్రమం & ఆర్ ఎస్ కే స్థాయి వరకు ప్రత్యక్ష ప్రసారంకు ఏర్పాట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి .నిశాంతి. 'సూపర్ సిక్స్" కార్యక్రమం కింద "అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్" పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ. 20,000/- ఆర్థిక సహాయం ప్రకటించింది. సాగు భూమిని సమిష్టిగా కలిగి ఉన్న భూస్వామి రైతు కుటుంబాలకు సంవత్సరానికి రూ. 20,000/- ప్రయోజనం అందించబడుతుంది, ఇందులో ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద GOI అందించే ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ. 6,000/- ప్రయోజనం కూడా ఉంటుంది. జిల్లాలో రెండవ విడతలో మొత్తం లబ్ధిదారులు 1,34,439 మంది అన్నదాత సుఖీభవ & పిఎం కిసాన్ రైతు కుటుంబాలు, వీరికి రూ. 90.59 కోట్ల ఆర్థిక ప్రయోజనం లభిస్తుంది. రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నేటి మధ్యాహ్నం 1.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు YSR జిల్లాలోని కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్వహిస్తారు. ఈ జాతీయ కార్యక్రమాన్ని గౌరవనీయులైన ప్రధానమంత్రి నేటి మధ్యాహ్నం 1.00 గంటలకు తమిళనాడులోని కోయంబత్తూరులో ప్రారంభించనున్నారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమ షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని నియోజకవర్గ స్థాయిలో, అలాగే RSK స్థాయి కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు వ్యవసాయ, రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చి, సమన్వయంతో నిర్వహించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందనీ జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి తెలిపారు. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి రైతు సేవా కేంద్రం వరకు ప్రత్యక్ష ప్రసారం చేయడం జరుగుతుందన్నారు.

అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కార్యక్రమ వేదికలు నేటి మధ్యాహ్నం 1.00 నుండి 4.00 వరకు

1. ముమ్మిడివరం నియోజకవర్గం: ఎంపీడీఓ కార్యాలయం, ఐ.పోలవరం
2. పి.గన్నవరం నియోజకవర్గం: MPDO కార్యాలయం, అయినవిల్లి.
3. మండపేట నియోజకవర్గం: కంటిపూడి సీతారత్నం కల్యాణ మండపం, రాయవరం
4. రామచంద్రపురం నియోజకవర్గం: ఎంపీడీఓ కార్యాలయం, కె.గంగవరం.
5. రజోల్ నియోజకవర్గం: కరవాక గ్రామం, GP ఆఫీస్, మామిడికుదురు మండలం.
6. కొత్తపేట నియోజకవర్గం: ఎంపీడీఓ కార్యాలయం, కొత్తపేట
7. అమలాపురం నియోజకవర్గం: శ్రీ పల్లా వెంకటరావు కొబ్బరి సంఘం, ఎర్ర వంతెన దగ్గర, RDO కార్యాలయం పక్కన. అమలాపురం.

## డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఆధ్వర్యంలో 'నశాముక్త భారత్ అభియాన్' ప్రతిజ్ఞ, ర్యాలీ




ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీదరాహుల్ మీనా ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం నందు 'నశాముక్త భారత్ అభియాన్' (మాదకద్రవ్యాల రహిత భారతదేశం ఉద్యమం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా, ఎస్పీ, పోలీస్ సిబ్బంది, పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అనంతరం, వారందరితో కలిసి 'నశాముక్త భారత్' ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ ప్రతిజ్ఞ ద్వారా జిల్లాను మరియు దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చేందుకు కట్టుబడి ఉంటామని అందరూ సంకల్పం తీసుకున్నారు. ప్రతిజ్ఞ: ఎస్పీ రాహుల్ మీనా, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని సమాజంలో ఈ చెడు అలవాట్లను నిర్మూలించడానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నశాముక్త భారత్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహించిన భారీ ర్యాలీని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఎస్పీ స్వయంగా పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేక నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్యపరిచారు. పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములై ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన సమాజాన్ని నిర్మించాలని ఎస్పీ రాహుల్ మీనా కోరారు.

## "డ్రగ్స్ వద్దు బ్రో" సఖినేటిపల్లి ఎస్సై కె. దుర్గా శ్రీనివాసరావు




ప్రజాభూమి ప్రతినిధి-సకినేటిపల్లి

"డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమాన్ని సఖినేటిపల్లి ఎస్సై ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కె. దుర్గా శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత మత్తు పానీయాలకు బానిస కాకుండా ఉండాలని, విద్యార్థులు తమ కుటుంబాన్ని గుర్తుంచుకొని శ్రద్ధగా చదువుకోవాలని, చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మాట్లాడారు. మీ తోటి వారు ఎవరైనా మత్తు పదార్థాలు వాడుతుంటే మా దృష్టికి తీసుకురావాలని, ఒక్కసారి గంజాయి కేసు బుక్ అయితే జీవితము సర్వనాశనం అయిపోతుందని మాట్లాడారు. ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారూ. విద్యార్థులు డ్రగ్స్ వద్దు బ్రో అంటూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

## డొక్కా సీతమ్మ కాంటీన్‌లో అన్నదానం

తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ.



ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు,సత్తి సోమరాజు,గంధం శ్రీను, అంకం ఓంకృష్ణ, మెడిబోయిన గంగ,జీవీ నాయుడు,బలిరెడ్డి గణేష్,కృష్ణాపురం వెంకటరమణ, కుంచె రాజు, పుర్రె గంగబాబు, గోకూడ పండు, pspk స్వామి, డ్రిల్ మాస్టారు,బొందల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## నేడు పుట్టపర్తికి ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు రాక

**–హిల్ వ్యూ స్టేడియంలోని ప్రధాన వేదిక ఏర్పాటు, భద్రత, ఇతర ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే**

ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము




శ్రీ సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తిలో ఉన్న ప్రశాంతి నిలయంలో నిర్వహిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 19న వీరిరువు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇతర ప్రముఖులు కూడా విచ్చేస్తున్న నేపథ్యంలో మంగళవారం పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రధాన వేదిక పనులను నలుగురు రాష్ట్ర మంత్రులు పరిశీలించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలు పరిశీలించారు. ఈ పరిశీలనలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులకు హిల్ వ్యూ స్టేడియంలో జరుగుతున్న పనుల పురోగతిపై రాష్ట్ర నోడల్ అధికారులు యం.టి. కృష్ణ బాబు, జి.వీర పాండియన్, జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, డిఐజి షిమోషి భాజ్పై, ఆర్డీవోలు మహేష్, సువర్ణ, వివిఎస్.శర్మ, ట్రస్టు సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని పర్యటన ఏర్పాట్లు, భద్రత, రూట్ మ్యాప్ లను మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే పరిశీలించారు.

## రేపు ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్ లో జాబ్ మేళా

**– నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.వి.ప్రతాప రెడ్డి విజ్ఞప్తి**

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, సీడప్(ఎస్ ఈ పి డి ఏ పి), ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్ సంయుక్తంగా ఈ నెల 20వ తేదీన (గురువారం) నిరుద్యోగ యువకులకు జాబ్ మేళా నిర్వహించనున్నారు. నగరంలోని ఉప్పరపల్లి రోడ్డు, ఆర్.డి.టి. స్టేడియం దగ్గర ఉన్న ఏ.ఎఫ్.ఎకాలజీ సెంటర్ లో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అనంతపురం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి పి.వి.ప్రతాప రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ జాబ్ మేళాలో 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. అభ్యర్థుల కనీస విద్యార్హత పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ ఫెయిల్ లేక పాస్ అయి ఉండాలన్నారు. అలాగే, 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు హాజరు కావచ్చని తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు ఆదినారాయణను 9010039901 ఫోన్

## రాయలసీమ హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు రావాలి

**-రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవంలో నాయకుల పిలుపు**


ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి, రాయలసీమ



రాయలసీమ హక్కుల సాధన కోసం ఈ ప్రాంత ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని, తమ హక్కులను ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి డిమాండ్ చేసింది. మంగళవారం రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో రాయలసీమ ఆత్మగౌరవ దినోత్సవాన్ని నంద్యాలలోని సమితి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సమితి ఉపాధ్యక్షులు వైయన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. నాటి నైజాం నవాబ్ తన రాజ్యానికి సైనిక సహాయం పొందడానికి రాయలసీమను బ్రిటిష్ వారికి వదలి వేసిన తర్వాత.. ఈ ప్రాంతాన్ని "సీడెడ్ జిల్లాలు"గా పిలిచేవారు. ఆ పదంపై అసంతృప్తితో ప్రజలు "దత్త మండలం" అని పిలవడం ప్రారంభించారు.నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభలో భాగంగా నవంబర్ 18, 1928 న జరిగిన దత్తమండల సమావేశంలో చిలుకూరి నారాయణరావు "దత్త మండలం"ను "రాయలసీమ"గా పేరు మార్చాలని తీర్మానం ప్రవేశపెట్టగా, ప్రాంత నాయకులు మద్దతు తెలిపారు. అప్పటి నుంచి "రాయలసీమ" అనే పేరు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. ఈ నేపథ్యంలో నవంబర్ 18న ప్రతి సంవత్సరం సాధన సమితి ఆత్మగౌరవ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ ఈ కార్యక్రమంలో భాగంగా సమితి నాయకులు మాట్లాడుతూ, రాయలసీమ ప్రజలకు రాజ్యాంగం, రాష్ట్ర విభజన చట్టం, శ్రీబాగ్ ఒప్పందం ద్వారా లభించిన హక్కులు ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదనిఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు నిరంతరం తమ ప్రాంతానికిఅన్యాయం చేస్తున్నారని, ప్రజల్లో అవగాహనపెంచి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతోనే రాయలసీమకు న్యాయం సాధ్యమనిపలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆంధ్రాబ్యాంక్ ఎజియం శివనాగిరెడ్డి, గాయకుడు ఇ.సి.నారాయణ, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, న్యాయవాది అసదుల్లా, మనోజ్ కుమార్ రెడ్డి, జానోజాగో మహబూబ్ భాష, కొమ్మా శ్రీహరి, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్, తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాకబ్ మృతికి ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేపీ. కుమార్ సంతాపం

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



సీనియర్ జర్నలిస్టు పొలిమేర జాకబ్ మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేపీ.కుమార్ (అనంతపురము) పేర్కొన్నారు. జర్నలిజం రంగంలో సుదీర్ఘకాలం పాటు 40 ఏళ్లుగా పని చేశారని, అనారోగ్యంతో ఆయన మృతి చెందడం బాధాకరమని సంతాపం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా ఓడిసికి చెందిన జాకబ్ పత్రికా రంగం పట్ల తనకున్న ఆసక్తితో జర్నలిజంలోకి అడుగిడారని, తాను శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ప్రముఖ దినపత్రికకు రిపోర్టర్ గా 1993లో పనిచేస్తున్న సమయంలో తనకు పరిచయమయ్యారని కే పి కుమార్ గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలో పలు ప్రముఖ దినపత్రికల్లో ఆయన పాత్రికేయులుగా పనిచేశారని, జర్నలిజం పట్ల నిబద్ధత, ముక్కుసూటితనంతో పనిచేశారని కొనియాడారు. టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు హిందూపురం నియోజకవర్గంలో 1983లో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటి నుంచి ప్రముఖ జర్నలిస్ట్ గా జాకబ్ కొనసాగారన్నారు. వివిధ రాజకీయ, సామాజిక అంశాలతో పాటు ప్రజా సమస్యలను ప్రతిబింబించేలా వార్త రచనలు చేశారని గుర్తు చేసుకున్నారు. పత్రికా రంగంలో జర్నలిస్టులు నిక్కచ్చిగా, నిష్కర్షగా, ధైర్యంగా పనిచేయాలన్న లక్ష్యాన్ని సీనియర్ జర్నలిస్ట్ జాకబ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కెపి. కుమార్ పిలుపునిచ్చారు.

## మీకు ఏ కష్టమొచ్చినా ముందుంటా.. ఎంతవరకైనా మీతో నడుస్తా..

**● కార్యకర్తలు, నాయకులే నాకు ముఖ్యం ● అనంతపురం అర్బన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ● పాల్గొన్న టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి, కర్నూల్ అర్బన్ అథారిటీ చైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్**

ప్రజాభూమి, అనంతపురము




తెలుగుదేశం పార్టీకి నాయకుల కంటే కార్యకర్తలే ముఖ్యమని, వారికి ఏ కష్టం వచ్చినా నేను ముందు ఉంటానని.. వారితో కలిసి ఎంత దూరమైనా వస్తానని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగర శివారులోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన నూతన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర, కర్నూల్ అర్బన్ అథారిటీ చైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, పలు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ముందుగా, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేతో పాటు టిడిపి జెండాకు వందనం చేసి, పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నూతన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మొత్తం 12 మంది క్లస్టర్, 12 మంది కో కష్టం, 56 మంది యూనిట్ ఇంచార్జులు, 56 మంది కో యూనిట్ ఇంచార్జులు, 277 మంది బూత్ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, నూతన కమిటీల్లో ప్రమాణ స్వీకారం చేసిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కొన్ని కారణాల వలన అందరికీ అవకాశాలు రాకపోయి ఉండొచ్చని, భవిష్యత్తులో వారికి న్యాయం చేసే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు. "నాకు ఇక్కడ (అనంతపురం) టికెట్ వచ్చినప్పుడు స్వపక్షంలో కొంతమంది వ్యతిరేకించారని, వైసిపి వారు ఏకంగా టపాసులు కాల్చి తమ విజయం ఖరారైందని ఆనందపడ్డారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అయితే, ఆరోజు నన్ను మీరే ముందుండి నడిపించారని, ప్రజలు ఇక్కడ నన్ను చూసి ఓట్లు వేయలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ కూటమిని చూసి ఓట్లు వేశారని ఎమ్మెల్యే అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో చంద్రబాబు అరెస్టు, నారా లోకేష్ ను ఇబ్బంది పెట్టడం వంటి అనేక సంఘటనలు మనం చూశామన్నారు. చాలామంది కేసులు ఎదుర్కొని జైలుకు కూడా వెళ్లారన్నారు. అలాంటి కష్ట సమయంలో పనిచేసిన ఏ ఒక్కరిని నేను మరువలేదన్నారు. కొందరి మాటలు విని నా విజయం కోసం పని చేయకపోయినా, వారు మన పార్టీ వారేనని, వారికి ఏ అవసరం ఉన్నా.. తనని ఎప్పుడైనా సంప్రదించవచ్చని తెలిపారు. పార్టీకి ఏ కష్టం వచ్చినా తన భుజస్కందాల మీద వేసుకొని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందుకు నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు నమోదు చేయించారన్నారు. కేవలం రూ.100 కడితే రూ.5లక్షల ప్రమాద బీమా కూడా కల్పించామన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో కేవలం 23 వేలు మాత్రమే సభ్యత్వాలు ఉండేవని, కానీ ఇప్పుడు 78వేల వరకు సభ్యత్వాన్ని తీసుకెళ్లారన్నారు. తాను కొత్తగా ఎమ్మెల్యే అయ్యానని, చిన్నచిన్న పొరపాట్లు జరిగి ఉండొచ్చని, కొంత అవగాహన లోపంతో కూడా కొందరు ఇబ్బంది పడి ఉండవచ్చని చెబుతూ, వీటన్నింటిని ఎవరు మనసులో పెట్టుకోవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. నాకు ఎవరైనా సరే చిన్నపెద్ద తేడా లేకుండా సూచనలు చేయవచ్చని, దానిని స్వీకరిస్తానని సవినయంగా విన్నవించారు. మీకు ఏ కష్టం వచ్చినా ఒక చిన్న ఫోన్ కాల్ చేస్తే చాలన్నారు. కొంత బిజీగా ఉన్న సమయంలో ఫోన్ ఎత్తకపోయినా, ఆ తర్వాత మీ సమస్య తెలుసుకుంటానన్నారు. మంత్రి నారా లోకేష్ కళ్యాణదుర్గం వచ్చిన సమయంలో పార్టీకి నాయకులు ముఖ్యం కాదని, కార్యకర్తలే ముఖ్యమని స్పష్టంగా చెప్పారన్నారు. అందుకనుగుణంగానే కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానన్నారు. వారి కోసం ఎంత దూరమైన వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. గుంటూరు మేయర్, ఉమ్మడి అనంతపురం జిల్లా పార్టీ అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అయితే దీనిని చెడగొట్టేందుకు జగన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీనిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జగన్ రెడ్డి తాత మొదలు.. అంతా నేరమయమేనన్నారు. పార్టీ కోసం నూతన కమిటీ సభ్యులే కాకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. అనంతపురం మేయర్ పీఠంపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలన్నారు. 2029 ఎన్నికల్లో మరోసారి 14 స్థానాల్లో గెలిచి మన పార్టీ సత్తా చూపించాలన్నారు.

జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ, మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పడిన కష్టాలు చాలా మంది మర్చిపోతున్నారన్నారు. ఇప్పుడు చిన్న చిన్న సమస్యలకే చాలామంది అలిగి ఇళ్లలో కూర్చుంటున్నారన్నారు. మరికొందరు సోషల్ మీడియా వేదికగా పార్టీ గురించి మాట్లాడటం ఎవరికి నష్టమో ఒక్కసారి ఆలోచించుకోవాలని హితవు పలికారు. ఇది వ్యక్తిగతంగా వారికి నష్టం కల్గిస్తే.. పార్టీపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని, ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తులో న్యాయం జరుగుతుందన్నారు. పార్టీలో పదవులు శాశ్వతం కాదని, మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు. 2029 ఎన్నికల్లో మరింత సమర్థవంతంగా పనిచేసి పార్టీని గెలిపిద్దామని పిలుపునిచ్చారు. కర్నూలు అర్బన్ అథారిటీ చైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మీ శ్రమ కారణంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని.. రేపు మీరు కష్టపడితేనే మళ్లీ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇలా దిగ్విజయంగా గెలిచిందంటే ఇందులో ప్రతి ఒక్కరు కష్టం ఉందన్నారు. మీకు ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని, అక్కడ పరిష్కారం కాకపోతే జిల్లా అధ్యక్షుడు, లేదా నారా లోకేష్ వద్దకు కూడా వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ఎవరూ పార్టీ విషయంలో వ్యతిరేకంగా ప్రచారం చేసుకోవద్దని సూచించారు. ఇప్పటివరకు మనం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 4పంచాయతీలు, 50 డివిజన్లలో తెలుగుదేశం పార్టీ గెలిచే విధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందూపురంలో దారుణం

**-తొమ్మిదేళ్ల చిన్నారిపై అత్యాచార యత్నం -కఠినంగా శిక్షించాలని ఐద్వా ధర్నా**

ప్రజాభూమి, హిందూపురం టౌన్




శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని ఓ మున్సిపల్ వార్డులో దారుణం చోటుచేసుకుంది. అభం శుభం తెలియని తొమ్మిదేళ్ల బాలికపై అదే ప్రాంతానికి చెందిన 55 సంవత్సరాల వ్యక్తి గోపి అత్యాచారానికి ఒడిగట్టాడు. స్థానికులు అందించిన వివరాల మేరకు సోమవారం చిన్నారి పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చింది. పెదనాన్న ఇంటికి వెళ్లి తిరిగి వచ్చే సమయంలో గోపి తిరుపతికి వెళ్ళి వచ్చాము. నీకి నీ తమ్ముడికి తిరుపతి ప్రసాదం లడ్డు ఇస్తానని ఇంటిలోకి తీసుకువెళ్లాడు. వరుసకు తాత కావడంతో ఆ చిన్నారి నమ్మి ఇంటిలోకి వెళ్ళింది. కొద్దిసేపు మాయ మాటలు చెప్పి, వంట గదిలోకి తీసుకువెళ్లి అ అమ్మాయి పై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. నొప్పి భరించలేక అమ్మాయి కేకలు వేసింది. గట్టిగా కేకలు వేయరాదని అమ్మాయిపై కేకలు వేశాడు. అంతలో ఎవరో తలుపు కొట్టిన చప్పుడు కావడంతో తలుపు తీయగానే చిన్నారి పారిపోయింది. అమ్మాయి బయటికి వచ్చిన అనంతరం జరిగిన సంగతి చిన్నారికి తల్లి లేకపోవడంతో తల్లిలా అదరించే మరో మహిళకు వివరించింది. వెంటనే ప్రాంత ప్రజలు, బంధువులు గోపిని స్తంభానికి కట్టేసి, ఈ విషయాన్ని పోలీసులకు తెలిపారు. వెంటనే స్పందించి అక్కడికి వెళ్ళిన పోలీసులు గోపిని అదుపులోకి తీసుకున్నారు. చిన్నారి తల్లి ఆశా వర్కర్ కావడంతో అశా వర్కర్లతో పాటు సిపిఎం, కె.వి.పి.ఎస్ నాయకులు బాలిక తండ్రితో జరిగిన అన్యాయంపై అడిగి తెలుసుకున్నారు. అందరూ కలిసి వన్ టౌన్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అయితే స్టేషన్ లో ముద్దాయిని కుర్చీలో కూర్చోబెట్టి దృశ్యం చూసి పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన వెంటనే ముద్దాయిని జైలులో ఉంచి బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ అనుపత్రికి పంపాల్సిన పోలీసు అధికారులు ఇలా నిర్లక్ష్యం చేయడంపై మండిపడ్డారు.అయినప్పటికీ పోలీసుల్లో కనీస చలనం సైతం లేదు. చివరకు బంధువులతో కలిసి నాయకులు ఆ చిన్నారిని వైద్య పరీక్షల నిమిత్తం అనుపత్రికి తరలించారు. ఈ విషయం తెలిసినప్పటికీ కనీసం ఒక మహిళ కానిస్టేబుల్ సైతం వెంట పంపలేకపోయారు. విషయం తెలిసిన్ వెంటనే సిడిపిఓతో పాటు సూపర్వైజర్, అ ప్రాంత అంగన్వాడి కార్యకర్త అసుపత్రికి వచ్చారు. వీరి సమక్షంలో వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు.

**–ఐద్వా, ఆశా వర్కర్లు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**–మద్దతుగా నిలచిన సిఐటియు**


తొమ్మిదేళ్ల చిన్నారిని తిరుపతి ప్రసాదం లడ్డూ ఇస్తానని నమ్మి ఇంటిలోకి తీసుకువెళ్లి అత్యాచారానికి పాల్పడిన మానవ మృగం గోపిని కఠినంగా శిక్షించాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, కె.వి.పి.ఎస్ జిల్లా కార్యదర్శి రమణ, సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, ఐద్వా, ఆశా వర్కర్ల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ఐద్వా, ఆశా వర్కర్లు మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ అందోళనకు సిఐటియూ నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వ్యాపారాలతో పాటు సందుకో బెల్ట్ షాపు అందుబాటులో ఉండడంతో మత్తు పదర్థాలను సేవించిన మానవ మృగాలు ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కట్టడి చేయాల్సిన పోలీసులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అందుకే ఇలాంటా దారుణాలు చోటు చేసుకొంటున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మత్తు పదార్థాల విక్రయాలను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన మానవ మృగాన్ని కఠినంగా శిక్షించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం ఇదే విషయంపై డిప్యూటి తహసీల్దార్ మైనూద్దీన్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా, అశ వర్కర్ యూనియన్ నాయకులు జ్యోతమ్మ, మమత, అనీత, లక్ష్మిదేవి, రత్నమ్మ, గంగమ్మ సరస్వతి తో పాటు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు జాకబ్ మృతి

**- పలువురు పాత్రికేయులు సంతాపం**


ప్రజాభూమి, హిందూపురం టౌన్

జర్నలిజంలో గత 40 ఏళ్లుగా పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ పొలిమేర జాకబ్ మృతి పట్ల పలువురు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఓడిసికి చెందిన జాకబ్ గతంలో పలు ప్రముఖ దినపత్రికల్లో పాత్రికేయులుగా పనిచేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు హిందూపురం నియోజకవర్గంలో 1983లో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటి నుంచి ప్రముఖ జర్నలిస్ట్ జాకబ్ చేదోడు వాదోడుగా ఉంటూ తనదైన శైలిలో జర్నలిజం వృత్తిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు చాటుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక రంగంలో ప్రత్యేకమైన ముద్ర జాకబ్ వేసుకున్నారు. పత్రికా రంగంలో దాదాపు 40 ఏళ్లుగా కొనసాగారు జాకబ్. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి అనంతరం జిల్లా జర్నలిస్టులు జాకబ్ మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. నేటి సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల దృష్ట్యా జర్నలిజం ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సీనియర్ జర్నలిస్టు జాకబ్ ఆలోచన విధానాలు ఎంతోమందికి ఆదర్శమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల ఉమ్మడి అనంతపురం జిల్లా జర్నలిస్టులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఓబుళ దేవర చెరువులో తన నివాసం వద్ద జాకబ్ మృతదేహం వద్ద పుష్పగుచ్చాలు వుంచి ఆయన సేవలను తెలుసుకొని కన్నీటి పర్యంతమయ్యారు.



## ముగిసిన శిక్షణా తరగతులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని అజీజియా మున్సిపల్ ఉన్నత పాఠశాలలో టీచ్ టూల్ కార్యక్రమానికి ఎంపికైన ఉపాధ్యాయులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ మంగళవారం ముగి సింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బోధించే సమయంలో ఎలాంటి పద్ధతులు వాడాలి, లీప్ యాప్ ను ఏ విధంగా ఉపయోగించాలి, గత సంవత్సరం డేటా అనాలసిస్ ఎలా చేయాలి, విద్యార్థులతో ఎలా సంబోధించాలని ఇలా అనేక విషయాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ సమయంలో ప్రతి అంశాన్ని పరిశీలనకు వెళ్లిన పరిశీలకులు పరిశీలించి ఆన్ లైన్ చేశారు. ఈ శిక్షణలో ఎంఈఓ లు ఏహెచ్ గంగప్ప, ప్రసన్నలక్ష్మి, అజీజియా హెచ్ఎం సామ్రాజ్యం, రిసోర్స్ పర్సన్లు, ఎం.రాజు, జగదీష్, ఉపాధ్యాయులు సిద్ధగిరి శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, మాధవి లత, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.పి.ఆర్ కళాశాలలో డిగ్రీలో తక్షణ ప్రవేశాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ చేరబో యే విద్యార్థులకు ఈ నెల 20 లోపు తక్షణ ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు బీ ఏ, బీ కామ్, బీ ఎస్సి లో చేరేందుకు విద్యార్హతలు తగిన ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 20వ తేదీ లోపు కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యార్థి, తల్లిదండ్రుల ఆధార్ కార్డు, స్టడీ, ఆదాయ ధ్రువీకరణ పత్రంతోకళాశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కేవలం 500/- రూపాయల మొత్తాన్ని ఆన్ లైన్ లో చెల్లించి సీటు పొందవచ్చన్నారు. ఈ సదవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

ప్రజాభూమి



బుధవారం 19 నవంబర్ 2025

# వార్డు సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

## సచివాలయ ఉద్యోగుల పనితీరుపై ఆరా

ప్రజాభూమి, పులివెందుల





పులివెందుల పట్టణంలోని పలు వార్డు సచివాల యాలను మంగళవారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆకస్మికంగా సంద ర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న సేవల నాణ్యత, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు స్థితి,సిబ్బంది హాజరు పనితీరు ను స్వయంగా ఆయన పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశమై పలు అంశాలు వారితో చర్చించారు.మొదటగా పట్టణంలోని ఉలిమెళ్ళ, చెన్నారెడ్డి కాలనీ, గుంత బజార్ వార్డు సచివాల యాలను ఆయన సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి, మొత్తం ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారో అడిగితెలుసుకున్నారు.సచివాలయాల నియమితమైన కార్యకలాపాలు, సోమవారం గ్రీవెన్స్ డే ఎలాంటి అంతరాయం లేకుండా జరుగుతుందా? ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, అభ్యర్థనలు తక్షణమే పరిష్కరించేందుకు అధికా రులు ఎంత మేరకు స్పందిస్తున్నారా? వంటి అంశా లపై వివరాలు సేకరించారు. ప్రజా సమస్యలను అత్యంత వేగంగా పరిష్కరించేలా మరింత సమర్థ వంతమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ముఖ్యంగా ప్రభుత్వ సేవలకు సంబం ధించిన సదరన్ స్లాట్ బుకింగ్ ప్రక్రియను పరిశీలిం చి, అది సజావుగా అమలవుతుందా లేదా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజలకు అవసరమైన సేవలను ఎటువంటి జాప్యం లేకుండా అందించాలని సిబ్బందికి సూచించారు. ముఖ్యంగా, హెల్త్ కార్డులలో కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడానికి సంబంధించి పోర్టల్‌లో ఆప్షన్ అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలకు సేవలు అందించడంలో జాప్యం జరుగుతోందని సిబ్బంది తెలియజేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థ అత్యంత కీలకమని, ప్రజలు ఎదుర్కొంటున్న సాంకేతిక పరిపాలనా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజా సేవలు మరింత సమర్థవంతంగా సాగేందుకు అవసరమైన మార్పులను ప్రభుత్వ స్థాయిలో ప్రతిపాదించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి , గంగిరెడ్డి ,జ్ఞానేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట మండలంలో రచ్చబండ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన

ప్రజాభూమి ఒంటిమిట్ట:





ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజల మద్దతు ఒంటిమిట్ట మంగళవారం నాడు రచ్చబండ కార్యక్రమం సాలాబాద్, రాచపల్లి, రాచగుడిపల్లి, సీతాపురం పంచాయితీలలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం ప్రజల సందోహంతో విజయవంతంగా ముగిసింది ప్రజలనుండి విశేషాలు లభించింది ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ దిశగా నడిపే కృషిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏర్పాటు చేసిన "ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా -కోటి సంతకాల ఉద్యమం" కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు విస్తృతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి గారు పాల్గొని, ప్రజల సమస్యలను అవగాహన చేసుకుని, మెడికల్ కాలేజ్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేందుకు పార్టీ తీసుకుంటున్న పటిష్ట చర్యలను వివరించారు.అదేవిధంగా, ఒంటిమిట్ట మండల కన్వీనర్ శివరెడ్డి, జడ్పీ సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, అన్నమయ్య జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు నడివడి సుధాకర్, గురు మోహన్, శ్రీను, గంగిరెడ్డి, పొట్టి కృష్ణరెడ్డి, నిరంజన్ రెడ్డి సహా ఒంటిమిట్ట మండల మరియు గ్రామ పంచాయతి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమానికి చురుకైన మద్దతు తెలుపుతూ, ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌ను ప్రైవేటీకరించాలన్న యోచన ప్రజల ఆరోగ్య హక్కులను హరిస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజా వనరులను ప్రజలకే ఉపయోగపడేలా భద్రపరిచే బాధ్యత అందరిదని నాయకులు ఏకగ్రీవంగా తెలిపారు కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ పథకాల అమలు, రాబోయే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రజలతో అనుబంధాన్ని బలోపేతం చేస్తూ, వారి సమస్యలను ప్రత్యక్షంగా విని స్పందించిన రచ్చబండ కార్యక్రమం పలు గ్రామాల్లో విశేష స్పందన రాబట్టింది.

# వృద్ధులు,వితంతువులు కొత్త పెన్షన్‌ల కోసం ఎదురుచూపు

### కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయడంలో విఫలం -ప్రజాదర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల అర్బన్



వృద్ధులు,వికలాంగులు, వితంతువులు, కొత్త పెన్షన్ల కోసం ఎదురుచూ స్తున్నారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు కొత్త పెన్షన్లను ప్రభుత్వం ఇంతవరకు వదలక పోవడం దారుణమని, నిరు ద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తు న్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఎంపీ వైఎస్.అవి నాష్ రెడ్డి అన్నారు. మంగళవారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలను ఇంతవరకు ఇంకా కొన్ని నెరవేర్చక పోవడం దారుణమన్నారు. కొత్త పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఎదురు చూస్తున్నారు. అన్నారు. రాష్ట్రంలో అన్నదాతల ఆర్తనాదాలు ఎక్కువయ్యాయని,కూటమి ప్రభు త్వం రైతన్నను పట్టించుకోవడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించ లేదని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడంలో విఫ లమైందన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ లను కూటమి ప్రభుత్వం నెరవేర్చడంలో విఫల మైందన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## పోరుమామిళ్లలో బిసివై పార్టీ వ్యవస్థాపకులు రామచంద్ర యాదవ్ కు ఘన స్వాగతం పలికిన యాదవ సోదరులు

**వనభోజన మహోత్సవ వేడుకల్లో బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్**

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ కు ఘనస్వాగతం పలికారు. పోరుమామిళ్ల పట్టణ అంబే ద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. అక్కడ నుంచి ర్యాలీగా గాంధీ బొమ్మ విగ్రహం వరకు తరలి వెళ్లి గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాశినా యన మండ లంలోని చెన్నవరం కత్తెర గండ్ల గ్రామ సమీపాన ఉన్న సగిలేరు నది ఒడ్డున వెలిసిన శ్రీ ఇష్టకామేశ్వరి దేవి సమేత శ్రీ సాంబశివ స్వామి (శివాలయం) ప్రాంగణంలో బీసీ యాదవ సంఘం వన మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లాలోని నలుమూల గ్రామాల నుండి భారీగా చేరుకున్న యాదవ సంఘం సోదరులు, నాయకులు మహిళలు. వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్రయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బహుజనులు అందరిని ఏకం చేసి వారి హక్కులను కాపాడడం కోసం కృషి చేస్తాం అన్న రామచంద్ర యాదవ్. ఈ కార్యక్రమంలో ఉంటా నరసింహులు, పాలేపాటి శ్రీనివాసులు, పోలు మురళీకృష్ణ, శివరంపు నరసింహులు, పోరుమామిళ్ల మాజీ ఎంపీపీ ఈశ్వరమ్మ, కలసపాడు ఎంపీపీ నారాయణ, తిరుపాల్ యాదవ్, కుర్ర చెన్నయ్య, పెద్ద ఎత్తున పాల్గొన్న బీసీ సంఘం నాయకులు, మహిళలు. దాదాపు 3,000 మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## జాతీయ స్థాయి టైక్వాండో పోటీలకు కడప జిల్లాకు కీర్తి తీసుకువస్తున్న పోరుమామిళ్ల యువ క్రీడాకారిణి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బరేల్లీ పట్టణంలో ఈ నెల 21, 22, 23 తేదీలలో జరుగనున్న జాతీయ స్థాయి టైక్వాండో ఛాంపియన్‌షిప్‌కు పోరుమామిళ్ల గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలు షేక్ తస్లీమ్ ఎంపిక కావడం కడప జిల్లాకు గర్వకారణమని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.చిన్న వయసులోనే క్రమశిక్షణ, పట్టుదల, శ్రమతో నిరంతరం సాధన కొనసాగిస్తున్న తస్లీమ్, విభిన్న స్థాయి పోటీల్లో రాణిస్తూ జాతీయ స్థాయి ఎంపిక వరకు చేరుకోవడం ఎంతో ప్రశంసనీయం. ఆమె ప్రదర్శన జిల్లాలోని యువతీ క్రీడాకారిణులకు ఒక మంచి ప్రేరణగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కడప జిల్లా టైక్వాండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి, జిల్లా సెక్రటరీ నాయబ్ రసూల్, సీనియర్ క్రీడాకారులు నరసింహ, ఉస్మాన్, ఆంజనేయులు పాల్గొని ఆమెను అభినందించారు. జాతీయ వేదికపై అద్భుతంగా రాణించి కడప జిల్లాకు మరింత ఖ్యాతి తెచ్చిపెట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. షేక్ తస్లీమ్‌కు కడప జిల్లా టైక్వాండో కుటుంబం నుండి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## వాల్మీకులను ఎస్టి జాబితాలోకి చేర్చాలి

**- బి. వి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజి**

ప్రజాభూమి ఒంటిమిట్ట:




రాజంపేట వాల్మీకి కులస్తుల ను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని బి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అంజి డిమాండ్ చేశారు. మంగళ వారం పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డులో ఉన్నటువంటి ఓ ప్రైవేట్ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాల్మీకి కులస్తులను ఎస్టి జాబితాలోకి చేరుస్తామని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదన్నారు. అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం వాల్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రధానంగా వాల్మీకులు అన్ని రంగాలుగా వెనుకబడి ఉన్నారని, వారి సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలన్నారు. పేరుకు మాత్రం చైర్మన్, డైరెక్టర్లు పదవులు ఇస్తున్నప్పటికీ అవి అలంకారప్రాయంగానే మిగిలిపోతున్నాయన్నారు. 2019 ఎన్నికల సమయంలో కూడా వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వాల్మీకి కులస్తులకు తప్పనిసరిగా ఎస్టీ జాబితాలోకి చేరుస్తామని హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వాల్మీకి కులస్తులను పట్టించుకోలేదన్నారు. దీంతో గత కొన్ని సంవత్సరాల నుండి రెండు పార్టీలు వాల్మీకి కులస్తులను వారి స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలామంది వాల్మీకి కులస్తులపై కేసులు నమోదయాయని వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. 2026 నాటికి వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలోకి చేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు సుధాకర్, రవి, శ్రీను, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమకు బిజెపి ఒక శనిగ్రహం

**- వైకాపా, టిడిపి లు రాహు కేతువులు**

**- ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డా. ఎన్ తులసి రెడ్డి**

ప్రజాభూమి, వేముల



రాయలసీమకు బిజెపి ఒక శని గ్రహంలా, వైకాపా, టిడిపి లు రాహు కేతువులుగా దాపురించాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పార్టీల పాలనలో రాయలసీమకు అనేక మోసాలు, ద్రోహాలు, అన్యాయాలు జరిగాయన్నారు. రాయలసీమ ప్రాంతం అటు రాష్ట్రంలోనే కాక ఇటు దేశంలో కూడా అత్యంత వెనుకబడ్డ ప్రాంతమని శివరామకృష్ణ కమిషన్, శ్రీకృష్ణ కమిషన్ తదితర అనేక నివేదికలు స్పష్టం చేశాయన్నారు. నవంబర్ 19వ తేదీన ప్రధానమంత్రి రాయలసీమ ప్రాంతంలోని పుట్టపర్తికి ,ముఖ్యమంత్రి రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లా కమలాపురానికి వస్తున్నారు. కనీసం ఈ సందర్భంగా నైనాసరే వీరి హయాంలో రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందాలని అన్నారు. రాష్ట్రం తో పాటు రాయలసీమకు ప్రత్యేక హోదా సంజీవని, రాయలసీమకు, ఉత్తరాంధ్ర కు బుందేలండ్ తరహాలో ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ, కడప జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మాణం, దుగ్గరాజపట్నం వద్ద మేజర్ ఓడరేవు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాయలసీమ ను అభివృద్ధి పథంలో నడిపించాలని తులసిరెడ్డి పేర్కొన్నారు.

## భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి

**-జిల్లా రైతు శిక్షణ కేంద్రం రిసోర్స్ సెంటర్ వ్యవసాయ శాఖ ఏడి అశోక్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల టౌన్



రైతులు భూసార పరీక్షలు ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి అని జిల్లా రైతు శిక్షణ కేంద్రం రిసోర్స్ సెంటర్ వ్యవసాయ శాఖ ఏడి అశోక్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళ వారం పులివెందుల మండలంలోని అచ్చవల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా రైతు శిక్షణ కేంద్రం ఏడి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా మట్టి నమూనాలను పరీక్ష చేయించుకోవాలన్నారు దానికి అనుగుణంగా ఎరువులు వాడటం జరగా లన్నారు. విచక్షణారహితంగా ఎరువులు వాడకం ద్వారా పెట్టుబడులు పెరిగి భూమి సారవంతం తగ్గుతుందని ఆయన తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ శాఖ ఏడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్ కు 50 శాతం సబ్సిడీలో వివిధ రకాల క్రిమిసంహారక మందులు జింకు జిప్సం,వేప నూనెను అందుబాటు లో ఉంచామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన తెలిపారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో వివిధ రకాల క్రిమిసంహారక మందులు జింకు జిప్సం కావలసిన రైతులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు రైతు సేవ కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాభూమి,పులివెందుల




పట్టణంలోని గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8,9,10 వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన (గ్రంథాలయాలు వాటి ఆవశ్యకత)పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈనెల 25వ తేదీ మండల విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్ , శ్రీ లక్ష్మి రెడ్డి , అశోక్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సత్య సాయిబాబా శతవర్ష జన్మదిన వేడుకలు

**- శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనర్ కుంచా సాయినాథ్**

ప్రజాభూమి, వేంపల్లె



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మదినోత్సవం సందర్భంగా నేటి నుంచి ఆయా వేడుక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వేంపల్లె శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కుంచా సాయినాథ్ వెల్లడించారు. ఈనెల 19న స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్ ల పంపిణీ, 20న ఉదయం నగర సంకీర్తన కార్యక్రమం, వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు, అన్నప్ర సాదం ఏర్పాటు చేయడమైనది. 21న మొక్కలు నాటడం, పేదలకు అన్నప్రసాదం, 22న పేదలకు వస్త్రాల పంపిణీతో పాటు పేదలకు అన్న ప్రసాదం, 23న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మదినోత్సవం సందర్భంగా ఓంకారం, సుప్రభాతం, నగరసంకీర్తన, అభిషేకం తదితర విశేష పూజలు, స్వామి వారి చిత్రపటంతో మంగళ వాయిద్యాలతో గ్రామోత్సవం భక్తి పాటలతో కోలాటం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం మహా నారాయణ సేవ (సర్వులకు అన్న ప్రసాదం) నిర్వహించబడును. ఈ వేడుక కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# హైవే విస్తరణలో రైతుల భూములు స్వాధీనం

**తమ సాగు భూములను రక్షించేందుకు తహసిల్దార్‌కు రైతుల వినతి**

ప్రజాభూమి ఒంటిమిట్టబీ

మండల పరిధిలోని కడప-చెన్నై జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా తమ సాగుభూములు హైవే అధికారులచే స్వాధీనం అవుతున్నాయన్న ఆందోళనతో ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె పంచాయతీకి చెందిన రామచంద్రపురం గ్రామ రైతులు మంగళవారం ఒంటిమిట్ట తహసిల్దార్ దామోదర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట జడ్పీటీసీ ముద్దు కృష్ణారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకుడు బొబ్బిలి రాయుడు ఆధ్వర్యం వహించారు. హైవే విస్తరణ కారణంగా తమ గుత్తాధికారం కోల్పోతున్న రైతులు పెద్ద సంఖ్యలో తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని తమ ఆవేదన తెలియజేశారు రైతులు మాట్లాడుతూ "ఏడవ విడత భూ పంపిణీలో భాగంగా మంటపంపల్లె పంచాయతీలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన సుమారు 40 మంది రైతులకు, సర్వే నంబర్ 24లోని దాదాపు 250 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. గత 20 సంవత్సరాలుగా ఆ భూములను సాగుచేసుకుంటూ మా జీవనం కొనసాగిస్తున్నాం. కాగా ఇప్పుడు హైవే రహదారి విస్తరణ పేరిట మా సాగుభూములను స్వాధీనం చేసుకుంటున్నారు" అని పేర్కొన్నారు.రైతులు ఇంకా తెలిపారు."మాకు కేటాయించిన ఈ భూములకు ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులను కూడా జమ చేస్తోంది. అయితే ఇప్పటి వరకు మా భూములకు సబ్-డివిజన్ చేయకపోవడం వలన, అధికారిక పాస్‌బుక్కు లేకపోవడంతో హైవే అధికారులు భూమిని సులభంగా స్వాధీనం చేసుకుంటున్నారు. ఇది మా కుటుంబాల ఆర్థిక భవిష్యత్తుకు భారీ నష్టం కలిగించే అంశం" అని అన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, రామచంద్రపురం రైతులకు కేటాయించిన భూములకు సబ్-డివిజన్ మంజూరు చేయాలని,పాస్‌బుక్కు, పాస్‌రూట్లు అందించాలని,హైవే విస్తరణలో రైతుల హక్కులు, సాగు భూములు రక్షించేలా ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.రైతుల వినతిపత్రాన్ని స్వీకరించిన తహసిల్దార్ దామోదర్ రెడ్డి సమస్యపై పైస్థాయి అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.



## కొండూరులో ప్రత్యేక గ్రామ సభ నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని కొండూరు సచివాలయం నందు మంగళవారం నాడు స్వమిత్వ రీసర్వే-ఫేజ్ 2 ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ స్వమిత్వ గ్రామ సభ సందర్భంగా ఎంపీడీవో ఎం సాయి ప్రసాద్ మాట్లాడుతూ ఈ దినం కొండూరు గ్రామ సచివాలయం పరిధిలో మొత్తం 181 మంది స్థల యజమానులకు నోటీసులు జారీ చేసి వారితో సంతకాలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు.ఈ స్వమిత్వ కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేదవారికి ఉచితంగా ఇంటి పట్టాలని జారీచేయడం జరుగుతుంది అని తెలిపారు. దీని ద్వారా వారి ఇంటికి మరియు వారి స్థలానికి విలువ వస్తుందని దాని ద్వారా బ్యాంకు నుండి రుణాలు పొందువచ్చని తెలిపారు.అనంతరం వాకాడు మండల తెదేపా అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత వాకాడు మండలం కొండూరు సచివాలయం పరిధిలో 181 గాను 181 మందికి అంటే నూరు శాతం స్వమిత్వ రీసర్వేని పూర్తిచేసి వారి స్థలాలకు విలువని చేకూర్చడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు గూడూరు డి.ఎల్.డి.ఓ వాణి రెడ్డి,డిప్యూటీ ఎంపీడీవో ఎం దేవదానం,పంచాయతీ కార్యదర్శి శివకుమారి మరియు టి.డి.పి వాకాడు మండలాధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం కొండూరు సచివాలయ పరిధిలో ఉన్న మండల ప్రజా పరిషత్ ఎలిమెంటరీ స్కూల్ ని సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలో ఉన్నటువంటి రిజిస్టర్లు పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందుతుందో లేదో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించినటువంటి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు.ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అక్కడ ఉండేటటువంటి ఉపాధ్యాయులుని అడిగి తెలుసుకున్నారు.

## డి.ఎల్.డి.ఓ అకస్మిక తనిఖీలు




ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం కేంద్రంలోని దళితి వాడలను గూడూరు నియోజకవర్గ డి.ఎల్.డి.ఓ వాణి రెడ్డి మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభం కావడం పారిశుద్ధ్య పనులును నిర్లక్ష్యం చేస్తే అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్న దృష్ట్యా డి.ఎల్.డిఓ పనులు నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తున్నది. పంచాయతీ కార్యదర్శి, తదితర సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిసింది...

## పెద్దశేష వాహనం పై పరమపద నాధుడు అలంకారంలో సిరులతల్లి



ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు
తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన మంగళవారం ఉదయం ఏడు తలలు గల పెద్దశేష వాహనం పై పరమపద వైకుంఠనాథుని అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదు



లుతుండగా మంగళ వాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో రెండవ వాహనం పెద్ద శేషుడు లక్ష్మీ సహితుడైన శ్రీవారికి దాసుడిగా, సఖుడిగా, శయ్యగా, సింహాసనంగా, ఛత్రంగా సమయోచితంగా సేవలందిస్తాడు. అభయ వరదహస్తయైన శ్రీవారి పట్టమహిషి అలిమేలు మంగకు వాహనమై తన విశేష జ్ఞాన బలాలకు తోడైన దాస్యభక్తిని తెలియజేస్తున్నాడు. సర్పరాజైన శేషుని వాహన సేవను తిలకించిన వారికి యోగశక్తి కలుగుతుంది. రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు అమ్మవారు హంస వాహనం పై భక్తులకు కనువిందు చేయనున్నారు. వాహన సేవల్లో తిరుమల శ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జెఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, పలువురు అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్లు, సైడ్ కాలువలు, బోర్లు నిర్మాణం



ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు రూరల్
తిరుపతి జిల్లా గూడూరు మండలం కొండగుంట గ్రామంలోని ఎస్సి కాలనీలో దాదాపు 50 సంవత్సరాల పైగా సైడ్ కాలువలు, రోడ్లు, నీటి వసతి, చేతి బోర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో శాసన సభ్యులు పాశం.సునీల్ కుమార్ ప్రచారం చేస్తూ ఎస్సి కాలనీ పర్యటన సందర్భంగా..ఎస్సి కాలనీ వాసులు రోడ్లు, బోర్లు లేక ఇబ్బందులు పడుతున్నాం అని ఎమ్మెల్యేని కోరగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు



ప్రారంభిస్తాం అని అక్కడి ప్రజలకు మాట ఇచ్చారు. అదే మాటకు కట్టుబడి ఈరోజు కొండగుంట ఎస్సి కాలనీ ప్రజల కల నెరవేరుస్తూ..గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు పాశం.సునీల్ కుమార్ కృషితో రోడ్లు, సైడ్ కాలువలు, బోర్లు నిర్మించారు. ఈ పనులను దగ్గర ఉండి పర్యవేక్షిస్తూ..త్వరగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపడుతున్న. టీడీపీ సీనియర్ నాయకులు కొండగుంట గ్రామ అధ్యక్షులు బత్తల శ్రీనివాసులు రెడ్డి, ప్రజలు ఇది మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం మన ఎమ్మెల్యే అంటూ హార్షిస్తున్నారు. వారి కలలకు బాటలు వేసిన టీడీపీ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు...

## బహుజన ఐక్య వేదిక -మాల ఉద్యోగుల జె.ఏ.సీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ సభ రాష్ట్ర స్థాయి బహిరంగ సభ

**• సుమారు 10 వేల మంది మాలలు, బహుజనులతో భారీ బహిరంగ సభ • నవంబర్ 23వ తేది మధ్యాహ్నం 3 గంటలకు కోట పట్టణంలోని కోట పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రౌండ్‌లో • 23వ తేది నీలి మయంగా మారనున్న కోట పట్టణం • రాష్ట్ర వ్యాప్తంగా తరలి రానున్న మాలలు, బహుజనులు • ముఖ్య అతిథులుగా తెలంగాణ మంత్రి గడ్డం.వివేక్ వెంకట స్వామి, మాజీ ఐ.ఏ.ఎస్ అధికారి విజయ్ కుమార్ • రాష్ట్ర మాల ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లి బల్లి ఆశోక్ బాబు • కేంద్ర మాజీ మంత్రి డాక్టర్.చింత మోహన్ • రాష్ట్ర మాల గజిటెడ్ ఉద్యోగుస్తుల ప్రధాన కార్యదర్శి వెంట్రపాటి.శ్రీనివాసరావు • బహుజన ఐక్య వేదిక గౌరవ అధ్యక్షులు దాసరి సుందరం • బహుజన ఐక్య వేదిక అధ్యక్షులు మీజూరు.మాధవ్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ • ప్రధాన వక్త రెంజర్ల రాజేష్ రాజ్యాంగ రక్షక దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు, రచయిత, కవి, వక్త, గాయకులు • గ్రామా గ్రామాల నుండి మాలలు, బహుజనులు తరలి రండి • మాలల ఐక్యత చాటుదాం • అంబేద్కర్ రాజ్యాంగంను కాపాడుకుందాం • భావితరాలను కాపడుకుందాం.**

ప్రజాభూమి ప్రతినిధి - కోట
విశ్వ జ్ఞానీ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ భారత దేశ ఆర్థిక రాజకీయ, స్వేచ్ఛా సమానత్వం, కోసం తమ జీవితాన్ని అంకితం చేసి ఈ దేశ ప్రజలకు రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారు. నేడు ఆ మహోతరమైన రాజ్యాంగం అంతరించే ప్రమాదంలో ఉంది. డాక్టర్.బాబా సాహెబ్ అంబేద్కర్ పోరాట త్యాగ ఫలితాలను అనుభవిస్తున్న మనం రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. అందులో భాగంగా రాజకీయ పార్టీలకు అతీతంగా బహుజన ఐక్య వేదిక మరియు మాల ఉద్యోగుల సంక్షేమ





సంఘం, మాల జె.ఏ.సి నాయుకుల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సభకు ఈ దేశ మూల వాసులమైన మనం మన రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం మన ఐక్యతను చాటడం కోసం నవంబర్ 23వ తేదీ కోట పట్టణంలో జరిగే రాష్ట్ర స్థాయి బహిరంగ సభకు వేలాదిగా మాలలు, బహుజనులు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలనీ బహుజన ఐక్య వేదిక పిలుపునిచ్చారు.

**మాలలు ఐక్యత చాటాలి**

కోట పట్టణంలో బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరిగే భారత రాజ్యాంగ దినోత్సవ రాష్ట్ర స్థాయి బహిరంగ సభలో బహుజనులుతో పాటు మాలలు భారీగా తరలివచ్చి ఐక్యత చాటలని బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు మీజూరు మాధవ్ పిలుపు నిచ్చారు. రాష్ట్రంలోని ప్రతీ జిల్లా, ప్రతీ నియోజకవర్గం, ప్రతీ మండలం, ప్రతీ గ్రామం నుండి మాలలు భారీగా తరలి రావాలని కోరారు.

**నీలి మయంగా మారనున్న కోట పట్టణం**

నవంబర్ 23న కోట పట్టణంలో జరిగే బహిరంగ సభకు వేలాది మంది మాలలు, బహుజన తరలి వస్తున్న నేపథ్యంలో కోటలో భారీ ఏర్పాట్లు సిద్ధం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో నీలి జెండాలతో కోట పట్టణం మారనుంది. అంబెద్కర్ విగ్రహం వద్ద నుండి పంచాయతీ ఆఫీస్ ఎదురుగా జరిగే సభ వరకు భారీ ర్యాలీతో నీలి జెండాలుతో కోట పట్టణం దద్దరిల్లనుంది...

## కొండ పై అన్నమయ్య ఇంటిని పున:నిర్మించాలి- విజయ శంకర స్వామీజీ







ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి
తిరుపతి జిల్లా తిరుమల కొండ పై కూల్చివేసిన అన్నమయ్య గృహాన్ని, విగ్రహాన్ని, హనుమంతుని విగ్రహాన్ని, పునర్నర్మించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయ శంకర్ స్వామీజీ డిమాండ్ చేశారు. అన్నమయ్య పీఠం ఆధ్వరంలో పలువురు పీఠాధిపతులతో మంగళవారం సమావేశ నిర్వహించారు. స్థానిక యెశోద నగర్ లోని వేమన విద్యాల కేంద్రం వద్ద సమావేశం జరిగింది. అనంతరం పీఠాధిపతులు భక్తులతో కలిసి టీటీడీ పరిపాలన భవనం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. టిటిడి అధికారులకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయ శంకర్ స్వామీజీ మాట్లాడుతూ..అన్నమయ్య కళాపీఠం ఆధ్వర్యంలో తిరుమల భక్తులు సమస్యల పై నవంబర్ 18వ తేదీ నుండి 2026 మే రెండోవ తేదీ అన్నమయ్య జయంతి వరకు దేశ వ్యాప్తంగా శాంతియుధ్యాలు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రచార కార్యక్రమం వల్ల నిర్వహిస్తూ భక్తుల సమస్యలు తెలుసుకుంటామని ఈ కార్యక్రమంలో భక్తులు భాగ్యస్వామ్యం కావాలని సూచించారు. తిరుమల కొండ పై కూల్చేసిన అన్నమయ్య గృహము, అన్నమయ్య విగ్రహము, హనుమంతుని విగ్రహాన్ని పున్నర్నిర్మించాలని కోరారు. టీటీడీ అనుబంధ ఉన్న క్షేత్రాలలో అఖండ హరినామ సంకీర్తన చేపట్టాలని ఆధ్యాత్మిక గురువులకు, కళాకారులకు పదివేల రూపాయలు వేతనంతో పాటు బస్సు, రైళ్లల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని దేవాలయాలలో స్వామీజీలకు, మఠాధిపతులకు, పీఠాధిపతులకు, గురువులకు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించాలని అన్ని దేవాలయాలలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించాలన్నారు. సాధువులకు సాధుభవనం కళాకారులకు గురువులకు సాంస్కృత భవనం నిర్మించాలని మాలధారణ గురువులకు ప్రత్యేక దర్శనంతో పాటు భవనం నిర్మించాలని ఈ సందర్భంగా టిటిడి ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశ వ్యాప్తంగా నిర్వహించే శాంతియుధ్యాల అనంతరం 2026 మే రెండోవ తేదీ తిరుపతి టీటీడీ పరిపాలన భవనం ఎదుట వేలాది మంది భక్తులతో కలిసి ధార్మిక సమ్మేళనం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండన్న పీఠం పీఠాధిపతి లక్ష్మీపతి స్వామి, అన్నమయ్య కళాపీఠం గురు సాధన సమితి కార్యదర్శి మల్లిక.వల్లభన్, అన్నమయ్య కళాపేతం కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు రామప్ప స్వామి, ప్రధాన కార్యదర్శి శ్యామప్ప స్వామి, సాదు పరిషత్ జాతీయ అధ్యక్షులు భాగ్యేశ్వర స్వామి, అన్నమయ్య కళాక్షేత్రం రాష్ట్ర అధ్యక్షులు దయానంద స్వామి, ప్రధాన కార్యదర్శి సంక్రాంతి వెంకటేష్, సానా నూకరాజు, బ్రహ్మచారి మాల్యానంద స్వామి, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు...

## అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత

**-19వ తేదీన జమ చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి : జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
జిల్లాలో అర్హత కలిగిన రైతులకు రెండవ విడత అన్నదాత సుఖీభవ పథకం నగదును నవంబర్ 19 వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి జమ చేయనున్నారని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత నగదు జమ కార్యక్రమం పై సంబందిత అధికారులతో టెలీ కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించి అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ నగదు జమకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు. దీనిపై నిన్న సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి, ప్రధాన కార్యదర్శి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ, రెవిన్యూ శాఖ అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫెరెన్స్ లో స్పష్టమైన సూచనలు జారీ చేశారన్నారు. దేశ వ్యాప్తంగా పి.ఎం కిసాన్ నగదు జమ కార్యక్రమాన్ని భారత ప్రధాన మంత్రి ప్రారంభించనున్నారని ఇందులో భాగంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోగల అర్హత గల రైతుల ఖాతాలకు అన్నదాత సుఖీభవ పథకం రెండవ విడత రూ.20 వేలు నగదు జమ కార్యక్రమాన్ని కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం నుండి ప్రారంభించ నున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతులు వీక్షించే విధంగా తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ, ప్రతి నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల సమక్షంలో లబ్దిదారులు అందరూ కార్యక్రమానికి హాజరు అయ్యేలా ఆర్.డి.ఓ లు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే పథకాల లబ్ధిని తెలిపే విధంగా పాంప్లెట్లను ఈ కార్యక్రమంలో పాల్గొనే రైతుల అందరికీ అందించాలని అన్నారు. ధాన్యం సేకరణ పై రైతులకు అవగాహన కల్పించాలని, ఏ వరి రకాలను ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేస్తుందో తెలపాలని, మార్కెట్ ఎం.ఎస్.పి ల కంటే తక్కువ ధరకు రైతులు అమ్మవలసిన అవసరం లేదనీ అలాంటి పరిస్థితులు ఉంటే రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనే సమాచా రాన్ని, అవగాహనను వ్యవసాయ అధికారులు కల్పించాలని అన్నారు. జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని, ఇప్పటి వరకు 12000 మెట్రిక్ టన్నులు సేల్, ఇంకా 8000 మెట్రిక్ టన్నులు స్టాక్‌లో ఉన్నాయని ప్రతి ఎకరాకు కనీసం 3 యూరియా బస్తాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రైతుల్లో అపోహలను నివారించేందుకు వ్యవసాయ శాఖ , రెవెన్యూ శాఖలు క్షేత్రస్థాయిలో స్పష్టమైన సమాచారాన్ని అందించాలని తెలిపారు. రేపు జరగనున్న అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమానికి తాహసీల్దార్లు, ఆర్డిఓలు, వ్యవసాయ అధికారులు, విఆర్‌ఓలు, విఆర్‌ఏలు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. పిఎం కిసాన్,అన్నదాత సుఖీభవ నిధులు అందని వారు, బ్యాంక్ లేదా లింకింగ్ సమస్యలు ఉన్నవారికి సహాయం చేసేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడుతుందని, రైతులకు ప్యాడీ ప్రొక్యూర్మెంట్, రబీ మార్గదర్శకాలు, పంట రకాలు, డ్రోన్ టెక్నాలజీ నేచురల్ ఫార్మింగ్ వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ టెలీ కాన్ఫెరెన్స్ కు సంబందిత అధికారులు హాజరయ్యారు.

## భూసేకరణ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలి

**- రైల్వే ప్రాజెక్టులు, క్రిస్ సిటీ, శ్రీ సిటీ, దుగ్గరాజ పట్నం - జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
రైల్వే ప్రాజెక్ట్ పనులు, క్రిస్ సిటీ, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి ఫేస్-1,ఫేస్-2 అంశాలపై పలు భూ సంబంధిత పెండింగ్, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైన్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, క్రిస్ సిటీ, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజ పట్నం పనులు, శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో సదరన్ రైల్వేస్ సి పి ఎమ్, బి ఎన్ ఎస్ చలం, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు, తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై రేణిగుంట - పూడి, రేణిగుంట-గూడూరు, బాలయ్యపల్లి- వెంకటగిరి, రేణిగుంట - శ్రీకాళహస్తి, తిరుపతి-పాకాల, సధరన్ రైల్వేస్ అరక్కోణం-రేణిగుంట, గుమ్మడిపూడి-గూడూరు సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. క్రిస్ సిటీకి సంబంధించి భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. శ్రీ సిటీలోని ఫేస్-1, ఫేస్-2 పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. దుగ్గరాజపట్నంకు సంబందించి పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరిత గతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. అలాగే అందరు అధికారులు కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి,సూళ్లూరుపేట ఆర్డీఓలు, బానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి,తిరుపతి, రైల్వే డిప్యూటీ సి ఈ, వామణమూర్తి, రైల్వే ప్రాజెక్టు ఎ. ఈ, రాధాకృష్ణ, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్లు విజయ్ భరత్ రెడ్డి, ఎల్. శివకుమార్, డి.ఐ.సి జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, సత్యవేడు, వాకాడు, కోట సంబంధిత తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు , భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు అనారోగ్యానికి కారకాలు - ప్రధానోపాధ్యాయులు రమణయ్య



ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడుకండ్రిగ

బి ఎన్ కండ్రిగ మండలంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు బాల్యవివాహాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఐసిడిసి సూపర్వైజర్లు, యమునా జ్యోతి అధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఐసిడిసి అధికారులు మాట్లాడుతూ తల్లిదండ్రుల నిర్లక్ష్యం యుక్త వయసు బాల బాలికల యొక్క తొందరపాటు నిరక్షరాస్యత, ఆధునిక జీవనం- వీటివల్ల బాల్య వివాహాలు జరిగి తద్వారా గర్భధారణ, అనారోగ్య జీవనం, అనారోగ్య పిల్లలు, మాతృ మరణాలు, శిశు మరణాలు, అనారోగ్య సమాజం ఏర్పడుతూ ఉంది అని తెలిపారు. ఈ బాల్య వివాహాలను అరికట్టాలంటే సమాజంలో యుక్తవయసు బాలల బాలికలకు, తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలి అని అన్నారు. శారీరకముగా మానసికముగా ఆర్థికముగా ఎదిగిన తరువాత మాత్రమే వివాహము జరిపించాలని తెలిపారు. ఆడపిల్లలకు 21 సంవత్సరములు నిండిన తర్వాత మగ పిల్లలకు 25 సంవత్సరములు నిండిన తరువాత వివాహము చేసుకోవాలని తెలిపారు. బాల్య వివాహాల వలన శారీరకంగా ఎదుగుదల ఉండదు కాబట్టి పరిపక్వత లేని స్థితిలో వారు గర్భము ధరించినట్లయితే తల్లికి, పుట్టే బిడ్డకు అనారోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా గర్భస్రావాలు జరగడం కాన్పు సమయంలో తల్లికి ప్రమాదం ఏర్పడటం కాన్పు అయిన తర్వాత బిడ్డకు సరైన బరువు లేకుండా ఇబ్బంది కలగడము ప్రాణాపాయస్థితి కలగడం జరగవచ్చు అని హెచ్చరించారు. అంటే మాతృ మరణముగాని శిశు మరణముగాని సంభవించే అవకాశాలు మెండుగా ఉంటుంది. అలాగే మానసికంగా ఎదుగుదల లేని కారణంగా కుటుంబంలో భర్త మరియు కుటుంబ సభ్యులతో వివాదాలు ఏర్పడి కుటుంబాలు విచ్ఛిన్నం అయ్యే పరిస్థితి ఏర్పడుతుంది అని తెలియజేశారు.

# ప్రజలరెవెన్యూ సమస్యలు సత్వరం పరిష్కరించండి

## యర్రావారిపాలెం రెవిన్యూ సదస్సు లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి:యర్రావారిపాలెం

చంద్రగిరి నియోజకవర్గం యర్రావారిపాలెం మండలం తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పులివర్తి నాని ఆర్డీవో రామ్మోహన్ హాజరయ్యారు.ప్రజలకు న్యాయం జరగాలని ఉద్దేశంతోనే ప్రజా దర్బారు కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై రెవెన్యూ అధికారులను ఉంచి అర్జీదారులకు న్యాయం చేయాలన్న ఎమ్మెల్యే ఉద్దేశం బాగుందని తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ అన్నారు.రెవిన్యూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి విధిగా ప్రతి రెవెన్యూ ఉద్యోగి హాజరు అవ్వాల్సిందేననిఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.రెవెన్యూ సమస్యతో వచ్చిన ప్రతి అర్జీదారుడికి అధికారులు రసీదులు ఇచ్చి వారికి తగిన న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యే తెలిపారు. తక్షణం సమస్య పరిష్కారం కాకపోతే ఎందుకు సమస్య పరిష్కారం కాలేదో అర్జీదారునికి వివరించాలన్నారు.మండలంలోని చిన్నచిన్న రెవెన్యూ సమస్యలు సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలన్నారు.. మరికొన్ని న్యాయ న్యాయాలను పరిశీలించి సమస్యకు పరిష్కారం చూపండి అని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కోర్టు ద్వారా పరిష్కారమయ్యే సమస్యలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని ప్రజలకు ఆర్డీఓ రామ్మోహన్ తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తహసిల్దార్ కార్యాలయంలో ఉండి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలను సవివరంగా ఎమ్మెల్యే పులివర్తి నాని విన్నారు. మండలంలో రెవెన్యూ సమస్యలపై సుమారు 250 అర్జీలు వచ్చాయని వాటికి వీలైనంత త్వరగా పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి రెవెన్యూ అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పై దాడులు ఆపాలని సీపీఐ డిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి - గూడూరు టౌన్

దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, మహిళల పై దాడులు పెరుగుతున్నాయని సీపీఐ నాయకులు తీవ్రంగా విమర్శించారు. జాతీయ కమిటీ పిలుపు మేరకు గూడూరు టవర్ క్లాక్ సెంటర్‌లో మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ..బీజేపీ పాలనలో శోషిత వర్గాల పై దాడులు మితిమీరుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నాసిన భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ..సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న సీపీఐకి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ.శశి కుమార్ మాట్లాడుతూ..బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ దేశంలో హిందుత్వాన్ని పెంపొందించేందుకు ముస్లిమ్లు, క్రిస్టియన్ల పై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు సీవీఆర్.కుమార్ మాట్లాడుతూ..ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, మహిళల పై దాడులు నియంత్రించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్.జమాలుల్లా మాట్లాడుతూ..ఎన్సీఆర్బీ - 2023 గణాంకాల ప్రకారం దేశంలో ఎస్సీలపై 57,789, ఎస్టీల పై 40,600, మహిళల పై 4.48 లక్షల కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సీపీఐ దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ధర్నాలో సీపీఐ, బీఎస్పీ, ఏఐటీయూసీ, ఇన్సాఫ్ సమితి, ఏఐఎస్ఎఫ్ నాయకులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ముఠా వర్కర్స్ యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు...

# ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు



ప్రజాభూమిప్రతినిధి - ఏర్పేడు

సార్వత్రిక బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవంలో భాగంగా ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండారు పల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం - బాలల రక్షణ, భాగస్వామ్యం, సమాజంలో బాలహక్కుల పై అవగాహన పెంపొందించడం. నవంబర్ 14 నుండి నవంబర్ 20వ తేదీ వరకు వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో అవగాహన ర్యాలీలు, పాఠశాలల్లో సెన్సిటైజేషన్ సెషన్లు, బాల స్నేహ పూర్వక సమావేశాలు, పోస్టర్ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బాల్య వివాహం, బాల కార్మికులు, అక్రమ రవాణా, విద్యా హక్కు, భద్రత వంటి అంశాలపై విస్తృత కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ మండల కో - ఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ యుఎన్ సిఆర్సి ఒప్పందం గురించి, బాలల హక్కుల గురించి వివరించడం జరిగింది. బాల్యం అమూల్యమైనదని చిన్నప్పటి నుంచి ఉన్నతమైన ఆలోచనలతో ఉన్నతమైన లక్ష్యాలతో క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలుపుతూ ఈ సందర్భంగా విద్య నేర్పిన గురువులను స్మరించుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు హక్కులతో పాటు తమ బాధ్యతలను కూడా గుర్తుపెట్టుకోవాలని చక్కగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సిబ్బంది మండల కోఆర్డినేటర్ శిరీష కమ్యూనిటీ ఆర్గనైజర్ మురగయ్య వెంకటేష్, అంగన్వాడీ వర్కర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాలిరెడ్డి పాలెం - గంగనపాలెం రహదారి పై ముందస్తు చర్యలు

**తిరుపతి జిల్లా బిజెపి వైస్ ప్రెసిడెంట్ పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి**



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

వర్షాకాలం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో బాల్ రెడ్డి పాలెం - గంగన్న పాలెం స్వర్ణముఖి నదీ మార్గంలో ఏర్పడే వరద ముప్పును ఎదుర్కొనేందుకు బీజేపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి ముందస్తు చర్యలు చేపట్టారు. తన సొంత నిధులతో బాలిరెడ్డి పాలెం - గంగనపాలెం గ్రామాలకు వెళ్లే రహదారి దెబ్బతినకుండా.. రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్వంత నిధులతో రోడ్డుకు ఇరువైపులా కట్టలు వేసి "ఓరా" రహదారి నిర్మించారు. ఓరా రోడ్డు ఏర్పాటుతో విద్యార్థులు, వాహనదారులు, పాదాచారులు సురక్షితంగా ప్రయాణించేలా ఓరా రోడ్డు ఏర్పాటు చేయడం ప్రజల్లో విశేషంగా అభినందనలు అందుకుంది. స్థానిక ప్రజల రక్షణకు ముందస్తు చర్యలు తీసుకొని విలువైన సేవ అందించిన పురుషోత్తం రెడ్డిని ప్రజలు, ప్రశంసిస్తున్నారు. వర్షాల సమయంలో ఈ చర్యల వల్ల ప్రమాదాలు, ఇబ్బందులు తగ్గి గ్రామాలకు అత్యవసర రవాణా కూడా సులభమవుతున్నదని పేర్కొన్నారు...

# గంగన్నపాలెంలో రైతులకు యూరియా పంపిణీ

**కూటమి ప్రభుత్వము రైతుల పక్షపాతి ప్రభుత్వం**

**రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడడం లక్ష్యం**

**టిడిపి సీనియర్ నాయకులు వాకాడు సొసైటీ డైరెక్టర్ తిరుమూరు.వెంకటకృష్ణారెడ్డి**

**వ్యవసాయ శాఖ సహాయకులు సురేష్ బాబు**



ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం జమీన్ కొత్తపాలెం సచివాలయ పరిధిలోని గంగన్న పాలెం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు, వాకాడు సొసైటీ డైరెక్టర్ తిరుమూరు.వెంకటకృష్ణా రెడ్డి చేతుల మీదగా రైతులకు యూరియా పంపిణీ చేశారు. అనంతరం వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్.పాశిం.సునీల్ కుమార్ సహకారంతో మరియు కూటమి ప్రభుత్వము రైతుల పక్షపాతి ప్రభుత్వమని సబ్సిడీ రేటుకి యూరియా అందేల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడడం లక్ష్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు సురేష్ బాబు, రైతులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అందుకున్న శ్రీసాయి గణేష్ విద్యాలయం పూర్వ విద్యార్థిని

**- పద్మావతి వర్సిటీ నుంచి కదిరి మండలం ప్రశాంతికి డాక్టరేట్ ప్రధానం**

**- సైబర్ అటాక్ డిటెక్షన్ అంశంపై పరిశోధనకు గుర్తింపు**

**- అభినందించిన సాయి గణేష్ విద్యాలయం యాజమాన్యం**



ప్రజాభూమిప్రతినిధి - రేణిగుంట

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఎస్పీఎంవీవీ) నుంచి కదిరిమంగళం ప్రశాంతికి డాక్టరేట్ (పీహెచ్‌డీ) లభించింది. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి కె. అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ప్రశాంతి అన్ అడాప్ట్ వ్ బిగ్ డేటా డ్రివెన్ ఫ్రేమ్ వర్క్ ఫర్ సైబర్ అటాక్ డిడక్షన్ విత్ యూజర్ బిహేవియర్ అనలెటిక్స్ యూజింగ్ ఫెడరేషన్ లెర్నింగ్ మోడల్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆమెకు ఈ డాక్టరేట్ అందజేసినట్లు వెల్లడించారు.

**అభినందించిన పూర్వ విద్యాలయం**

ఈ సందర్భంగా ప్రశాంతి పూర్వ విద్యాలయం అయిన శ్రీసాయి గణేష్ విద్యాలయం యాజమాన్యం ఆమెను ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా సాయి గణేష్ విద్యాలయం కరస్పాండెంట్ జువ్వల ధనంజయ రెడ్డి మాట్లాడుతూ, డాక్టరేట్ అందుకున్న కదిరిమంగళం ప్రశాంతికి అభినందనలు తెలిపారు. చిన్ననాటి నుంచి ప్రశాంతి చాలా చురుగ్గా, క్రమశిక్షణగా ఉండేదని, ఆమె చాలా తెలివైన అమ్మాయి అని కొనియాడారు. తమ పూర్వ విద్యార్థి డాక్టరేట్ అందుకోవడం తమ యాజమాన్యానికి, పాఠశాలకు చాలా ఆనందంగా ఉందని జువ్వల ధనంజయరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

# ఉద్యమ స్ఫూర్తితో కోటి సంతకాల సేకరణ



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గం సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమ స్ఫూర్తితో కొనసాగుతోందని చిన్నగొట్టిగల్లు మండల పార్టీ అధ్యక్షుడు సింహాల మోహన పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రంగన్నగారిగడ్డ సచివాలయం పరిధిలో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..లక్ష్యానికి మించి సంతకాల సేకరణ కార్యక్రమం కొనసాగుతుంది. గ్రామాలు, వార్డుల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ ప్రజల మద్దతు కూడగడుతున్నారు. అధినేత పిలుపు మేరకు కదం తొక్కుతున్న కార్యకర్తలు వైద్య విద్యను అభ్యసించి ప్రజలకు వైద్య సేవలు అందించాలనుకుంటున్న పేద విద్యార్థుల స్వప్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సమాధి చేస్తోంది. ఈ దిశగా ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు చంద్రబాబు సర్కారు తీసుకున్న నిర్ణయం పై వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చారు అని అన్నారు. వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి రూపొందించిన ఉద్యమాలకు ప్రజల నుంచి పార్టీ శ్రేణుల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది. ఇప్పటికే చలో మెడికల్ కాలేజీ ఉద్యమాన్ని నిర్వహించగా దీనికి కొనసాగింపుగా మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుంది. గ్రామ గ్రామాన పట్టణాల్లోని డివిజన్లలోను కొద్ది రోజులుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ సంతకాలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా కోటి సంతకాల సేకరణను ఉద్యమ స్ఫూర్తితో నిర్వహిస్తున్నారు. దీనికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిశోర్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ నిర్మల, మండల వైఎస్సార్ సీపీ నాయకుడు వెంకటాచలపతి, చేనేత సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం, పార్టీ నాయకులు మహేశ్వర రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు...

# ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు

సార్వత్రిక బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవంలో భాగంగా ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండారుపల్లిలో ఘనంగా నిర్వహించబడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం - బాలల



రక్షణ, భాగస్వామ్యం, మరియు సమాజంలో బాలహక్కుల పై అవగాహన పెంపొందించడం. నవంబర్ 14 నుండి నవంబర్ 20వ తేదీ వరకు వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో అవగాహన ర్యాలీలు, పాఠశాలల్లో సెన్సిటైజేషన్ సెషన్లు, బాల స్నేహ పూర్వక సమావేశాలు, పోస్టర్ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు బాల్య వివాహం, బాల కార్మికులు, అక్రమ రవాణా, విద్యా హక్కు, భద్రత వంటి అంశాల పై విస్తృత కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ మండల కో-ఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ.. యు.ఎన్.సి.ఆర్.సి ఒప్పందం గురించి, బాలల హక్కుల గురించి వివరించడం జరిగింది. బాల్యం అమూల్యమైనదని చిన్నప్పటి నుంచి ఉన్నతమైన ఆలోచనలతో ఉన్నతమైన లక్ష్యాలతో క్రమశిక్షణతో ముందుకు సాగాలని ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలుపుతూ ఈ సందర్భంగా ఆయనకు విద్యనేర్పిన గురువులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. పిల్లలు హక్కులతో పాటు తమ బాధ్యతలను కూడా గుర్తుపెట్టుకోవాలని చక్కగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సిబ్బంది మండల కోఆర్డినేటర్ శిరీష కమ్యూనిటీ ఆర్గనైజర్ మురగయ్య వెంకటేష్, అంగన్వాడీ వర్కర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు మొదలగువారు పాల్గొన్నారు...

# బస్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులను పడుతున్నా పంచాయతీ ప్రజలు


**అధికారులు, నాయకులు స్పందించి చొరవ చూపాలని ఓడూరు ఉజ్వల్ రెడ్డికి వినతి**




ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం బత్తలవల్లం పంచాయతీలో గత కొన్ని సంవత్సరములుగా బస్టాండ్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందాన బత్తల వల్లం పంచాయతీ ప్రజలు బస్టాండ్ సౌకర్యం లేక ఇబ్బందులను ఎదుర్కొనక తప్పడంలేదు. పారిశ్రామిక నగరాలకు చేరువలో ఉందనే గానీ, ఇక్కడ బస్టాండ్ సౌఖర్యం కూడా లేకపోవడం గమనార్హం. ఒకపక్క ప్రముఖ పారిశ్రామిక కేంద్రం శ్రీ సిటీ, మరోపక్క అపాచీ పరిశ్రమలకు ఇక్కడ నుండి ఉద్యోగరీత్యా వెలుతున్న వారి సంఖ్య ఎక్కువే. కళాశాలకు వెళ్ళే విద్యార్థులు, గ్రామ ప్రజలు నిత్యం ఎండైనా వానైనా నిలువ నీడలేక రోడ్డు పక్కనే బస్సుకోసం పడి కాపులు కాయాల్సిన పరిస్థితి ఉంది. ఇక్కడ బస్టాండ్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోయింది. శ్రీసిటికి వేళ్ళే ఆరూరు వయా కారిపాకం రోడ్డులో దాదాపు 10 గ్రామాలు సంబందించిన జెంక్షన్ అయిన బత్తలవల్లం చెక్ పోస్ట్ వద్ద కూడా బస్టాండ్ ఏర్పాటు చేయాలి.ఇకనైనా నాయకులు, సంబంధిత అధికారులు, స్పందించి బత్తల వల్లం గ్రామంలో అధునాతన బస్టాండ్ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు...

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ



ప్రజాభూమి ప్రతినిధి - కోట

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడానికి వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోట మండల ప్రధాన కార్యదర్శి పాముల సురేంద్ర.మాజీ ముఖ్యమంత్రి ప్రజా నేత వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా..ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరిగా మురళీధర్ ఆదేశాలతో కోట క్రాస్ రోడ్ లో సంతకాలు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట మండల ప్రధాన కార్యదర్శి పాముల సురేంద్ర, గంప.కోటేశ్వరరావు, ఆకుల.ప్రసాద్, పూడి.శీనయ్య, పోతుగుంట.శివశంకర్, వంక కిష్టయ్య, లేబూరు.శ్రీనివాసులు, బోనిగి రవి తదితరులు పాల్గొన్నారు...

# చిట్టమూరులో స్వామిత్వ సర్వే నిర్వహించిన ఎంపీడీవో ఉమ మహేశ్వరావు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న డివిజన్ డెవోలోప్మెంట్ అధికారి ఈ వాణి



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు
చిట్టమూరు మండలం స్త్రీశక్తి భవనంలో మంగళవారం అభివృద్ధి సమీక్షా సమావేశం ఉమ మహేశ్వరావు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా దేవోలప్మెంట్ అధికారి ఈ వాణి పోల్గిన్నారు. వాణి మాట్లాడుతూ మండలంలోని స్వామిత్వ సర్వే ప్రగతి, గ్రామ పంచనామాలు, ఆస్తి వివరాల అప్‌డేట్ గురించి చర్చించారు. అలాగే గ్రామస్థాయిలో ఇంటిపన్ను వసూలు మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పారదర్శక వసూళ్లద్వారా అభివృద్ధి నిధులు పెరుగుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. వర్షాకాలం కారణంగా శుభ్రతా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పనులలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరికతో పాటు మార్గదర్శకాలు అందించారు. గ్రామాలలో చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత, దోమల నియంత్రణపై ప్రత్యేక ధ్యాస అవసరమని పేర్కొన్నారు. ప్రతీ ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమ మహేశ్వరావు, డిప్యూటీ ఎంపీడీవో కాశీ నాయక్, మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రటరీలు ఎంపీడివో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గంగన్నపాలెంలో రైతులకు యూరియా పంపిణీ

### కూటమి ప్రభుత్వము రైతుల పక్షపాతి ప్రభుత్వం
### రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడడం లక్ష్యం
### టిడిపి సీనియర్ నాయకులు వాకాడు సొసైటీ డైరెక్టర్ తిరుమూరు.వెంకటకృష్ణారెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం జెమిని కొత్తపాలెం సచివాలయ పరిధిలోని గంగన్న పాలెం గ్రామం లో టిడిపి సీనియర్ నాయకులు, వాకాడు సొసైటీ డైరెక్టర్ తిరుమూరు వెంకటకృష్ణారెడ్డి చేతుల మీదగా రైతులకు యూరియా పంపిణీ చేశారు. అనంతరం వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ..గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ సహకారంతో మరియు కూటమి ప్రభుత్వము రైతుల పక్షపాతి ప్రభుత్వమని సబ్సిడీ రేటుకి యూరియా అందేల ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడడం లక్ష్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు సురేష్ బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు...

# కోటలో వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణ



ప్రజాభూమి ప్రతినిధి – కోట
తిరుపతి జిల్లా కోటి సంతకాల సేకరణలో భాగంగా కోట మండలం నుండి 10,000 సంతకాలు సేకరించి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మరియు గూడూరు నియోజకవర్గ ఇంచార్జి మేరిగ మురళీధర్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట మండల అధ్యక్షులు పలగాటి సంపత్ రెడ్డి, చిట్టమూరు మండల సీనియర్ నాయకులు పేట.రాజీవ్ రామీరెడ్డి, గూడూరు నియోజకవర్గ యువ నాయకులు సాయి ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ.నాగరాజు, కోట మండల కమిటీ సభ్యులు పాముల సురేంద్ర, సురేష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు...

# పుష్పాల సుశీలమ్మను పరామర్శించిన పులివర్తి సుధా రెడ్డి..!



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:
మండలంలోని ఎ. రంగంపేట గ్రామపంచాయతీకి చెందిన టిడిపి వీరాభిమాని పుష్పాల సుశీలమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి మంగళవారం సుశీలమ్మ స్వగృహానికి వచ్చి పరామర్శించారు. ఆరోగ్య సమస్యలపై ఆరాతీసి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో లీలా, పావని, కవిత, శారద , కుమారి, బొమ్మల రవి ,మబ్బు జ్ఞాన శేఖర్, దేవిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వం వరల్డ్ రికార్డ్ అందుకున్న మయూరి.శ్యామ్ యాదవ్




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్
తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని ప్రముఖ సామాజికవేత్త సేవా దృక్పరుడు డాక్టర్.బండి శ్యామసుందరరావు మయూరి.శ్యామ్ యాదవ్ మరొక అరుదైన రికార్డ్ సాధించడం జరిగింది. మయూరి.శ్యామ్ యాదవ్ చేసినటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు గుర్తించి విశ్వం వరల్డ్ రికార్డ్ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి.శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ..నాకు ఈ అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో ఇదేవిధంగా విద్యా, వైద్యం మరియు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఆ దేవ దేవుడు శ్రీకృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు నాకు జన్మ నిచ్చినటువంటి తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి.వనమ్మ, కృష్ణయ్య దీవెనలతో పాటు మయూరి స్వీట్స్ మరియు వనజా కృష్ణ కళ్యాణ మండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని డాక్టర్.మయూరి శ్యామ్ యాదవ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు...

# ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే

### -తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపరింటెండెంట్ నందు డా. ప్రమీలదేవి






ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే ను పురస్కరించుకొని మంగళవారం ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల నందు డా. ప్రమీలదేవి, సూపరింటెండెంట్ అధ్యక్షుతన, ఆర్ ఎం ఓ సివిల్ సర్జన్ డా రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నెలలు నిండకుండా పుట్టిన శిశువులు (అకాల శిశువులు) వారి కుటుంబాలు ఎదుర్కొనే సవాళ్లపై అవగాహన కల్పంచడం పుట్టిన పిల్లలకు సరియైన సంరక్షణ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేయడం జరిగింది. డా ప్రమీలదేవి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 2025 ప్రకారం ప్రచార ఉద్దేశ్యం ఏమనగా ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనక భవిష్యత్తులు " అంటే తల్లి మరియు శిశువులు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, నివారించగల ప్రసూతి మరియు శిశు మరణాలను అంతం చేయడానికి, మరియు మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు . ఇది గర్భధారణకు ముందే ప్రారంభమై, ప్రసావానంతర ఆరోగ్యం వరకు కొనసాగే ఆరోగ్య సంరక్షణ పై అందరూ దృష్టిపెట్టాలని, ప్రతి కుటుంబం లో ని సభ్యులు ప్రతి గర్భవతికి పౌష్టికఆహారం అందించి, తేలిక పాటి వ్యాయామం చేయించి, వైద్యుల సూచనలు మేరకు క్రమం తప్పకుండ ఆరోగ్యపరీక్షలు, మందులు వేసుకొని, ఒత్తడికి లోను కాకుండాశ్వాస మీద ధ్యాస, ధ్యానం చేస్తే ఒత్తడి తగ్గి మానసిక ప్రశాంతత ఉంటుందని తద్వారా ప్రీ మెచూర్ డెలివరీ కాదని, 37 వారాలు పూర్తి అయి డెలివరీ అయితే తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, కుటుంబ సభ్యులు గర్భవతి ఆరోగ్యం పట్ల ప్రత్యేక మైన శ్రద్ధ వహించితే సుఖప్రసవం జరుగుతుందని, అత్యవసర పరి స్థితుల్లో 108 వాహనాన్ని ఉ పయోగించుకొని, కావలసిన రికార్డ్స్ తీసుకొని హాస్పిటల్ కు రావాలని తెలియ చేశారు. డా రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పది మంది లో ఒక శిశువు నెలలు నిండకుండా పుట్టుట, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 15 మిలియన్ల మంది పిల్లలు ప్రతి సంవత్సరం నెలలు నిండకుండానే పుడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 5 సం ""రాల కంటే తక్కువ వయస్సు వున్న పిల్లల మరణాలకు అకాల జననం (నెలలు నిండ కుండా పుట్టుట ) ఒక ప్రధాన కారణం. ఆరోగ్యకరమైన గర్భం మరియు ప్రసవం, ప్రసవానంతర ఆరోగ్యం కోసం అందరూ కృషి చేసి, తల్లి,శిశువుల మరణాలను తగ్గించాలని కోరారు. డా నిర్మలమ్మ, లెక్చరర్ ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ మాట్లాడుతూ ప్రతి మహిళా గర్భం దాల్చినప్పటి నుండి సుఖ ప్రసవం అయ్యే వరకు ఆ గర్భవతికి కుటుంబ సభ్యులు తూడూ, నీడలావెన్నంటే ఉండి, వారికి, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అందించి, కొత్తవ్యక్తి కుటుంబం లో కి వస్తున్నపుడూ ఆడపిల్ల, మగపిల్ల అని ఆలోచించక, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, గర్భవతి పొట్టపై చేయు వేసుకొని తనకు పుట్టబోయే బిడ్డతో ప్రతి రోజూ మాట్లాడాలని, అన్ని విషయాలును తనతో సంతోషంగా పంచుకొన వచ్చని, సంగీత శ్రావ్యం, పఠనం, దేవుడి సేవా కార్యక్రమాల్లో పాల్గొనుట వలన మానసిక ఉల్లాసం ఉంటుంది. తద్వారా ఒత్తడి నుండి ఉపశమనం ఉంటుంది. ఆరోగ్యం మెరుగు ప డుతుందని , ఈ విషయాలు సామాన్య ప్రజలకు కూడా వర్తిస్తాయని తెలిపారు. మరియు పుట్టిన బిడ్డకొరకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ముర్రుపాలు, ముక్యంగా నెలలోపు శిశువు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు, మహిళల్లో వచ్చే బ్రేస్ట్ కాన్సర్ లక్షణాలు, పరీక్షలు, నివారణ మొ దలగు విషయాలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డా. శ్రీకర్, మెడికల్, ఆరోగ్య సిబ్బంది, మిడ్ వైఫరి ట్రైనీస్, పాల్గొన్నారు.

# ఎస్ బి ఆర్ పురం గూలూరు చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్

### ముంపుకు గురి అవుతున్న భూముల రైతులకు శాశ్వత పరిష్కారం చూపుతాం : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్







ప్రజాభూమి ప్రతినిధి – నగరి (వడమాలపేట):
ఎస్ బి ఆర్ పురం గ్రామం, గూలూరు చెరువు ఆయకట్ట రైతులకు రెండు మూడు నెలలలో ప్రభుత్వం తరఫున శాశ్వత పరిష్కారం చూపుతామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం నగరి నియోజకవర్గం వడమాలపేట మండలంలోని ఎస్.బి.ఆర్.పురం గూలూరు చెరువును తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, ఇరిగేషన్ ఇఇ వెంకట ప్రసాద్ లతో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వడమలపేట – పుత్తూరు రెవెన్యూ సిబ్బందితో కలిసి గులూరు చెరువుకు సంబందించిన రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణ దేవరాయలు గతంలో దాదాపు 48 ఎకరాల విస్తీర్ణంలో గూలూరు చెరువును నిర్మించారని, కాల క్రమేణా చెరువు కింద సుమారు 450 ఎకరాల పై చిలుకు ఆయకట్టాదారులు ఏర్పడ్డారని తెలిపారు. ఈ చెరువు నీరు మొరవ వెళ్ళే దారుల పూడిపోవడం కారణంగా గత 20 సంవత్సరాల నుండి వర్షపు నీరు వెళ్ళే దారి లేక ఎస్.బి.ఆర్.పురం గ్రామానికి చెందిన రైతుల భూములు ముంపుకు గురి అవుతున్నాయన్నారు. ఇప్పటికీ కొంత భూమి శాశ్వతంగా ముంపులోనే ఉందన్నారు. భూములు మునిగిపోవడం ద్వారా రైతులు సాగు చేసుకోలేక పోతున్నారన్నారు. దీనితో పాటు ఇళ్లలోకి కూడా నీరు వెళ్ళడం, చేపలు పట్టడంలో ఉన్న సమస్యలను స్థానిక సర్పంచ్ ద్వారా తెలుసుకోవడం జరిగిండిందన్నారు. ఈ సమస్యలను నగరి శాసన సభ్యులు తన దృష్టికి తీసుకు వచ్చిన నేపథ్యంలో నేరుగా వచ్చి రైతులతో చర్చించడం జరిగిందన్నారు. చేపలు పట్టడంలో గల సమస్యను త్వరగా పరిష్కారం చూపుతామని తెలిపారు. సుమారు 15 నుండి 20 సంవత్సరాలుగా ఉన్న భూముల ముంపు సమస్యకు నీరు తగ్గిన అనంతరం రెండు లేక మూడు నెలలలో శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని రైతులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆయకట్టుదారులకు మరియు ఎస్ బి ఆర్ పురం రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యల పట్ల ఆందోళనలు చెందవదన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఇరిగేషన్ డిఇ శ్రీనివాసులు, పుత్తూరు వడమాలపేట ఎ.ఇ లు పరుశురాం నాయక్, మురళి, ఫిషరీస్ ఏడి రమణ వడమాలపేట డిటి రూప్ చందర్, విఆర్ఓ లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బుకు లోకం దాసోహం అన్న మాటని నిజం చేస్తున్న అధికారులు

- రైతే రాజన్న మాటని తుంగలో తొక్కేస్తున్న సంబంధిత అధికారులు
- ఆర్ అండ్ బి స్థలాలలో ప్రైవేట్ వ్యక్తులు కాలువ నిర్మాణం
- అటువైపు కన్నెత్తి చూడని ఆర్ అండ్ బి అధికారులు
- మురికి నీటిని నెర్రి కాలువలో కలిపేస్తున్నా వైనం
- ఆర్ అండ్ బి అధికారులు కాలువ కట్టుకోమన్నారు అంటూ సమాధానం

**సూళ్లూరుపేట నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ లో అక్రమార్కులకు అండగా అధికారులు నాయకులు ఉన్నారన్న వాదన గట్టిగానే వినిపిస్తున్నాయి. ఓ సినిమా నటుడు చెప్పినట్టు 30 ఇయర్స్ ఇండస్ట్రీ అన్న మాటను 20 ఇయర్స్ ఒకే పార్టీ అంటూ ఓ చోటా నాయకుడు సమాధానం ఇస్తున్నాడు. వివరాల్లోకెళితే సూళ్లూరుపేట పట్టణ నడి ఒడ్డులో ఉన్న వినాయకుని గుడి లోనికి పోయే మార్గాన్ని ధ్వంసం చేసి ఓ ప్రైవేటు వ్యక్తి మురికి కాలం నిర్మించిన వైనం సూళ్లూరుపేట పట్టణంలో జరిగింది. ఈ విషయంపై ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులకు ప్రజాభూమిప్రతినిధి వివరణ కోరగా మేము అలాంటి పర్మిషన్లు ఏవి ఇవ్వలేదని చెబుతున్నారు**



ప్రజాభూమిప్రతినిధి మూర్తి
సూళ్లూరుపేట టౌన్
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణం వినాయకుడి గుడి సెంటర్లు ఓ ప్రైవేట్ వ్యక్తి స్వార్థానికి ఆధ్యాత్మికమైన గుడి ముందు ప్రాంతం ధ్వంసమైన తీరును చూస్తే సంబంధిత అధికారులు ఎంత ముడుపులు తీసుకున్నారన్నది బట్టబయలవుతుందంటు భక్తులు ఆరోపణలు చేస్తున్నారు. ఆ ప్రైవేట్ వ్యక్తి స్థలంలో నుంచి సూళ్లూరుపేట మున్సిపాలిటీ మురికి నీరు కాలువ గుడి వెనకాల భాగం నుంచి కొన్ని సంవత్సరాలుగా నెర్రి కాలువ కలుస్తూనే ఉంది కానీ నేడు ఆ ప్రైవేట్ వ్యక్తి ఆ కాలువను గుడి ముందర నుంచి ఆర్ అండ్ బి స్థలంలో కాలువ నిర్మించి నెర్రి కాలువలో మురికినీటిని కలిపేస్తున్న చూసి చూడనట్టుగా సంబంధిత అధికారులు వ్యవహరించడం వలు ఆరోపణలకు తావిస్తుంది. అతని స్థలానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని కూడా తన స్థలంలో కలుపుకోవడానికి ఆ వ్యక్తికి వంత పాడుతున్న అధికారులు, ఆ ప్రైవేట్ వ్యక్తి ఆర్ అండ్ బి శాఖలో తన స్థలంలో వర్షం నీరు ఆగు తున్నది దాని తొలగించుకోవడానికి ఆర్ అండ్ బి స్థలంలోకి ఆ నీటిని వదిలేస్తామని ఆర్ అండ్ బి అధికారుల దగ్గర అనుమతులు తీసుకున్నట్లు ఆర్ అండ్ బి అధికారులు తెలియజేస్తున్నారు. కాని నడి ఒడ్డున కాలువ నిర్మిస్తుంటే ఆర్ అండ్ బి అధికారులకు కనపడలేదా అంటున్న స్థానికులు, ఆ కాలవ ద్వారా సూళ్లూరుపేటలోని మున్సిపాలిటీ మురికి నీటిని నేరుగా నెర్రి కాలువలోకి తూము పెట్టి మరి కట్టడాలు సాగిస్తున్న అటు కన్నీటి చూడలేని ఇరిగేషన్ అధికారులు తీరు పలు అనుమానాలు కలిగిస్తున్నాయని పట్టణవాసులు ఆరోపిస్తున్నారు. పేరుకే సూళ్లూరుపేట నియోజకవర్గం ఇక్కడ ఆర్ అండ్ బి కార్యాలయం ఉంది కానీ అక్కడ అధికారులు ఉండరు. ఒక రిటైర్ అయినటువంటి క్లర్కు ఆ ఆఫీసులో ఉంటాడే తప్ప ఎన్నడు అధికారులు ఆర్ అండ్ బి స్థలాలను పట్టించుకున్న పాపాను పోలేదు. ఆ ప్రైవేట్ వ్యక్తికి అనుమతులు ఇచ్చేముందు కనీసం ఏ విషయమై అతను అనుమతి అడిగాడని అధికారులు ఎవరూ కూడా ఆ స్థలానికి వచ్చి చూసిన పాపాన పోలేదు ముడుపులందుకొని అనుమతులు ఇచ్చారన్న గుసగుసలు గట్టిగా వినిపిస్తున్నాయి.ఓ చోటా నాయకుడు అండతో ఆ ప్రైవేట్ వ్యక్తి నేరుగా నెర్రి కాలవలోకి మురికి నీరు పోయేందుకు తూము అమర్చారు అని ఈ విషయమై మున్సిపాలిటీ వారిని వివరణ కోరగా మాకు ఎలాంటి సంబంధం లేదు ఆర్ అండ్ బి ఇరిగేషన్ అధికారులను వివరణ కోరండి అని మున్సిపల్ అధికారి సమాధానం ఇచ్చారు. ఈ విషయమై నెర్రి కాలువ ఏఈని వివరణ కోరగా కాలవలోకి తూములు పెట్టేందుకు మేము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు అని తెలిపిన కాని సదరు అధికారులు కనీసం అక్కడికి వచ్చి చూసిన పాపాన పోలేదు. ఇదే విషయమై ఆర్ అండ్ బి డిఇ వారికి ఫోన్ చేయగా కట్టడాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అతని స్థలములో వర్షం నీటిని బయట పంపేందుకు అతను ఇచ్చిన అర్జీ ప్రకారం అనుమతులు ఇచ్చామని చెప్పడం హాస్యాస్పదం అని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆధ్యాత్మిక ప్రాంతాన్ని కూడా లెక్కచేయకుండా గుడి ముందర మురికి కాలువ తవ్వుతున్న ఏ అధికారి గానీ నాయకులు కానీ స్పందించకపోవడంలో ఆంతరమేమిటో ఆ గుడిలో ఉన్న దైవానికి ఎరుక, ఆ ప్రైవేట్ వ్యక్తికి తోడుగా ఒక చోట నాయకుడు వీరాంగవే ఈ తంతు అంటున్న స్థానికులు మాట్లాడుకుంటున్నారు. రైతే రాజన్న పదానికి అర్థం మార్చేస్తూ రైతే రౌతు అన్న కొత్త పదాన్ని తీసుకువస్తున్న అధికారులు, మొన్నటికి మొన్న నెర్రి కాలువ పై ఆధారపడి ఉన్న చెరువుల ఆయకట్టు రైతులు వారి సొంత నిధులతో నెర్రి కాలువ మున్సిపాలిటీ మురికి నీటితో మురికి మయంగా మారడంతో ఆ మురికి అంతయు జెసిబి సహాయంతో రాబోయే ఖరీఫ్ సీజన్ కు ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా వర్షం నీరు కాలవకుండా సంబంధించిన చెరువులు నిండాలని రైతులందరూ కలిసి నెర్రికాలువను శుభ్రం చేయడం జరిగింది. అన్నదాత ప్రజల ఆకలి తీర్చేందుకు అహర్నిశలు కష్టపడి పంటను పండించాలి అనుకుంటే కంచె చేను మేసింది అన్న సామెతను నిజం చేస్తూ అక్రమార్కులు ఇచ్చే ముడుపులకు ఆశపడి రైతే రాజన్న పదానికి బదులు రైతే రౌతు అన్న కొత్త అర్థాన్ని సంబంధిత అధికారులు తీసుకొని వస్తున్నారు. ఈ విషయమై అధికారులు స్పందించి నెర్రి కాలువకు పెట్టినటువంటి మురికి నీటి తూమును తొలగించాలని రైతులు, పట్టణ ప్రజలు ముఖ్యంగా భక్తులు కోరుచున్నారు.

# స్వమాక్స్ఆధ్వర్యంలో ఘనంగా 72 వ సహకార వారోత్సవాలు..!

ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:



మండల కేంద్రమైనచంద్రగిరి స్వమాక్స్ కార్యాలయం నందు స్వర్ణముఖీ మహిళా పరస్పర సహకార సంఘం లి?(స్వమాక్స్ ) మరియు సబ్ డివిజనల్ సహకారశాఖ, చంద్రగిరి ఆధ్వర్యమున 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు జరిగినవి. ఈ కార్యక్రమము స్వమాక్స్ పాలక వర్గ సభ్యురాలు బి. పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమము నకు ముఖ్య అతిధిగా సబ్ డివిజనల్ అదికారి టి.రవిబాబుపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన సభ్యులను ఉద్దేశించి సహకార వారోత్సవాల



ప్రాముఖ్యతను వివరిస్తూ, సహకార సంఘాలు సభ్యులు ఒకరి కొరకు, అందరి కొరకు ఒక్కరు అనే నినాదముతో పనిచేయాలి అనితెలిపారు. స్వమాక్స్ సంఘం చాలా బాగా అభివృద్ధి చెందుతున్నదని తెలిపినారు. అనంతరం అసిస్టెంట్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్,మరియు సునీల్ దత్ సభ్యుల నుద్దేశించి సభ్యులకు ఆర్థిక కార్యక్రమాలతో బాటు సేవా కార్యక్రమాలు కూడా చేపట్టాలని తెలిపారు. తదుపరి స్వమాక్స్ సీఈఓ ఎస్. విశ్వనాధ్ మాట్లాడుతూ స్వమాక్స్ కార్యక్రమాల గురించి తెలియజేస్తూ సభ్యుల ఆర్థిక, సామాజిక, ఇతర శిక్షణా కార్యక్రమాలు, సభ్యుల పిల్లలు విద్యా కార్యక్రమాలు 10వ తరగతి, మొదటి శ్రేణి ,రెండవ శ్రేణి లో ఉత్తీర్ణులైన బాల బాలికలకు బహుమతులు ఇవ్వడం మరియు వారి విద్యాభివృద్ధికి తోడ్పడం జరుగుతున్నదని తెలియబరచినారు. ఈ కార్యక్రమములో స్వమాక్స్ సభ్యులు మరియు సహకార సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ శ్రీ వల్లి బాషా, సుబ్రమణ్యం, స్వమాక్స్ సిబ్బంది, పి.సుబ్రమణ్యం, యం.రవి, యుగందర్, అంజప్ప, వెంకటేష్ ,విజయ్, తదితరులు పాల్గున్నారు .

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మరియు పచ్చదనాన్ని పెంపొందిద్దాం-ఎంపీడీవో వెంకటరత్నమ్మ



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బియన్ కండ్రిగ మండలంలోని 28 గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రకృతి మనకు ప్రసాదించిన వరాలు అయిన సూర్యకాంతి, నీరు, మట్టి మరియు వనరులను కాపాడుకుంటూ మనం శుభ్రత, పచ్చదనం మరియు స్థిరత్వం కలిగి అవసరమైన పారిశుధ్యం చేపట్టి అనగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ మరియు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ వాటి పైన శిక్షణ ఇస్తూ అలాగే పర్యావరణం కాపాడుటలో ప్రజలను భాగస్వామ్యం చేయడం గురించి వివరించడం జరిగినది. ట్రైనింగ్ లో భాగంగా ప్లాస్టిక్ నివారణకు చెయ్యవలసిన పరిష్కారాలు అలాగే తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం గురించి చెబుతూ వేస్ట్ ఎన్ని రకాలు వాటిని రీసైకిల్ ఎలా చేస్తారు చెప్పడం జరిగినది. ప్లాస్టిక్ ను రోడ్ నిర్మాణంలో పశ్చిమ బెంగాల్ అనుసరిస్తున విధానాలు మరియు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణలో తమిళనాడు ప్రభుత్వం చేపడుతున్న విధానాలు చెప్పి ప్లాస్టిక్ కి ప్రత్యామ్నాయంగా ఉపయోగించాల్సిన వాటి గురించి కూడా తెలియబరచడం జరిగింది. ప్లాస్టిక్ వ్యర్థాల నివారణకు చేపట్టవలసిన సూత్రాలు మరియు పర్యావరణాన్ని పరిరక్షించడం గురించి అనగా చెట్లు నాటడం, వ్యర్థాలను పరిసరాలలో ఉండకుండా చూడటం గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిహొయం.వెంకటరత్నమ్మ, డిప్యూటీ ఎంపిడిఓహొజి.రాజేష్హొ మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్ చిరంజీవి, జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్హొ కార్యక్రమంలో పాల్గొని థీమ్ 5 ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది...

# హిందూ ధర్మప్రచార పరిషత్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మంగళవారం టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించా రు. ఈ సమావేశంలో హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత విస్తృతం చేసేందుకు పలు నిర్ణయాలు తీసుకున్నారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు :** వచ్చే వేసవిలో తెలుగు రాష్ట్రాలలో 8,9,10 తరగతి విద్యార్థులకు "సద్గమయ" అను కార్యక్రమం ద్వారా నైతిక విలువలు, మానవీయ ధర్మాలు, వ్యక్తిత్వ నిర్మాణానికై శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు నిర్ణయం. తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనకు రిజిస్టర్ అయిన 7856 భజన బృందాలు నైపుణ్యాన్ని పరిశీలించి జిల్లాస్థాయిలో భజన ప్రదర్శనలను ఏర్పాటు చేసి వాటిని క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు శ్రీమతి జానకిదేవి, మహేందర్ రెడ్డి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

**స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం :** అంతకుముందు టీటీడీ చైర్మన్ ఆధ్వర్యంలో స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్ కూడా జరిగింది. ఈ సమావేశంలో 236 స్టాఫ్ నర్సులు, 20 పారా మెడికల్ సిబ్బంది, 48 అడ్మినిస్ట్రేటివ్ పోస్టుల భర్తీకి గవర్నింగ్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. డైరెక్ట్ రిక్రూట్మెంట్ పద్ధతిలో ఈ పోస్టులను భర్తీ చేసేందుకు నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, సదాశివరావు, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు ప్రాధాన్యత

- మొదటి మూడు రోజులకు ఆన్ లైన్ లో ఈ-డిప్ ద్వారా టోకెన్లు జారీ
- చివరి ఏడు రోజులు వైకుంఠం-2 ద్వారా వైకుంఠ ద్వారా దర్శనాలు
- టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు

ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకే ప్రాధన్యతనిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. వైకుంఠ ద్వార దర్శన విధి విధానలపై మంగళవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో టీటీడీ చైర్మన్ అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు 10 రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం. ఈ పది రోజులకు గాను 182 గంటల దర్శన సమయంలో దాదాపు 164 గంటల దర్శనం సామాన్య భక్తులకు కేటాయింపు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడంలో భాగంగా మొదటి మూడు రోజులు శ్రీవాణి దర్శనాలను,



రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దు.జనవరి 2వ తేది నుండి 8వ తేది వరకు ఆన్లైన్ ద్వారా రోజువారీ 15వేల (రూ.300)ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు, 1000 శ్రీవాణి టికెట్లను రెగ్యులర్ పద్ధతిలో కేటాయింపు. ఈ పది రోజుల పాటు శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు. ప్రివిలేజ్ దర్శనాలు రద్దు.స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.మొదటి మూడు రోజులకు అన్ని టోకెన్లు కేవలం ఆన్ లైన్ ఈ-డిప్ ద్వారానే కేటాయింపు.రిజిస్ట్రేషన్లలో పారదర్శకత పాటించేందుకు మొదటి మూడు రోజులకుగాను భక్తులు టీటీడీ వెబ్ సైట్, మొబైల్ యాప్, వాట్సాప్ ద్వారా ఈ-డిప్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో రిజిస్ట్రేషన్ కు అవకాశం.నవంబర్ 27 నుండి 1వ తేది వరకు భక్తులు టోకెన్ల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. డిసెంబర్ 2వ తేదిన డిప్ లో ఎంపికైన వారికి దర్శన సమాచారాన్ని పంపడం జరుగుతుంది. జనవరి 6, 7, 8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు చొప్పున స్థానికులు ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్ పద్ధతిలో బుక్ చేసుకునేందుకు అవకాశం. భక్తుల మనోభావాలను దృష్టిలో వుంచుకుని పరకామణి కేసును నిష్పక్షపాతంగా విచారణ చేసి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదించేందుకు బోర్డు నిర్ణయం. ఈ కేసులో ఎంతటి వారున్నా బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేయాలని తీర్మానం. ఈనెల 27వ తేదిన అమరావతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో రెండో ప్రాకారం నిర్మాణానికి భూమిపూజలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారు అని టిటిడి చైర్మన్ తెలిపారు.

# వానకు పట్టు విడిచిన విద్యుత్ స్తంభాలు

## బి.ఎన్. కండ్రిగ మండలంలో కొత్త లైన్ల దెబ్బ, రైతుల్లో ఆందోళన



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి విద్యుత్ వసతులపై ప్రభావం చూపాయి. రైతులకు 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా నిర్మించిన బి.ఎన్ కండ్రిగ 33 కెవి సబ్స్టేషన్ నుండి వెస్ట్ వర్తురు సబ్స్టేషన్ మధ్య ఏర్పాటు చేసిన కొత్త విద్యుత్ లైను వర్షానికి దెబ్బతింది శ్రీకాళహస్తి – తడ ప్రధాన రహదారి కారణి మిట్ట మలుపు వద్ద నూతన విద్యుత్ తీగల స్తంభాల్లో నాలుగు స్తంభాలు బలహీన మట్టి కారణంగా నేలకొరిగి పక్కనే ఉన్న వ్యవసాయ భూములపై కూలిపోయాయి. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణాపాయం జరగకపోయినా రైతుల పంటలకు స్వల్ప నష్టం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు స్థలాన్ని పరిశీలించగా, స్తంభాలు లైన్ల పునర్నిర్మాణం కోసం అత్యవసర పనులు ప్రారంభించినట్లు తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యానికి ఆటంకం కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని అధికారుల తెలిపారు...

# ప్రాణాపాయ స్థితిలో క్యాన్సర్ చికిత్స పాపకి రక్తదానం

## - బిపాజిటివ్ ఎస్డిపి రక్తదానం చేసిన చిరంజీవి సేవ సంఘం మాబాషా బృందం



ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేటరూరల్

ఎవరి గొప్పల కొరకో మరెవ్వరో మెప్పుల కొరకో సేవ చేయరు వారు అను నిత్యం సేవకై పరితపించే సైనికులా మెగా సేవకులు వారు నాయుడుపేట చెందిన పాపకి అత్యవసరంగా నాలుగు యూనిట్ బిపాజిటివ్ ఎస్డిపి రక్తం అవసరమని తెలిసిన వెంటనే స్పందించారు. చిరంజీవి సేవా సంఘం అధ్యక్షులు మాభాష అతను బంధువులు బిపాజిటివ్ రక్తదాతల కోసం సూళ్లూరుపేట చిరంజీవి సేవా సంఘం మా భాషను సంప్రదించగా వెంటనే స్పందించి బిపాజిటివ్ ఎస్డిపి రక్తదాతలను ఏర్పాటు చేయడం వారితోపాటు సూళ్లూరుపేట నుండి వేలూరులోని రాణిపేట క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ కు వెళ్లి చిరంజీవి సేవా సంఘం సభ్యులు మాబాషా, చైతన్య, ప్రవీణ్, శివ, రక్తదానం చేయడం జరిగిందని మాభాష తెలిపారు.ఈ సందర్భంగా చిరంజీవి సేవా సంఘం అధ్యక్షుడు మా భాష మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో సేవా కార్యక్రమాల్లో క్రమం తప్పకుండా చేస్తున్నామన్నారు. ఏ ఒక్కరికి కూడ రక్తం అందకుండా ఎవరు ఇబ్బంది పడకూడదని మావంతు బాధ్యతగా వెళ్లి దానం చేయడం జరుగుతుందని వెల్లడించారు. అలాగే రక్త%శీ% ఉత్పత్తి చేసే వస్తువు కాదు. మానవ శరీరంలో సహజంగా తయారవుతుంది. అందుకే రక్తాన్ని రక్తదానం వల్ల మాత్రమే వేరొకరికి అందివ్వగలము రక్తదానం చేయడం కొద్ది నిమిషాల పని ఇది మరొకరికి జీవితం ప్రసాదిస్తుంది రక్తదానం చేయండి రక్తసంబంధం పెంచుకోండి అని కోరారు ఎంతో శ్రమించి బిపాజిటివ్ రక్త దాతలను తాను పిలవగానే రక్తదానం చేసిన రక్త దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. రక్తదానం మనందరి బాధ్యత రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి అని ఆయన పిలుపునిచ్చారు.

# నాయుడుపేట ఫైల్స్ కు ఉచిత వైద్య శిబిరం

## - శతాయు ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధ్వర్యంలో శిబిరం



ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటరూరల్

నాయుడుపేట పట్టణంలోని ఆంధ్ర బ్యాంక్ వీధిలో గల శతాయు ఆయుర్వేదిక్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఫైల్స్ కు సంబంధించిన వ్యాధులకు నవంబర్ 20 వరల్డ్ ఫైల్స్ డే సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చీఫ్ యానో రెక్టికల్ సర్జన్ డాక్టర్ అనిల్ ముసునూరు ఎమ్మెస్ ( ఆయుర్వేదిక్ ) ఒక ప్రకటనలో తెలియజేశారు. వరల్డ్ ఫైల్స్ డే సందర్భంగా ఈనెల 20 నుండి 30వ తేదీ వరకు తమ హాస్పిటల్ లో ఫైల్స్,ఫిషర్ ఇన్ ఎనో,ఫిష్టులా లకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పై వ్యాధులకు ఓపితో పాటు ఉచిత మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. సర్జరీ లపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఫైల్స్ డే సందర్భంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరంలో సర్జరీలకు మొదటగా రిజిస్టర్ చేయించుకున్న 25 మంది కి మాత్రమే 50 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని తెలియజేశారు. నాయుడుపేట పట్టణంతో పాటు చుట్టుపక్క మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.పూర్తి వివరాలకు 79010 33399 సెల్ నంబర్ కు సంప్రదించాలని తెలియజేశారు.

# స్వమిత్వ ప్రత్యేక గ్రామ సభ నిర్వహణ




ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలములోని కొండూరు పంచాయతీ గ్రామ సచివాలయం నందు మంగళవారంనాడు స్వమిత్వ రీ – సర్వే – ఫేజ్ 2 ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగినది. ఈ స్వమిత్వ గ్రామ సభ సందర్భంగా ఎంపీడీవో ఎం.సాయి ప్రసాద్ మాట్లాడుతూ..కొండూరు గ్రామ సచివాలయం పరిధిలో మొత్తం 181 మంది స్థల యజమానులకు నోటీసులు జారీ చేసి వారితో సంతకాలు తీసుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ స్వమిత్వ కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేదవారికి ఉచితంగా ఇంటి పట్టాలని జారీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. దీని ద్వారా వారి ఇంటికి మరియు వారి స్థలానికి విలువ వస్తుందని దాని ద్వారా బ్యాంకు నుండి రుణాలు పొందువచ్చని తెలిపారు. అనంతరం వాకాడు మండల తెదేపా అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత వాకాడు మండలం కొండూరు సచివాలయం పరిధిలో 181 గాను 181 మందికి అంటే నూరు శాతం స్వమిత్వ రీసర్వేని పూర్తిచేసి వారి స్థలాలకు విలువని చేకూర్చడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు గూడూరు డి.డి.ఓ వాణి రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో ఎం.దేవదానం, పంచాయతీ కార్యదర్శి శివకుమారి మరియు టి.డి.పి వాకాడు మండలాధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

**స్కూల్ లో రిజిస్టర్లు పరిశీలన** : కొండూరు సచివాలయ పరిధిలో ఉన్న మండల ప్రజా పరిషత్ ఎలిమెంటరీ స్కూల్ ని సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలో ఉన్నటువంటి రిజిస్టర్లు పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందుతుందో లేదో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించినటువంటి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అక్కడ ఉండేటటువంటి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు...

# జోనల్ ఏరియా కోఆర్డినేటర్ దీపక్ రెడ్డిని కలిసిన గాలి మురళి నాయుడు



ప్రజాభూమిప్రతినిధి – తొట్టంబేడు

శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, తిరుపతి రేణిగుంట రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దీపక్ రెడ్డిని కలిసి, తాము 21 సంవత్సరాలుగా పార్టీ అధ్యక్షులుగా వైస్ ఎంపీపీగా తమ కుటుంబం నుంచి జెడ్పిటిసిగా అనసూయమ్మ మా గ్రామానికి చెందిన ఎంపీపీ కోవిపోలమ్మ , దివంగత నేత మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి హయాంలో నాలుగు దఫాలుగా మండలంలోని తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీలను మండలానికి అందించిన ఘనత తమ కుటుంబానికి ఉందని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో తప్ప మిగిలిన అన్ని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దంకా మోగించిందని దీపక్ రెడ్డికి వివరించారు. అనంతరం బయోడేటాను ఇవ్వమని కోరగా దీపక్ రెడ్డికి బయోడేటాను అందించి, శాలువాతో సత్కరించగా మీకు తగిన న్యాయం చేస్తామని భరోసా కల్పించారు అని మురళినాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అంకయ్య చౌదరి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి చెన్న రాఘవులు యాదవ్ తదితర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మగ్దూం బాబా గందోత్సవంలో పాల్గొన్న నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

ఈదులగుంటలో ఉన్న మగ్గం బాబా అలీషా దర్గా గందోత్సవం స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు గందోత్సవంలో పాల్గొని కుల మతాలకు అతీతంగా ఘనంగా జరిగింది అదేవిధంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం మేజవానీలతో గంధోత్సవంలో ఘనంగా జరిగింది. అక్కడ స్థానిక ముస్లింలు. అక్కడి సమస్యల గురించి చెప్పడం జరిగింది మసీదులో సమస్యలు దర్గా సమస్యలు చెప్పడం జరిగింది. మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వహక కార్యదర్శి. షాకీర్ అలీ, నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు షఫీ, కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ దొరబాబు, ఎన్నారై టిడిపి సెల్ జహీర్ అహ్మద్, మీర్జావలి, మధుసూదన్ రావు, నయీమ్, నాగూర్ భాష, నాయకులు పాల్గొన్నారు...

# కుష్టు వ్యాధిని అంతం చేద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి మురళీధర్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి – బుచ్చినాయుడుకండ్రిగ

తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిక మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందుహొఈనెల 17వ తారీఖు నుండి 30వ తారీకు వరకు జరుగుతున్న కుష్టు వ్యాధిగ్రస్తుల నిర్ధారణ కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిని మన భారతదేశం నుండి తరిమికొడదాం అనే నినాదంతో ఆరోగ్య సిబ్బంది



ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని శరీరము మొత్తాన్ని క్షుణ్ణముగా పరిశీలించి శరీరంపై స్పర్శ లేని మచ్చలు, ముఖము చెవుల, ఎద, వీపు మీద నొప్పి లేని బుడిపెలు,హొ కనురెప్పలు, కను బొమ్మలు రాలిపోవుట, కాళ్లు, చేతులు తిమ్మిర్లు వచ్చుట, ముక్కు దూలము అణిగిపోవుట, బొటనవేలు, చిటికెన వేలు, మణికట్టు పనిచేయకపోవడం, పాదాలలో చెప్పులు జారిపోవడం, పాదాలు చేతులపై బొబ్బలు రావడం మొదలైన లక్షణాలను గుర్తించి ఎవరికైనా ఉన్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి వైద్యాధికారి గారిచే పరిశీలించి లెప్రసీ నిర్ధారణ అయితే ఆరు నెలలు నుండి సంవత్సరం రోజులపాటు బహులార్ధ చికిత్స విధానం ద్వారా కుష్టు వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు అని తెలిపారు. అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చు అని ఇతరులకు సోకకుండా కాపాడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశులు, ఆరోగ్య సిబ్బంది మండలంలోని పల్లమాల ఉన్నత పాఠశాల యందు పిల్లలకు కుష్టి వ్యాధి పట్ల అవగాహన కల్పించి, స్పర్శ లేని మచ్చలు గురించి వివరించి ప్రతి ఒక్కరూ వారి శరీరాన్ని స్వీయ పరీక్ష చేసుకోవడం ద్వారా శరీరంపై ఈ మచ్చలు ఏవైనా ఉన్నట్లయితే గుర్తించి డాక్టర్ ద్వారా పరిశీలించుకున్నట్లయితే ముందు జాగ్రత్తగా అంగవైకల్యం రాకుండా ఈ వ్యాధికి చికిత్స తీసుకోవచ్చు అని తెలియజేశారు.

# వృత్తిలో క్రమశిక్షణ.. పనిలో సేవాభావం



## పోరుమామిళ్ల సర్కిల్ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు బదిలీ సిఐ స్వగృహం నందు కలిసిన ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు..

ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్గా గత 15 నెలలుగా ప్రజా భద్రత, శాంతిభద్రత పరిరక్షణ, నేర పరిభవం నియంత్రణ, గ్రామీణ ప్రజల్లో చట్టంపై అవగాహన కల్పించడంలో విశేష సేవలు అందించిన పోలీసు అధికారి డి. శ్రీనివాసులు తాజా బదిలీల్లో రైల్వే కోడూరు సి.ఐ గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ చీఫ్ గంగన్న, సెక్రటరీ బి. ఫణి రావులు శ్రీనివాసులు సి.ఐ స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పట్ల ఆయన చూపిన కఠిన వైఖరితో పాటు, ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తూ సమస్యల పరిష్కారంలో మానవీయ విలువలను ప్రదర్శించారు. అధికారంలో క్రమశిక్షణను, సేవలో మనిషితనాన్ని కలిపిన అరుదైన పోలీసు అధికారి. ఇలాంటి సేవాభావం ఉన్న అధికారులు సమాజానికి ఆదర్శప్రాయులు" అని ప్రశంసించారు. అదే సందర్భంలో స్థానిక ప్రజలు కూడా భావోద్వేగంతో మాట్లాడుతూ నేర నియంత్రణ, పెద్ద–చిన్న సమస్య ఏదైనా స్వయంగా స్పందించి పరిష్కారం చూపే నాయకత్వం ఆయనది. ఎప్పటికీ మర్చిపోలేని అధికారిగా గుర్తుండిపోతారు" అని అభినందించారు.చివరిగా, నూతన పదవిలోనూ అదే నీతులు, నిబద్ధతతో సేవ చేయాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# సంధా రాఘవ పుట్టినరోజు సందర్భంగా రెడ్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్..

ప్రజాభూమి ప్రతినిధి,ధర్మవరం :
ప్రముఖ చేనేత వ్యాపార వేత్త, టిడిపి నాయకులు సంధా రాఘవ పుట్టినరోజు సందర్భంగా పట్టణ తెదేపా నాయకులు రెడ్ టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా తెదేపా సీనియర్ నాయకులు నాగూర్ హుస్సేన్,పురుషోత్తం గౌడ్,కొత్తపేట ఆది,చంద్ర,జనార్ధన్,కేసగల్ల శీన,చందు ,జనార్ధన్,ఉరవకొండ విశ్వనాథ్ లు క్రీడాకారులకు విలువైన సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం తెదేపా అనంతరం తెదేప నాయకులు మాట్లా డుతూ... సందా రాఘవ లాంటి గొప్ప మానవతా విలువలు ఉన్న వ్యక్తి అని, అనునిత్యం ప్రజా సేవకై పరితపించే నాయకుడని, ఎంతోమంది ప్రజాప్రజ ఎంతోమంది ప్రజాప్రజ పేద ప్రజల కు ఆర్థిక సాయం చేస్తుండడమే కాకుండా, విద్యార్థులకు సైతం అనేక క్రికెట్ టోర్నమెంట్లు ఏర్పాటు చేసి ఎన్నో టోర్నమెంట్ల కు తనవంతుగా ఆర్థిక సాయం అందిస్తూ.. ముందుకు సాగుతున్న నాయకుడని ఇటువంటి నాయకుడు తమ పార్టీలో ఉండడం పార్టీకి తమకు గర్వకారణమని వారు పేర్కొన్నారు..ఈ కార్యక్రమాన్ని భరత్ స్పోర్ట్స్ (భరత్ కుమార్), అన్నం సాయినాథ్ నిర్వహిస్తున్నారు. మంగళవారం రోజున నిర్వహించిన రెడ్ టెర్మిస్ టోర్నమెంట్ లో 7 మ్యాచ్లు జరిగాయి గురు 11 vs బ్లూ స్టార్ట్స్ మధ్య మొదటి మ్యాచ్ పోతుకుంట బ్లూ స్టార్ట్స్ గెలిచింది, గోవా 11 vs మదనపల్లి మధ్య రెండవ మ్యాచ్ గోవా జట్టు గెలిచింది, యోగా 11 vs యోగా మధ్య 3వ మ్యాచ్ జరిగింది.ఫయాజ్ 11 vs వాసు జట్టు మధ్య జరిగిన 4వ మ్యాచ్లో ఫయాజ్ జట్టు గెలిచింది, గోట్లూరు vs వినాయక 11 మధ్య జరిగినవిజయం సాధించింది 5వ బ్యాచ్లో గోట్లూరు విజయం సాధించింది, 7వ మ్యాచ్లో ఎంజి వారియో విజయం సాధించింది.

# హోటల్లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వాడితే కఠిన చర్యలు

## - పులివెందుల ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ సుధీర్

ప్రజాభూమి, వేంపల్లె
గృహ వినియోగం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే డొమెస్టిక్ వంట గ్యాస్ సిలిండర్లను వాణిజ్య ప్రయోజనాల కోసం హోటళ్లలో, టీ స్టాళ్లలో అక్రమంగా ఉపయోగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని పులివెందుల ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ సుధీర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన రెవెన్యూ ఇన్స్పెక్టర్ లోకేష్, రెవెన్యూ సిబ్బందితో కలిసి స్థానిక పట్టణంలోని మార్కెట్ ప్రాంతం, బస్టాండ్ పరిసరాలు, నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న పలు హోటళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల సందర్భంగా అనేక హోటళ్లలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల స్థానంలో డొమెస్టిక్ సిలిండర్లను ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. చట్ట విరుద్ధంగా వినియోగిస్తున్నందుకు మొత్తం 44 సిలిండర్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత హోటల్ యజమానులపై కేసులు నమోదు చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సుధీర్ మాట్లాడుతూ హోటళ్లలో వాణిజ్యంగా చేసే వంటకాలకు తప్పనిసరిగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. డొమెస్టిక్ సిలిండర్లు గృహ అవసరాల కోసం ప్రభుత్వం సబ్సిడీతో అందించే సదుపాయం, ఈ సదుపాయాన్ని దుర్వినియోగం చేయడం చట్టవిరుద్ధం. అటువంటి హోటళ్లపై కఠిన చర్యలు మాత్రమే కాదు, నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని హెచ్చరించారు. నిరంతర తనిఖీలు, ఆకస్మిక దాడులు కొనసాగుతాయి. ఎవరు చట్టాన్ని ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవు. వ్యాపారులు నిబంధనలు పాటించి కమర్షియల్ సిలిండర్లను మాత్రమే వాడాలని సూచించారు. ఈ దాడులలో వీఆర్వో లు రవికుమార్, యుగంధర్, ఓబయ్య, సుబ్బరాయుడు, బషీర్, వెంకట రమణ, దేవదాసు, మునెయ్య, ఈశ్వరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా

# జాతీయస్థాయి అవార్డు అందుకున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల

## దేశస్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు



ప్రజాభూమినెల్లూరు:
దేశ స్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతృత్వంలో అధికారుల పనితీరుకు జాతీయస్థాయిలో అవార్డు లభించింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని కూడా అవార్డు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. 5502 జల సంరక్షణ పనులు సమర్ధవంతంగా చేపట్టినందుకు జాతీయస్థాయిలో అవార్డునీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయస్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్ధవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్ లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద ఫారం పాండ్లు 856.. ఇంకుడు గుంటలు 3,495... ఊట చెరువులు 112... చెక్ డ్యాములు 166.. డగౌట్ పాండ్లు.. వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు 512... రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 54...రింగ్ ట్రెంచులు 12.. సరిహద్దు కందకాలు 34.. నీటి నిల్వ కందకాలు 14.. చెరువుల పూడికతీత పనులు 247 .. మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు. జల్ సంచయ్ జన్ భగీదారి అంటే ప్రభుత్వ యంత్రాంగం సమష్టిగా పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భవిష్య త్తు తరాల కోసం నీటి భద్రతను కాపాడడానికి నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యంగా జరిగిన ఈ కార్యక్రమాల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, నీటి కొరత నివారణ, ప్రజల్లో నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం జరిగింది.

# పుట్టపర్తిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, నారా లోకేష్, ప్రముఖులు







## సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలకు హాజరు

## పుట్టపర్తిలో నెలకొన్న సందడి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము
శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రం పుట్టపర్తి, ప్రశాంతి నిలయం సందడిగా మారాయి. ఉత్సవాలకు ప్రముఖుల రాకతో పుట్టపర్తిలో సందడి నెలకొంది. దేశ విదేశాల నుంచి వచ్చిన, వస్తున్న భక్తులు, పర్యాటకులతో పుట్టపర్తి కళకళలాడుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుపుట్టపర్తికి చేరుకున్నారు. వీరికి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి అనంతపురం జిల్లాల ప్రజా ప్రతినిధులు, టీడీపీ నాయకులు పుట్టపర్తి ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్



బాబు కు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. స్వాగతం పలికిన వారిలో స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, సవిత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఇతర ఎమ్మెల్యేలు, బిజెపి నాయకులు కేంద్ర నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ సోమగుట్ట విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన నాయకులు, తదితరులు ఉన్నారు.

క్రికెట్ స్టార్ సచిన్ టెండూల్కర్ కు... క్రికెట్ స్టార్ సచిన్ టెండూల్కర్ కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ అధికారులు, సత్యసాయి ట్రస్ట్ సభ్యులుఘన స్వాగతం పలికారు.రాత్రికి పుట్టపర్తిలోనే బస మంగళవారం రాత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బాబు,మంత్రులు, ఎమ్మెల్యేలు పుట్టపర్తిలోనే బస చేశారు. బుధవారం శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ , సవిత, ఇతర మంత్రులు, ఎమ్మెల్యే లు పల్లె సింధూర రెడ్డి (పుట్టపర్తి), మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ సోమగుట్ల విష్ణువర్ధన్ రెడ్డి , ఎంపీ లు పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకట ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, కందికుంట వెంకటప్రసాద్, ఎంఎస్ రాజు, బండారు శ్రావణి, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ , ఎస్పి సతీష్ కుమార్ , ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఉమ్మడి జిల్లాల టిడిపి అధ్యక్షులు అంజినప్ప, వెంకటశివ యాదవ్ , బిజెపి,జనసేన,టీడీపీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఇతర మంత్రులు ,ఎమ్మెల్యేలు, సత్య సాయి ట్రస్ట్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొననున్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంటుకు చంద్రబాబు వెన్నుపోటు

విశాఖ స్టీల్ ప్లాంటుకు చంద్రబాబు వెన్నుపోటు
మరోసారి ఆంధ్రుల ద్రోహిగా సీఎం చంద్రబాబు
విశాఖ స్టీల్ ప్లాంట్కు చంద్రబాబు ఉరి బిగించే కుట్ర
కేంద్రంతో కుమ్మక్కై సంస్థ ప్రైవేటీకరణకు సీఎం స్కెచ్
సీఐఐ సదస్సులో 'వైట్ ఎలిఫెంట్' వ్యాఖ్యల వెనుక అర్థం అదే
ప్రైవేటీకరణకు అనుకూలమని చంద్రబాబు సంకేతాలు
మాజీ మంత్రి విడదల రజిని



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి
సీఎం చంద్రబాబు కేంద్రంతో కుమ్మక్కై విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రైవేటీకరించే కుట్రలకు తెర లేపారని, సీఐఐ సదస్సు తర్వాత ఆయన చేసిన వైట్ ఎలిఫెంట్ వ్యాఖ్యలు అందుకు బలం చేకూర్చే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి విడదల రజిని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్లాంట్ కార్మికులు పని చేయకుండా తిని కూర్చుంటున్నారంటూ, వారి వల్లే ప్లాంట్ నష్టపోయిందని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రైవేటీకరణ ఆలోచన చేస్తున్న కేంద్రానికి ఆయుధం అందించేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు స్టీల్ ప్లాంట్ కార్మికులకు చేసిన వాగ్దానాలకు, ఇప్పుడు చేసిన వ్యాఖ్యలు పూర్తి భిన్నంగా ఉన్నాయన్న విడదల రజిని, పథకం ప్రకారం ప్లాంట్ ప్రైవేటీకరణకు అడుగులు వేస్తున్నారని వివరించారు. ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీ కాకపోయినా గడిచిన ఐదేళ్లు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా వైయస్ జగన్ నిలువరించగలిగారని, కానీ టీడీపీ సపోర్టుతో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ ప్రైవేటీకరణకు వేగంగా అడుగులు పడుతున్నాయని మాజీ మంత్రి ఆక్షేపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్పై సీఎం చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే, సంస్థను ప్రైవేటుపరం చేయడం లేదంటూ ప్రధాని మోదీతో ప్రకటన చేయించాలని విడదల రజిని సవాల్ చేశారు.ప్రెస్మీట్లో మాజీ మంత్రి ఇంకా ఏం మాట్లాడారంటే..:ప్రైవేటీకరణే చంద్రబాబు విజన్ ఫార్ములా: 'విశాఖ ఉక్కు. ఆంధ్రుల హక్కు' అనే నినాదం తో, 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన స్టీల్ ప్లాంట్ను ప్రైవేటీకరిస్తుంటే సీఎం చంద్రబాబు చోద్యం చూడడమే కాకుండా, ఆంధ్రుల మనోభావాలతో ముడిపడిన ఆ సంస్థపై ఆయన చేసిన చౌకబారు విమర్శలు వేలాది కార్మికులను తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ను వైట్ ఎలిఫెంట్తో పోల్చి మాట్లాడ్డం అత్యంత దారుణం. ఆ విధంగా ఆయన ప్లాంట్ కార్మి కుల ఉద్యోగాల పట్ల తనకు బాధ్యత లేదని చెప్పదల్చుకున్నారా?. ఎక్కడైనా, ఏ సీఎం అయినా రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతంపై దృష్టి పెడతారు. కానీ చంద్రబాబు దీనికి భిన్నంగా ఆలోచిస్తుంటాడు. ఆయన ఎప్పుడు ముఖ్యమంత్రయినా ప్రైవేటీకరణ ఫార్ములాతో పాలన సాగిస్తుంటాడు. ప్రభుత్వ రంగ సంస్థ లను అప్పనంగా కార్పొరేట్కి ఇచ్చేయడం ఎలాగా అని ఆలోచించడమే ఆయన పని. ఆయన సీఎం అయిన ప్రతిసారీ కొన్ని ప్రభుత్వరంగ సంస్థలకు మూడినట్టే. ఆయన చెప్పే మాటలకు చేసే పనులకు పొంతనే ఉండదు.

సంపద సృష్టి. అంతా ఒట్టి..: సంపద సృష్టిస్తానని నమ్మించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, విలువైన ప్రభుత్వ భూములను సూట్కేస్ కంపెనీలకు కేటాయించి వారికి సంపద సృష్టించి పెడుతున్నాడు. పేదరిక నిర్మూలన చేస్తానని చెప్పే ఈ మహానుభావుడు ఏకంగా పేదలనే నిర్మూలించే ఆలోచనలతో పని చేస్తున్నాడు. రాష్ట్ర రైతాంగ సమస్యలు, విద్యార్థుల కష్టాలు, ఆస్పత్రుల్లో రోగుల అవస్థల గురించి పట్టించుకునే తీరిక లేని చంద్రబాబు.. ఇప్పుడు ఏ మాత్రం ఆచరణకు సాధ్యం కాని విజన్–2047 అంటూ డ్రామా చేస్తున్నారు.

అప్పుడలా..ఇప్పుడిలా: విశాఖ సీఐఐ సమ్మిట్లో ప్రెస్మీట్లో స్టీల్ ప్లాంట్ గురించి సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే.. తన ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మెల్లిగా విశాఖ స్టీల్ ప్లాంట్ మీద రుద్దడానికి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారనే అనుమానాలు కలుగుతున్నాయి.(అంటూ ఆరోజు ఆయన మాట్లాడిన మాటలతో పాటు, ఎన్నికల ముందు చేసిన వ్యాఖ్యలను కూడా మీడియాకు చూపారు).

ఎన్నికలకు ముందు ఓట్ల కోసం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా అడ్డుకుంటానని, అందుకోసం టీడీపీని గెలిపించాలని ప్రజలను ప్రాథేయపడిన చంద్రబాబు.. వారి ఓట్లతో అధికారంలోకి వచ్చాక విశాఖ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి భారమైపోయిందంటూ వైట్ ఎలిఫెంట్తో పోల్చాడు. ఓట్ల కోసం స్టీల్ ప్లాంట్ కార్మికులపై ప్రేమను ఒలకబోసిన చంద్రబాబు.. అవసరం తీరిపోయాక పని చేయకుండా పడుకుంటున్నారు, వారి వల్లే నష్టం వచ్చిందన్నట్టు మాట్లాడటం చంద్రబాబు ద్వంద్వ వైఖరికి నిదర్శనం. స్టీల్ ప్లాంట్కి ఎలా ఉరేస్తున్నాడని చెప్పడానికి ఈ వీడియో కన్నా వేరే నిదర్శనం అవసరం లేదు.జగన్గారి కృషితోనే ప్రైవేటీకరణ ఆగింది: వైయస్సార్సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా నాటి సీఎం వైయస్ జగన్ అడ్డుకున్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే నిర్ణయానికి వ్యతిరేకమని నేరుగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు కాబట్టే ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రం ముందడుగు వేయలేకపోయింది. సంస్థ పునరుద్ధరణకు తగిన ప్రత్యామ్నాయ మార్గాలన్నింటినీ ఆరోజు ఆయన తన లేఖలో కూలంకషంగా వివరించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా కాపాడుకునేందుకు కేంద్రం తీసుకునే ఏ నిర్ణయాన్నైనా స్వాగతిస్తామని జగన్గారు చెప్పారు.కేవలం లేఖతో సరిపెట్టకుండా, విశాఖలో జరిగిన బహిరంగసభలో కూడా ప్రధాని నరేంద్రమోదీకి అదే విషయాన్ని స్వయంగా విన్నవించారు. రాష్ట్ర ప్రయోజనాలు తమకు ముఖ్యమని ఆ వేదికపై ప్రధానిగారికి స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక.. మళ్లీ మొదలు: రాష్ట్రంలో గత ఏడాది టీడీపీ కూటమి ప్రభుత్వం రావడంతో, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు పడుతున్నాయి. ఆ ప్రక్రియలో భాగంగా, సంస్థను ముక్కలు చేస్తున్నారు. ఇప్పటికే 32 విభాగాలను ప్రైవేటుపరం చేశారు. సంస్థలో కొత్త ఉద్యోగాల భర్తీ లేదు. సంస్థకు భూములిచ్చిన 8 వేల కుటుంబాలు 40 ఏళ్లయినా ఇప్పటికీ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న పరిస్థితి. ప్లాంట్ కార్మికులకు యాజమాన్యం జీతాలు కూడా బకాయిలు పెట్టింది.

కూటమి ప్రభుత్వం వైఖరితో 20 వేల మంది శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలు ప్రత్య క్షంగా నష్టపోతున్నాయి. పరోక్షంగా లక్షలాది మందిపై ఈ ప్రభావం కనిపిస్తోంది.అందుకే ఇకనైనా కూటమి ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోవాలని, విశాఖ స్టీల్ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా అడ్డుకోవాలని మాజీ మంత్రి విడదల రజిని డిమాండ్ చేశారు. ఆ దిశలో తాము చిత్తశుద్ధితో కృషి చేస్తామని, సంస్థ కార్మికులతో కలిసి పోరాడతామని ఆమె వివరించారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY.PrintIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# జర్నలిస్టుల భద్రత సంక్షేమమే జేడీఆర్ఎఫ్ ధ్యేయం

- జేడిఆర్ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఎంపిక
- జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో 50 శాతం రాయితీ కల్పించేందుకు పోరాడుతాం
- జే.డీ.ఆర్.ఎఫ్ రాష్ట్ర నాయకులు మేడా శ్రీనివాస్



ప్రజాభూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

జర్నలిస్టుల భద్రత, సంక్షేమం ధ్యేయంగా జెడిఆర్ఎఫ్ (జర్నలిస్ట్ డెమోక్రసీ రైట్స్ ఫోరం) పని చేస్తుందని జేడిఆర్ఎఫ్ రాష్ట్ర నాయకులు మేడా శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రాజమండ్రి ఆర్యపురంలోని జేడిఆర్ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేడిఆర్ఎఫ్ కు జాతీయస్థాయిలో గుర్తింపు ఉందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం భద్రతే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ మధ్యకాలంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన చేశారు. జర్నలిస్టులపై అక్రమ కేసులకు తావు లేకుండా రక్షణ కల్పించడమే జేడిఆర్ఎఫ్ లక్ష్యమని పేర్కొన్నారు. జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో 50% రాయితీ కల్పించే విధంగా కృషి చేస్తామని అన్నారు అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ప్రభుత్వ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులు వారి కుటుంబాలకు వైద్య బీమా వర్తించే విధంగా జెడిఆర్ఎఫ్ కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జేడిఆర్ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా కమిటీని ఎంపిక చేశారు.

**జెడిఆర్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు**

జేడిఆర్ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా మారంపూడి సోమరాజు (రాజమండ్రి), ఉపాధ్యక్షులుగా గొర్రెల రాజు ( సీతానగరం ), సెక్రటరీగా కూడలి రత్నకిషోర్( రాజమండ్రి ) జాయింట్ సెక్రటరీగా సన మంద్ర లాజర్( సీతానగరం), ట్రెజరర్ గా పిచ్చుక మహేష్, గౌరవ సలహాదారు నిట్ల సాయి రామ్, మీడియా కోఆర్డినేటర్ గా ఎం.వి.ఎస్. రమేష్, కమిటీ సభ్యులుగా సింగంశెట్టి రాఘవేంద్రరావు, అత్తులూరి కిషోర్, బొమ్మన బాల భాస్కర మురళీకృష్ణ, కోడి కిషోర్, చల్లా విజయ బాలానంద, కల్లేపల్లి నాగరాజు, నల్లజర్ల శ్రీనివాసరావు, గునుపూడి సోమశేఖర్, కత్తి శ్రీనివాస్ లను కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు.

## హెల్పింగ్ యూత్ సభ్యులు ఆర్థిక చేయూత



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం దిబ్బలపాలెం చెందిన పంతం సత్యనారాయణ అనే వృద్ధునికి హెల్పింగ్ యూత్ సభ్యులు మంగళవారం ఆర్థిక చేయుత అందించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ యూత్ సభ్యులు మద్దుల స్వరూప్ ఎస్ కే అలీషా మీడియాతో మాట్లాడుతూ పంతం సత్యనారాయణ ఆయన తల్లి చాలా కాలం నుంచి అనారోగ్యానికి గురై చాలా దీన స్థితి లో ఉండడం తెలుసుకుని హెల్పింగ్ యూత్ ద్వారా రైస్ కూరగాయలు పండ్లు 1000 రూపాయల నగదు అందజేయడం జరిగింది అని వారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం పింఛను గాని రేషన్ గాని రావడం లేదని దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి సత్యనారాయణకు ఆర్థిక సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ యూత్ సభ్యులు రామ్ లాల్ ఎస్కే అలీ మద్దుల స్వరూప్ పర్వత శివఎస్కే అలీషా లు పాల్గొన్నారు.

## పరిశుభ్రత సామాన్యుని పాత్ర పారిశుద్ధ్యం అందరి బాధ్యత



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

పరిశుభ్రత సామాన్యుని పాత్ర పారిశుధ్యం అందరిబాధ్యత గ్రామ పంచాయతీలో ప్రతీగ్రామ పంచాయితి నందు సర్పంచులు కార్యదర్శులు ప్రజలను భాగస్వాములను చేసి పరిశుభ్రత పారిశుద్ధ్యం కార్యక్రమాన్ని 17 గ్రామ పంచాయతీల్లో చేపట్టాలని ఒకరోజు శిక్షణా తరగతులను కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉప్పలగుప్తం మండలపరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి డి.కృష్ణ అధ్యక్షతన సర్పంచ్లకు కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. స్వచ్ఛమైన నీరు సూర్య కాంతి మొక్కలు మరియు వనరులు సారవంతమైన మట్టి వంటి వాటిపై దృష్టి పెట్టాలని వాటి ప్రయోజనం పై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ భూపతిరాజు శివరామ కృష్ణ.ఇ ఒ పి అండ్ ఆర్ డి రామకృష్ణ వివిధ గ్రామాల సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## గాయపడిన విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం హై స్కూల్ వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో కాలు ఆపరేషన్ చేయించుకున్న ముగ్గురు బాలికలకు పూర్తిగా నయమయ్యేంత వరకు వైద్య సేవకు అందేలా చర్యలు తీసుకున్నామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు అన్నారు. వైద్యంతో పాటు టీడీపీ నాయకులు కాకర్ల శ్రీనివాస్, కైగాల శ్రీనివాస్ లు బాధిత విద్యార్థినిల ముగ్గురు ఇళ్లకు వెళ్లి ఒక్కరికి 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు సిద్దా దుర్గా ప్రసాద్, నామన పరమేశ్వరరావు, బల్లిపాడు కు చెందిన మద్దుకురి శంకరం, జగదీష్, ఉప్పులూరి రమేష్, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు హాజరయ్యారు. మండల స్థాయి అధికారులు ఎంపీడీఓ వేణుగోపాల రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఏ.ఈ. సూర్జహాన్, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

## పిఠాపురంలో అలా మొదలైంది సినిమా విడుదలకు సిద్ధం

ప్రజా భూమి ప్రతినిధి-పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం శ్రీ ఉమా కుక్కుటేశ్వర దేవస్థానంలో పిఠాపురంలో అలా మొదలైంది అనే సినిమా అని కార్యక్రమలు పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా ఉందాని,దాని కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించమని అన్నారు.సినిమా నిర్మాత ఆకుల సురేష్ పటేల్ మాట్లాడుతూ ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఎంత క్రేజ్ పిఠాపురానికి వచ్చిందో అంత క్రేజ్ మా సినిమాకి వస్తుందని,కుటుంబ సమేతంగా చూడ త్గా సినిమా అని అన్నారు.అనంతరం కథ రచయిత మరియు మరో నిర్మాత మాట్లాడుతూ కుటుంబ కథ బలం గల సినిమాను ప్రజలు బాగా ఆదరిస్తూ అని,అందుకే పిఠాపురం పరిసర ప్రాంతాల్లో సినిమా చిత్రీకర్చము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దర్శకులు మహేశ్చేంద్ర,నిర్మాత ఆకుల సురేష్ పటేల్ మురళి కృష్ణ,జన సేన నాయకులు.డా.బి.ఎన్.రాజ్,శ్రీరామ్,అంజి పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంధాలయంలో అలరించిన దేశభక్తి గేయాల పాటలపోటీలు

ప్రజా భూమి ప్రతినిధి-పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో 58 వ జాతీయ గ్రంథాల వారోత్సవాలు ఐదవ రోజు పిఠాపురం శాఖా గ్రంథాలయంలో దేశభక్తి గేయాలు పాటలు పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలు గా ఆర్. ఆర్.బి. హెచ్. ఆర్ .ప్రభుత్వ జూనియర్ కళాశాల సంస్కృత అధ్యాపకులు పి. రామ చంద్ర రావు మరియు ప్రముఖ సంగీత ఉపాధ్యాయులు డాక్టర్ ఎస్. చక్రవర్తి వ్యవహరించడం జరిగింది. అనంతరం రామచం ద్రరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశం పట్ల, భరత మాత పట్ల భక్తి, విశ్వాసాలు కలిగి ఉండాలని,ప్రతి ఒక్కరూ దేశం మనకి ఏమి ఇచ్చిందని కాకుండా దేశానికి మనం ఏమి ఇస్తున్నామనే ఆలోచనలో ఉండాలని,అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో పుట్టినం దుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలి అని తెలిపారు.

తదుపరి పిఠాపురం పట్టణంలో గల వివిధ పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గేయా లను పాడి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఆర్. వెంకటరాము, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మన ప్రాంతంలో రైతుబజార్లు ఏర్పాటు చేసుకోవాలి

**ఎమ్మెల్యే శ్రీ దేవ వరప్రసాద్**

ప్రజాభూమి ప్రతినిధి-మలికిపురం



మంగళవారం శాసన సభ్యుల క్యాంపు కార్యాలయం నందు రాజోలు నియోజకవర్గంలోని మండల ముఖ్య కేంద్రాలలో రైతు బజార్ ఏర్పాటు చేయాలనే తలంపుతో శాసన సభ్యులు సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ సఖినేటిపల్లి, మల్కిపురం, రాజోలు మండలాలలో రైతుబజార్ ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందని అన్నారు. ఒకప్పుడు కాయగూరలు మన ప్రాంతంలో సమృద్ధిగా దొరికేవి కానీ ముంపు వలన కాయగూరల సాగు పూర్తిగా తగ్గింది. కాయగూరలు, పండ్ల వినియోగం పెరిగింది. డిమాండ్ కు సరిపడా పంట మన ప్రాంతంలో లేదని అన్నారు. శరీరానికి కావలసిన విటమిన్లు, లవణాలు పండ్లు కాయగూరలలో దొరుకుతాయి. మెట్ట ప్రాంతాల నుంచి కాయగూరలు రైతుబజార్ ద్వారా సప్లై చేసినట్లయితే, సరిపడా కాయగూరలు అందుబాటులోకి తీసుకురావచ్చు అని తెలిపారు. సఖినేటిపల్లిలో గోడౌన్, మల్కిపురంలో ఆదివారం సంత, రాజోలులో రైతుబజార్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని తాటిపాక మార్కెట్ కమిటీకి బాధ్యతలు అప్పగించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ అగ్రి మార్కెటింగ్ ట్రేడ్ అధికారి విశాలాక్షి గారు, రాజోలు ఛైర్మన్ కేతా వెంకట లక్ష్మీ గారు, ఎంపీడీఓలు, తహసీల్దార్ లు, సివిల్ సప్లైస్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## కోనసీమలో వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 36 మంది ఎంపిక.

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం




యువతకు ఉపాధి కల్పించడంలో ముందంజలో కోనసీమ జిల్లా ఉందని జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా అందించే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ప్రైవేట్ రంగ సంస్థలతో అనుసంధానాన్ని మరింతగా బలోపేతం చేస్తున్నది. ఈ క్రమంలో ప్రసిద్ధ ఆభరణాల సంస్థ జోయాలూకాస్ జ్యువెలరీ కోసం జిల్లా కలెక్టరేట్ వికాస కార్యాలయంలో మంగళవారం భారీ స్థాయి ఉద్యోగ మేళా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి తెలిపారు. మొత్తం 267 మంది అభ్యర్థులు ఈ జాబ్ మేళాకు హాజరయ్యగా, వారిలో 36 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి యువత అధిక సంఖ్యలో వచ్చి ఇంటర్వ్యూలలో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషదాయకమని ఆమె పేర్కొన్నారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా నిరుద్యోగ యువతకు నైపుణ్యాలు, అవకాశాలు, మార్గదర్శకతను ఒకే వేదికపై అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం చురుకైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మార్గదర్శక శిబిరాలు, ఉద్యోగ మేళాల ద్వారా ఇప్పటికే అనేక మంది యువత ఉపాధి పొందుతున్నట్లు వివరించారు. త్వరలో మరిన్ని ప్రముఖ ప్రైవేట్ సంస్థలను జిల్లాలో జరిగే జాబ్ మేళాలకు ఆహ్వానించనున్నట్లు తెలిపారు.వికాస శాఖ చేసిన కృషిని ఆమె అభినందిస్తూ, నిరుద్యోగ యువత ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్థిరమైన ఉపాధిని సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మాధవి మాట్లాడుతూ, యువత అందించిన అవకాశాలను వినియోగించుకుని ఉన్నత స్థానాలను సాధించాలని కోరారు.

ఒకవేళ ఎవరైనా ఎంపిక కాకపోయినా, వికాస, ఎంప్లాయ్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ వంటి విభాగాల ద్వారా తరచూ నిర్వహించే ఉద్యోగ మేళాలకు హాజరై మంచి ఉద్యోగాలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస పథక సంచాలకులు కె. లచ్చా రావు, జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్, హెచ్ఆర్ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవస్థానంలో అన్నదానం



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో సందర్భంగా సుమారు 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అన్నదాన కార్యక్రమానికి దాతలు నరహరశెట్టి వెంకట సత్య గంగాధరరావు, వెంకట రంగనాయకమ్మ దంపతులు (కానుమోలు) సహకారం అందించినట్లు దేవస్థానం ఈవో పి.తారకేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొని సేవలు అందించారు.

## దాడులు అరాచకాలు అరికట్టాలని ఎమ్మార్వోకి వినతిపత్రం




ప్రజాభూమి ప్రతినిధి-కుకునూరు

దళిత గిరిజన మైనార్టీలపై జరుగుతున్న దాడులు అరాచకాలు అరికట్టాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పిలుపుమేరకు కుకునూరు మండల సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి కొన్ని లక్ష్మయ్య మాట్లాడుతూ మోడీ పాలనలో దళిత గిరిజన మైనార్టీలపై దాడులు ఎక్కువగా పెరిగాయని అన్నారు రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తుందని విమర్శించారు అనంతరం కుక్కునూరు ఎమ్మార్వో రమేష్ బాబుకి సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు నిరసనలో ఏపీ మహిళా సమైక్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకాశ్యామల కూరాకుల బాబురావు ఎస్ శ్రీను దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

**ఎమ్మెల్యే ఆనందరావు**



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజల నుండి ఇంటి స్థలములు, హౌసింగ్ లోన్లు, పింఛన్లు, రోడ్లు, డ్రైన్లు స్మశానవాటికల అభివృద్ధి పనులకు సంబంధించిన 115 వరకు వినతులను ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నందు స్వీకరించిన ప్రతి అర్జీ కి న్యాయం చేస్తానని తెలిపారు.

## సరిపల్లి పంచాయితీలో ఉచిత కంటి వైద్య పరిక్షలు



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

అమలాపురం నియోజక వర్గం ఉప్పలగుప్తం మండలం సరిపల్లి పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ గెద్దం స్వరూప సురేష్ బాబు ఆధ్వర్యంలో నాగసాయి ప్రైమరి ఐ కేర్ అనాతవరం వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం లో డా. యం. యన్. చరిష్మా .డి ఒ ఎ బి ఆప్టం పాల్గొని సోమవారం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో 132మందికి పరీక్షలు చేసి, 8మందికి ఉచితంగా ఆపరేషన్ చెయ్యడానికి ఎంపిక చేసారు. కొందరికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యం.కుమారి,పి. వెంకటేష్, ఇ.సుధాకర్,సి హెచ్ చిట్టిబాబు,ఆశ కార్యకర్త డి. లక్ష్మి కాంతం, జె. ధనుంజ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి లో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డిపిఓ శాంతా కుమారి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని బి శాంతకుమారి మంగళవారం పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించిన అనంతరం సంతృప్తి వ్యక్తం చేశారు.ఆమె మాట్లాడుతూ తడి. పొడి చెత్త సేకరించి సహజ సంపదకు తయారీకి కృషి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్. కార్యదర్శి గణపతి. ఆర్ జ్యోతి కొలిశెట్టి జయప్రకాష్ కే సూర్య భాస్కరరావు దొరబాబు.సతీష్ శివ. అమిర్ పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ విరమించుకోవాలి

**ప్రజాభూమి ప్రతినిధి – జంగారెడ్డిగూడెం**

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జంగారెడ్డిగూడెం 25 వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి చిన్నా ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మచిలీపట్నం పరిశీలకులు జెట్టి గురునాధ రావు ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి ముప్పిడి శ్రీను వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు పట్టణ అధ్యక్షులు కర్పూరం గవరయ్య గుప్తా కౌన్సిలర్లు చిటికెల అచ్యుతరామయ్య ఎల్విఆర్ నేకూరి కిషోర్ ఉగ్గం దుర్గాప్రసాద్ కనుమూరి లావణ్య అనుబంధ విభాగ అధ్యక్షులు తాడేపల్లి ఉమాదేవి పటాన్ పర్వేజ్ జీడిగంటి రామారావు వైసిపి నాయకులు అడపాల రాంబాబు మహమ్మద్ కబీర్ చిప్పాడ వెంకన్న కంచర్ల విష్ణు గెద్దాడ శ్రీను షేక్ అమీర్ పెసర గంటి త్రిమూర్తులు కిరణ్ జహీర్ కందుకూరి నాగు ఎండి జాబిర్ సుభాని బెజవాడ సుబ్బారావు రామ్ శెట్టి కిషోర్ రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మచిలీపట్నం పరిశీలకులు జెట్టి గురునాధరావు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు పేదవాడికి ఉపయోగపడాలని జగన్ మోహన్ రెడ్డి ఆలోచన చేస్తే కూటమి ప్రభుత్వం పిపిపి విధానాన్ని తీసుకొచ్చి పేదవాడికి వైద్యం అందకుండా చేయాలని ముఖ్య ఉద్దేశంతో



చూస్తుందని ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రజల దగ్గర నుండి సంతకాల సేకరణ కార్యక్రమం ద్వారా గవర్నర్ కి అందజేసి ప్రైవేటీకరణ ఆలోచనలు ప్రభుత్వం గర్వించుకోవాలని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సహకరించాలని తెలియజేశారు

## ఘనంగా శివ సహస్రనామ పూజలు భక్తులు



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు మంగళవారం సప్త ప్రదక్షణంలో ఏడు మారేడు దళములతో ఏడు వారములు ప్రదక్షణలు చేసి నా భక్తులు 16 టిక్కెట్లు గాను 16 జంటలు విగ్నేశ్వర స్వామి పూజ శివ సహస్రనామ పూజలు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకొని ఉన్నారు అభిషేక పండిట్ బమ్మిడిపాటి వెంకన్న మద్దూరు సూరిబాబు ప్రధాన అర్చకులు కిష్టప్ప భక్తులచే పూజలు జరిపించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు సూపర్నెంట్ వాసు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెదపాడు లో గ్రంధాలయ వారోత్సవాలు



**ప్రజాభూమిప్రతినిధి – పెదపాడు**

పెదపాడు శాఖా గ్రంధాలయం నందు 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ మీద "క్విజ్ పోటీలు" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు సెంట్ అగస్టీన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, పెదపాడు జడ్ . పి. హెచ్ స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులుగా సెంట్ అగస్టీన్ ఇంగ్లీష్ మీడియం హెచ్.ఎం జెస్సింత సూల్వ, కే. జోషిలా,సిహెచ్. శిరీష, బి.మోహన్ కుమార్ మరియు పెదపాడు జడ్ . పి. హెచ్ స్కూల్ సోషల్ మాస్టర్ బి. నాగరాజు, సైన్స్ టీచర్ జె. కనకమహాలక్ష్మి పాల్గొన్నారు. విజేతలకు 20వ తేదీ గురువారం శాఖా గ్రంధాలయం నందు ఉదయం 10:30 నిమిషాలకు బహుమతులు ప్రముఖులచే అందుచేయడం జరుగుతుందని గ్రంధాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు తెలిపారు.

## గిరిజన హక్కుల పరిరక్షణకు, గిరిజన సంక్షేమానికి పాటుపడాలి

- కొవ్వాసి జగదీశ్వరి, ఏపి శాప్ అథారిటీ డైరెక్టర్
- ఎస్టీ కమిషన్ చైర్మన్,సభ్యులు ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న శాప్ డైరెక్టర్..



**ప్రజాభూమి ప్రతినిధి – పోలవరం**

గిరిజన హక్కుల పరిరక్షణకు, గిరిజనుల సంక్షేమానికి ఎస్టీ కమిషన్ పాటుపడాలని షాప్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు ఎస్టీ కమిషన్ సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి పాల్గొన్నారు. కళాక్షేత్రనికి చేరుకున్న కొవ్వాసు జగదీశ్వర్ కి నిర్వాహకులు పూల బొకే అందించి ఘన స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి , ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, కాకి లక్ష్మి లను కొవ్వాసు జగదీశ్వరి సాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు, గిరిజనుల సామాజిక, సంక్షేమానికి కృషి చేయాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్టీ కమిషన్ చైర్మన్ ను శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కోరారు.

## ధాన్యం అమ్మిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు : ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్

**ప్రజా భూమి ప్రతినిధి – పోలవరం**

మండలంలో స్థానిక 1 రైతు సేవా కేంద్రంలో 2025 సీజన్ కు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ వరి క్వింటాకు మద్దతు ధర కామన్ 2369 రూపాయలు, గ్రేడ్ ఏ రకం 2389 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, రైతులు దళారులను నమ్మకుండా రైతు సేవా కేంద్రంలో కొనుగోలు కేంద్రాలలో వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం నాణ్యమైన గోను సంచులను రైతులకు ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, కావలసిన రైతులు వినియోగించుకోవాలని కోరారు. రైతులు ధాన్యం అమ్మిన 24 గంటల్లోనె రైతులకు వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేయడం జరుగుతుందని అన్నారు.తేమ శాతం 17 శాతం లోపు ఉండే విధంగా ధాన్యం ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది రైతులకు గోనుసంచుల సరఫరా, తేమ శాతం, ఎగుమతి, దిగుమతి తదితర సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు



ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సిబ్బంది అందుబాటులో ఉండాలని, రైతులకు ఉచితంగా రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సొసైటీ సిబ్బందికి తెలియజేయజేశారు. రైతులకు ఏదైనా సమస్య ఉన్న ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ లేదా కంట్రోల్ రూమ్ కి ఫోన్ చేసి వారి సమస్యను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావుపేట సొసైటీ ప్రెసిడెంట్ కొణతాల ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి కె.రాంబాబు, జనసేన మండల కన్వీనర్ గుణపర్తి చిన్ని, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, సొసైటీ డైరెక్టర్లు ఎదురేసి వెంకట్రావు, మిరియాల చంటి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్షీర రామలింగేశ్వర స్వామి ఆదాయం రూ.7.68లక్షలు

**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్నశ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము సోమవారం రోజు శ్రీ స్వామివారికి పూజా టికెట్స్ వగైరాలు పై వచ్చిన ఆదాయం వివంములు 7,26, 904 రూపాయలు అమ్మకము లడ్డు ద్వారా వచ్చిన ఆదాయం వివరం 41,550 రూపాయలు మొత్తము వెరసి రూ.7,68,554 లు తెలియజేయడమైన దని కార్యనిర్వాహన అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు తెలిపారు.

## అయ్యప్ప స్వామి బిక్ష కార్యక్రమంలో పాల్గొనడం మా అదృష్టం



**ప్రజాభూమి ప్రతినిధి – కామవరపుకోట**

అయ్యప్ప స్వామి బిక్ష కార్యక్రమంలో పాల్గొనడం మేము అందరం చేసుకున్న పుణ్యఫలం. జీలకర్రగూడెం చిన బాబు, మండల పరిషత్ కార్యాలయం అధికారి ణి సత్య వేణి, అల్లం చర్ల వాస్తవ్యులు ఎర్ర శెట్టి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్ది పోటి నాగేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షుడు ఎల్ ఎస్ ఎన్ రాజు, అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు, నందూరి ప్రభాకర్, కానూరి సతీష్, వీరం రెడ్డి వాసు బాబు, బూరగాన శ్రీనివాస్, మారం నాగేశ్వరరావు, మారం కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలపై దాడులకు నిరసనగా సిపిఐ ర్యాలీ





**ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయగూడెం**

దేశంలో జరుగుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పై దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బుట్టాయిగూడెం మండల సమితి ఆధ్వర్యంలో జాతీయ పార్టీ పిలుపులో భాగంగా మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చోడెం దుర్గ, సహాయ కార్యదర్శి బేతికిషోర్ లు మాట్లాడుతూ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పై దాడులు విచ్చలవిడిగా జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ దాడులను అడ్డుకోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వద్ద పటిష్టమైన ప్రణాళికలు లేకపోవడమే కారణమని విమర్శించారు. ఎన్నికల్లో చెప్పే మాటలు ఒకతీరుగా,గెలిచిన తర్వాత జరిగేది మరొక తీరుగా ఉంటుందని మండిపడ్డారు. భారతదేశంలో రాజ్యాంగం అందరికీ సమానమేనని ఇలాగే కొనసాగితే ఈ ప్రభుత్వాలు కుప్పకూలిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీలు లేకుండా ఏ ప్రభుత్వాలు ఏర్పడ వని వీళ్ళని మర్చిపోతే మనుగడ ఉండదని అన్నారు. అనంతరం మండల తహసిల్దార్ చలపతిరావుకు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య నాయకులు కురసం రవీంద్ర, చోడెం వెంకటేశ్వరరావు, తెల్లం మునేశ్వరరావు, మహిళా సమైక్య నాయకులు చూడెం రమణ, బుద్దుల ముత్యాలమ్మ, అన్నమ్మ, పార్టీ కార్యకర్తలు రాజు, రాజేష్, సంసోను, తదితరులు పాల్గొన్నారు

## బస్సు ప్రమాదంలో మృతి వారి కోసం దువా

**ప్రజాభూమి ప్రతినిధి – జంగారెడ్డిగూడెం**

మంగళగిరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు జనాబ్ ఎం ఏష రీఫ్ రాష్ట్ర మంత్రివర్యులు జనాబ్ ఎం ఎన్ డి ఫరూఖ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ జనాబ్ అబ్దుల్ అజీజ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ జనాబ్ హాసన్ బాషా గార్లతో కలిసి సౌదీ అరేబియాలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మ శాంతించాలని వారికి స్వర్గ ప్రాప్తి కలగాలని కోరుతూ ప్రార్థన(దువా) చేయటమైనది



## రామదండు ఆధ్వర్యంలో 4000 దీపాలతో దీపోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు**



దెందులూరు గ్రామంలో రామదండు ఆధ్వర్యంలో కార్తీక మాసం పురస్కరించుకుని సుమారు 4000 దీపాలతో శివలింగాకారము, ఓంకారం, స్వస్తిక్, నక్షత్ర ఆకారాల్లో దీపాలతో దీపోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కళాశాల కరస్పాండెంట్ మోటపర్తి రాజా ద్వారకాతిరుమల వాస్తవ్యులు ఇమ్మడి రత్నాజీ కుటుంబ సభ్యులు వినాయకుడు, శివపార్వతులకు పూజ చేసి దీపాలు వెలిగించడానికి శుభ పరిణామం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు పాల్గొని దీపాలు వెలిగించి కార్తీక మాసంలో దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం ఆచార్యులు వారు భక్తులందరికీ తీర్థ ప్రసాదములు ఇవ్వడం జరిగింది. ఈ విధమైన కార్యక్రమాలతో గ్రామం ఎప్పుడు పాడిపంటలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆలోచనతో హిందూ ధర్మానికి అనుగుణంగా ఉండే కార్యక్రమాలు రామదండు ఏర్పాటు చేస్తుందని తెలియజేశారు.

## గంగేశ్వరాలయంలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**ప్రజాభూమి ప్రతినిధి – కామవరపుకోట**

ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో శ్రీ గంగా పార్వతీ సమేత గాంగేశ్వర స్వామి దేవాలయం నందు మాస మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో ఆ మహాశివుడికి లక్ష బిల్వ అర్చన ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. పార్వతీ పరమేశ్వరులకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పార్వతీ పరమేశ్వరులకు ఆలయ పూజారులచే కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంత రం శివాలయం ఆలయ ప్రాంగణంలో గ్రామంలోని భక్తులు మహిళలు అందరూ కూడా



ఆలయ ప్రాంగణ ఆవరణలో ముగ్గులతో ఆ మహా శివుని చిత్రాలు వేసి దీపాలతో అలంకరించి చిత్ర విచిత్ర మహా శివుని ప్రతిబింబాలను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసి కోటి దీపాలతో దీపాలంకరణలు చేశారు. . ఆలయ ప్రాంగణం చుట్టూ దీపాలంకరణ ఎంతో కనువిందుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఎంతోమంది భక్తులు ఈరోజు ఆ పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని వారి కళ్యాణం చూసి స్వామి వారి అక్షింతలు తో పాటు తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులందరూ వందలాదిగా తరలించారు. ఆలయ కమిటీ వారు ఎంతో భక్తి శ్రద్ధతో ఆలయం ఆలయ ప్రాంగణం అంతా విద్యుత్ దీపాలంకరణలతో కూడా అలంకరించడం జరిగింది. వచ్చిన భక్తులకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని భక్తులందరికీ కనుల విందుగా కనిపించేలాగా మండపం ఏర్పాటు చేసి మండపంపై కళ్యాణం నిర్వహింప చేశారు.

## త్రిశక్తి పీఠంలో ఘనంగా కార్తీక దీపోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయగూడెం**

స్థానిక త్రిశక్తి పీఠంలో కార్తీక దీపోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక మాసం ఆఖరి మంగళవారం సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై శివలింగం ఆకారంలో దీపాలను అమర్చి దీపోత్సవం జరిపించారు. దీపాల వెలుతురులో ఆలయం ప్రత్యేక శోభను సంతరించుకుంది. ఆలయ అర్చకుడు ఉడతా ఉమామహేశ్వరరావు ఆలయంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిగాయి. శివ నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమ్రోగిపోయాయి. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ, ప్రసాద వితరణ జరిపించారు.



## కుల,మత రహితంగా కార్తీక వనమహోత్సవాలు జరుపుకోవాలి



**ప్రజాభూమి, బుట్టాయగూడెం**

కార్తీక వనమహోత్సవాలను కుల మత రహితంగా, సామాజిక వేడుకగా అందరూ కలిసి జరుపుకోవాలని కనకదుర్గమ్మ ఆలయ అనువంశిక ధర్మకర్త భౌమరాజు ధనుంజయరాజు అన్నారు. కార్తీక మాసం సందర్భంగా రెడ్డిగణపవరం చెరువు గట్టు మీద ఉన్న శ్రీ కట్టమహలక్ష్మమ్మ గుడి వద్ద మంగళవారం కుల మత రహిత వనభోజనాలు ఏర్పాటు చేశారు. మహిళా భక్తులు ఉసిరి మొక్క వద్ద పూజలు చేసి లలిత పారాయణం చేశారు. పురోహితులు పవిత్ర కార్తీక మాసంలో చేయవలసిన పూజలు, వ్రతాలు, పుణ్యకార్యాలు గురించి వివరించారు. ప్రకృతి పరిరక్షణకు వనమహోత్సవాల పేరిట మొక్కలు నాటడం, మొక్కలను సంరక్షించడం చేయాలని అన్నారు. చిన్నారుల, యువత ఆటపాటలు, మహిళల వ్రతాలు, స్తోత్ర పఠనం, ఆధ్యాత్మిక గీతాలాపనలతో వనమహోత్సవం ఆధ్యాయంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 15
బుధవారం 19, నవంబర్ 2025

# రాహుల్ గాంధీ 'ఓటు చోర్' ప్రచారం అట్టర్ ఫ్లాప్



- అసలు మన ఎన్నికల విధానం గురించి ఆయనకు తెలుసా
- బూత్ లెవెల్లో కాంగ్రెస్ కి ఏజంట్లు లేరా?
- స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టించడానికి కేంద్రం చర్యలు
- ప్రయివేటు పరం చేస్తారంటూ వైసిపి, వామపక్షాల తప్పుడు ప్రచారం
- విశాఖలో ఇన్వెస్ట్ మెంట్ సదస్సు గ్రాండ్ సక్సెస్
- బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోమ వీర్రాజు వ్యాఖ్యలు

**ప్రజా భూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం**

ఈదేశాన్ని 50ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ పార్టీకి ముఖ్య నాయకుడైన రాహుల్ గాంధీ చేసిన 'ఓటు చోర్' ప్రచారం బీహార్ ఎన్నికల్లో అట్టర్ ఫ్లాప్ అయిందని –బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యానించారు. అసలు మన ఎన్నికల విధానంపై రాహుల్ గాంధీకి అవగాహన ఉందా అని ఆయన ప్రశ్నించారు. స్థానిక క్వారీ ఏరియా లోని జిల్లా బిజెపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు పొందిన ప్రతి పార్టీకి బూత్ స్థాయిలో ఏజెంట్లు ఉంటారని, అలాగే ఎన్నికల కమిషన్ తరపున బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్ఓ) ఉంటారని, ఏడాదికి రెండు సార్లు ఓటర్ల నమోదు సందర్భంగా చేసిన చేర్పులతో ఓటరు జాబితాలు ప్రకటించి, అభ్యంతరాలు స్వీకరిస్తారని సోము వీర్రాజు గుర్తుచేసారు. ఇంత పగడ్బందీగా ఎన్నికల వ్యవస్థ ఉన్నపుడు ఓటు చోర్ కి అవకాశం ఎక్కడ ఉంటుందని సోము వీర్రాజు ప్రశ్నించారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీకి బూత్ స్థాయిలో ఏజెంట్లు కూడా లేరా అని ఆయన వాపోయారు. భారత్‌లో ఎన్నికల నియమావళి, నిబంధనలు తెలియకుండా, అమెరికాలో ఉంటున్నవాళ్ళు చేసే విమర్శలను ఆసరాగా చేసుకుని రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడ్డం శోచనీయమని ఆయన పేర్కొన్నారు. బీహార్‌లో నితీష్ కుమార్ 10వసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారని ప్రస్తావిస్తూ, ఆయన పాలన మెచ్చి ప్రజలు పట్టం కట్టారని సోము వీర్రాజు అన్నారు. రాహుల్ గాంధీ చేసిన ఓటు చోర్ తప్పుడు ప్రచారాన్ని బీహార్ ప్రజలు ఎక్కడా పట్టించుకోలేదన్నారు. ఎక్కడా ఒక చిన్న ఫిర్యాదు కూడా లేకుండా బీహార్‌లో రెండుదశల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరగడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. విశాఖ స్టీలు ప్లాంట్ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటలను తాను పూర్తిగా సమర్ధిష్తున్నట్లు సోము వీర్రాజు చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటుపరం చేసేస్తారని వామపక్షాలు, వైసిపి వాళ్ళు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. స్టీల్ ప్లాంట్ ని లాభాల బాటలోకి తీసుకు రావడానికి కేంద్రం కృషి చేస్తోందని, ఇందులో భాగంగా రూ 15వేల కోట్లు సాయం అందించిందన్నారు. ఇప్పటికె మన రాష్ట్రంలో పంచదార మిల్లులు, స్పిన్నింగ్ మిల్లులు మూతపడ్డాయని ఆయన పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కి ఇబ్బంది లేకుండా కేంద్రం ప్రయత్నాలు చేస్తుంటే వైసిపి, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఇదే అంశంపై శాసన మండలిలో కూడా బొత్స సత్యనారాయణను అడిగానని ఆయన గుర్తుచేసారు. చైనాలో రోజుకి 12నుంచి 14గంటలు కష్టపడి పనిచేస్తారని ఆయన అన్నారు. చైనా బాగుండాలని, మనదేశం నాశనం కావాలనే రీతిలో మనదేశంలో కమ్యూనిస్టులు వ్యవహరిస్తుంటారని సోము వీర్రాజు ఎద్దేవా చేసారు. విశాఖలో ఇన్వెస్ట్ మెంట్ సదస్సు గ్రాండ్ సక్సెస్ అయిందని సోము వీర్రాజు అన్నారు. రాజమండ్రికి కూడా 100కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై రాష్ట్రంలో ప్రత్యేక దృష్టి పెడుతున్నారని, ఎందుకంటే, మనదేశంలో తయారైన సోలార్ పవర్‌ని భూటాన్, బంగ్లాదేశ్ లకు విక్రయిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వం కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సబ్సిడీ ఇస్తోందన్నారు. అలాగే పచ్చగడ్డితో సీఎన్జీ తయారు చేస్తు న్నారని ఆయన చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ వలన సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రా మిక ప్రగతి, ఉద్యోగాల కల్పన వంటి విష యంలో మన రాష్ట్రం అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటోందని సోము వీర్రాజు అన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు పిక్కి నాగేం ద్ర, రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, లక్ష్మీ ప్రసన్న, రేలంగి శ్రీదేవి, అడబాల రామకృష్ణ, రొంగలి గోపి, ఉన్నికృష్ణన్, మద్దిపాటి రజని, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మానసిక వికాసానికి లలిత కళలు

**శాఖ గ్రంథాలయ అధికారి మడివి భీమరాజు**



ప్రజాభూమి – బుట్టాయగూడెం

మానసిక వికాసానికి లలిత కళలు దోహదపడతాయని స్థానిక శాఖా గ్రంథాలయాధికారి మడివి భీమరాజు అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి భీమరాజు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు చిత్రలేఖనం, సంగీతం, నాట్యం తదితర లలిత కళలపై కూడా దృష్టి సారించాలని అన్నారు. లలిత కళల ద్వారా మానసిక వికాసం కలిగి విద్యలో ప్రతిభా పాటవాలు మెరుగవుతాయని చెప్పారు. వ్యక్తికి సామాజిక హోదా కలిగించడానికి లలిత కళలు దోహదపడతాయని అన్నారు. పుస్తక పఠనం వ్యక్తి జ్ఞాన సముపార్జనకు సహకరిస్తుందని, పుస్తక పఠనం దృఢమైన మానసిక స్థితిని కూడా కలిగిస్తుందని తెలిపారు. యువత ఆధునిక సాంకేతికతకు అలవాటు పడి, పుస్తక పఠనంపై ఆసక్తి కోల్పోతున్నారని అన్నారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పాటల పోటీలలో గ్రామంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయవద్దు



ప్రజా భూమి – యు.కొత్తపల్లి

మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయవద్దని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిఠాపురం నియోజవర్గం ఇంచార్జ్ వంగా గీత ఆదేశాల మేరకు మంగళవారం వాక తిప్ప గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ రద్దు చేసే వరకు గ్రామస్థాయి నుండి పోరాటం సాగిస్తామని అన్నారు. వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ మహిళలను చైతన్యపరిచి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జ్యోతుల వాణి అలపు సుధారాణి, లక్ష్మీకాంతం, బత్తిన రాణి మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు రావు చిన్నారావు, జ్యోతుల బాబులు, గోపు హరిబాబు, తదితరులు పాల్గొన్నారు

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ శిక్షణా కార్యక్రమం

**ప్రజా భూమి ప్రతినిధి – కొత్తపేట**



ఆత్రేయపురం – మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో "క్లీన్ అండ్ గ్రీన్" పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిడిఓ బికెఎస్ఎస్. వెంకటరామన్ మాట్లాడుతూ, సూర్యకాంతి, గాలి, నీరు, మట్టి, ఖనిజాలు, అడవులు, మొక్కలు, వన్యప్రాణులు వంటి సహజ వనరులను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిశుభ్రంగా, పచ్చగా ఉంచడం ద్వారా స్వచ్ఛమైన గాలి, కాలుష్యరహిత వాతావరణం, ఆరోగ్యకరమైన జీవన విధానం, సహజ వనరుల స్థిరమైన వినియోగం, గ్రామీణ అభివృద్ధికి దోహదపడే ఉపాధి అవకాశాలు, అందుబాటులోకి వస్తాయని వివరించారు. "గ్రీన్ అంటే కేవలం పచ్చదనం కాదని, నదులు, సముద్రాలు, అడవులు, భూమి వంటి సహజ వనరులను సంరక్షిస్తూ దశాబ్దాల పాటు నిలబెట్టే స్థిరమైన అభివృద్ధి మార్గం" అని ఎంపిడిఓ తెలిపారు. పరిశుభ్రత ఉద్యమాలు, చెట్లనాటడం, వ్యర్థాల నిర్వహణ, గ్రామ సంస్కరణకు సంబంధించిన పథకాల అమలులో ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ పి.వి.ఆర్.కె. రాజు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో ఘనంగా యూనిటీ మార్చ్

**జెండా ఊపి వాక్ ఫర్ యూనిటీ ప్రారంభించిన మంత్రి తండ్రి సత్యం**

**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**




యువతలో ఐక్యత భావం, దేశ సమైక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో రామచంద్రపురంలో ఐక్యత మార్చ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం, జెనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్ర శేఖర్, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా, బీజేపీ అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ కర్రి చిట్టి బాబు, మోడరన్ విద్యాసంస్థల అధినేత జి వి రావులు, పెద్ద ఎత్తున కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక మోడరన్ విద్యాసంస్థల నుంచి ప్రారంభించిన యూనిటీ మార్చ్ మెయిన్ రోడ్డు మీదుగా సాగింది. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వాసంశెట్టి సత్యం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్‌ను దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. దేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని ఐక్యతా భావం, దేశ సమైక్యతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. తొలుత సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాన్ని పూల మాలలతో అలంకరించి, నివాళులు అర్పించారు. ఉక్కు మనిషిగా ప్రసిద్ధి పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి అమూల్య మైన సేవలు అందించారని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని నేటి యువ త ఆదర్శంగా తీసుకోవాలన్నారు కార్యక్రమం లో మోడరన్ విద్యా సంస్థలు అధినేత జి వి రావు, రామచంద్రపురం రూరల్ టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, దిగుమర్తి వీరబాబు, కొట్టివాడ హరిబాబు, అడబాల సత్యనారాయణ, సలాది శేఖర్, గాదాల కళ్యాణ్, సర్పంచ్ నాగిరెడ్డి సతీష్, రాఘవేంద్రరావు, ఆకేటి శ్రీకృష్ణ, బుల్లబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వంలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ నిధులు : ఎంపీ హరీష్ బాలయోగి

**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**



ఎన్డీయే ప్రభుత్వం రైతులకు బాసటగా నిలుస్తుందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 3,174 కోట్ల రూపాయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బుధవారం విడుదల చేస్తుందని చెప్పారు. దీంతో 96.85 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. రైతులకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అర్హులందరికీ అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేస్తారని ఎంపీ హరీష్ బాలయోగి తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్

**మంత్రి వాసంశెట్టి సుభాష్**



**ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం**

ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్ లో పలు గ్రామాలకు చెందిన వారు పాల్గొని మంత్రి సుభాష్ కు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతీ అర్జీను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాను అందుబాటులో లేని సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ దడాల నాగార్జున, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# థ్యాంక్యూ సీఎం సర్ : మంత్రి కందుల దుర్గేష్



- కేబినెట్ లో మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి మేరకు ఎర్రకాలువ గట్ల పటిష్టతకు ప్రభుత్వం చర్యలు
- రూ. 1.8 కోట్ల ఎఫ్ డీఆర్ నిధులతో ఎర్రకాలువ ముంపు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

ప్రజా భూమి ప్రతినిధి – నిడదవోలు

ప్రతీ ఏటా ఎర్రకాలువకు వస్తున్న వరద నీరు కారణంగా కాలువ గట్లు కోతకు గురవుతున్న నేపథ్యంలో వాటి పటిష్టత కోసం మంత్రి కందుల దుర్గేష్ చేపట్టిన చర్యలు సఫలీకృతమయ్యాయి. కేబినెట్ లో మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తి మేరకు ఎర్రకాలువ గట్ల పటిష్టతకు కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. రూ. 1.8 కోట్ల ఎఫ్ డీఆర్ (ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్) నిధులతో ఎర్రకాలువ మరమ్మతులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా కేబినెట్ కు విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి కందుల దుర్గేష్ నియోజకవర్గ రైతాంగం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో నిడదవోలు మండలం సింగవరం వద్ద ఎర్రకాలువపై 2 షటర్లు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు ప్రారంభించారు. ఇప్పటికే సర్వే చేసి కొలతలు సేకరించారు. షెటర్ల ఏర్పాటు ద్వారా భారీ వర్షాలు, వరదల వల్ల ముంపుకు గురవుతున్న దాదాపు 5000 ఎకరాలకు ఇక ఎలాంటి ధోకా లేదు. నిడదవోలు మండలంలోని సింగవరం, కంసాలిపాలెంలో బ్రీచ్ క్లోజింగ్, గేట్లు ఏర్పాటు చేయడం వల్ల పంట పొలాల్లోకి నీరు వెళ్లకుండా ఉంటుంది. ఎక్కడెక్కడ గండ్లు పడ్డాయో వాటిని కూడా పూడ్చి వేయడం వల్ల వచ్చే సీజన్ నుండి ముంపు సమస్యపరిష్కారం అవుతుంది. 2024 ఆగస్టు, సెప్టెంబర్‌లో వరదల కారణంగా సంభవించిన నష్టాలకు13 నియోజకవర్గాల్లో రూ.5714.58 లక్షల రూపాయలతో 392 ఇరిగేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (మేజర్, మైనర్)వరదనష్ట మరమ్మతు మరియు పునరుద్ధరణ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో నిడదవోలు ఎర్రకాలువను అందులో అంతర్భాగం చేసి స్థానిక రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవడంతో మంత్రి కందుల దుర్గేష్ పనితీరుపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు.. గతేడాది జులై 2024లో వరదలు వచ్చి నిడద వోలు నియోజకవర్గంలో ఎర్రకాలువ ముంపు ధాటికి భారీగా నష్టం వాటిల్లిన నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ శాశ్వత పరిష్కారానికై పరితపించారు. గడిచిన 5 ఏళ్ళలో ఈ అంశాన్ని పట్టించుకోకపోవడం వల్ల మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ అంశాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి అంతిమంగా ఎర్రకాలువ ముంపు శాశ్వత పరిష్కారానికి బాటలు వేశారు. ఇటీవల మంత్రి దుర్గేష్ తీసుకున్న చర్యలతో మొంథా తుఫాన్ ధాటికి భారీ నష్టం వాటిల్లకుండా అరికట్టగలిగారు. గతేడాది ఎర్రకాలువ ముంపుకు పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వంతో చర్చించి దాదాపు రూ.5 కోట్లకు పైగా పరిహారం చెల్లించేందుకు కృషి చేశారు. ఇచ్చిన మాట ప్రకారం మంత్రి కందుల దుర్గేష్ నీటి వృథాకు, ముంపుకు అడ్డుకట్టు వేసి ఆయకట్టు రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచారు.

# దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులను అరికట్టాలి

**ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం**




దళితులు, గిరిజనులు, మైనార్టీ లపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించారు. దేశంలో దళితులు, గిరిజనులు, క్రైస్తవులు, ముస్లీం మైనారిటీలపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ దేశావ్యాప్త నిరసనలో భాగంగా మంగళవారం అమలాపురం కలెక్టర్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా ఇన్చార్జ్ కామ్రేడ్ దేగా ప్రభాకర్ మాట్లాడుతూ ఈ దేశంలో దళితులు గిరిజనులు, మహిళలు మైనార్టీలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని అమలు చేయకుండా ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదానికి: ప్రస్తుత పాలకులు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను అమలు చేయకుండా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్ అనుబంధంగా ఉన్న బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల పై వివక్ష కొనసాగిస్తూ ఆ ప్రజలను అభద్రతా భావంలోకి నెట్టివేశారని దేగా ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. అదాని అంబానీ మెటల్ లాంటి కార్పోరేట్ సంస్థలకు ఈ దేశాన్ని తాకట్టు పెట్టి భారత ప్రజలను, పేదప్రజలను వారి సమస్యలను పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. జనగణనలో కుల గణన చేపట్టి వివిధ సామాజిక వర్గాల ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించి సామాజిక న్యాయం పాటించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం ద్వారా రిజర్వేషన్ వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. పరిశ్రమల స్థాపనకు పంటకు పనికిరాని భూములు ఇస్తే పర్వాలేదని కానీ రెండు లేదా మూడు పంటలు పండే సారవంతమైన భూములను కార్పోరేట్లకు ఇవ్వడం వలన దేశంలో ఆహార కొరత ఏర్పడటం, శ్రామికులకు, కూలీలకు జీవనోపాధి కరువు అవుతుందని అన్నారు. బీజేపీ మతోన్మాద విధానాలను ఎండగట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, రిజర్వేషన్స్ ప్రయివేట్ రంగంలో కూడా అమలుచేయాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దళితులు, బాలికల పై అత్యాచారాలు పెరిగిపోయాయని రామచంద్రపురంలో దళిత బాలికను దారుణంగా హత్యచేశారని ఈ హత్యపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. సత్తిబాబు, నాయకులు పెద్దిరెడ్డి. రాము, శీలం. వెంకటేష్, కొండే. రామకృష్ణ, చెల్లుబోయిన. తాతారావు,జి. రవికుమార్ దీపాటి. శివప్రసాద్,వేమగిరి. సామ్యూల్, చిట్టూరి. ప్రసాద్, దేవ. సురేష్ బాబు, గెడ్డం. ప్రభాకరరావు, పి. ఆనంద్,జి. దాసు, కామేశ్వరరావు,డి. భానోజీ, బత్తుల. మురళీకృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 16
ఆదివారం 16, నవంబర్ 2025

# నిడదవోలులో.... మంత్రి కందుల దుర్గేష్ సుడిగాలి పర్యటన

- తిమ్మరాజుపాలెంలో కోట సత్తెమ్మ ఆలయం సందర్శన..పుష్కర నిధులు, అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు నిధులతో అధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని వెల్లడి
- నిడదవోలు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలోని కార్తీక వన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్..హైందవ ధర్మాన్ని కాపాడటంలో నాయీ బ్రాహ్మణుల పాత్ర కీలకమని తెలిపిన మంత్రి దుర్గేష్
- యర్నగూడెం రోడ్ లో ఆదిత్య ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన మంత్రి దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి -నిడదవోలు

మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు నియోజక వర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. తొలుత తిమ్మరాజుపాలెంలోని కోట సత్తెమ్మ ఆలయాన్ని సందర్శించారు. అక్కడే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మంత్రి దుర్గేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ తిమ్మరాజుపాలెంలో కొలువైన కోటసత్తెమ ఆలయం మహిమాన్విత క్షేత్రం అని, భక్తుల కోరికలు తీర్చే తల్లిగా పేరుగాంచిందన్నారు.గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో ఒకవైపు పుష్కర నిధులతో కోట సత్తెమ్మ ఆలయాన్ని అధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని, మరోవైపు అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టులో ఈ ఆలయాన్ని అంతర్భాగం చేసి మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో భక్తులకు అనువుగా ఉండే విధంగా మౌలిక వసతుల కల్పన, భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కోట సత్తెమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని కాంక్షించారు.నిడదవోలు సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.మంత్రి దుర్గేష్ తో పాటు మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ ఉన్నారు.అనంతరం పటిక ఫ్యాక్టరీ వద్ద నిడదవోలు నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలోని కార్తీక వన మహోత్సవంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. హైందవ ధర్మ పరిరక్షణలో నాయీ బ్రాహ్మణుల పాత్ర కీలకం అన్నారు. నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో రాజమహేంద్రవరం హర్షిణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నాయీ బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు కోమటిపల్లి దుర్గారావును కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని కాంక్షించారు.అంతకుముందు నిడదవోలు పట్టణం యర్నగూడెం రోడ్ నందు ఏర్పాటు చేసిన ఆదిత్య ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.

## శ్రీ సత్య సాయి త్రాగునీటి వాటర్ ట్యాంకును ప్రారంభించిన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్



ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం

పోలవరం మండలం పోలవరంలో నూతనంగా నిర్మించిన శ్రీ సత్య సాయి త్రాగునీటి వాటర్ ట్యాంకు ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ట్యాంకు వద్ద పురోహితులచే శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. త్రాగునీరు ఎద్దడి రాకుండా అవసరం మేరకు పొదుపుగా నీటిని ఉపయోగించుకోవాలని బొరగం శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, జనసేన పార్టీ మండల కన్వీనర్ గుణపర్తి చిన్ని , నల్ల రాంబాబు, వినయ్, సాయి, స్థానిక ప్రజలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్ జి జి ఓ అసోసియేషన్ అక్క్షక్షులుగా చిక్కాల



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

తాలూకా యూనిట్ ఎలక్షన్స్ ఎకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఎపిఎన్ జిజిఓ అసోషియేషన్ మండపేట తాలుకా యూనియన్ అధ్యక్షులు జిత్తుగ మల్లి కార్జునరావు , సహాయ ఎలక్షన్ అధికారిగా సెక్రటరి మోహన్, వ్యవహరించారు .అధ్యక్షులు గా చిక్కాల సూర్యారావు, సహాధ్యక్షులుగా గౌరిశ్వర్రావు.వైస్ ప్రెసిడెంట్లుగా సద్గురు మూర్తి,ఇమాను షరీఫ్ పి.రాజారావు,డాక్టర్ ఎస్. ప్రవీణ్ ,ఉమెన్ వైస్ సిడెంట్ పి ఎస్. వరలక్ష్మి కార్యదర్శిగా నయనాల శ్రీనివాస రావు , ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి. సత్యనారాయణ,జాయింట్ సెక్రటరీగా ఎ.శ్రీనివాస్ అశోక్, వెంకట్రావు,కె.ఈశ్వరి, ఉమెన్ జాయింట్ సెక్రటరీ వి.రోజామణి ట్రెజరర్గా ఎం కాశీ విస్వేశ్వర రావు , జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎం.వి సుబ్రహ్మణ్యంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ఎపి ఎన్ జిజిఓ ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని జిల్లా హడహక్ కమిటి చైర్మన్ మాదవరపు వెంకటేశ్వర్లు అభినందించారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకురండి

- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉప కులపతి డి. మునిరత్నం నాయుడుకి మంత్రి దుర్గేష్ సూచన
- రాజమహేంద్రవరంలోని నివాసంలో మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉప కులపతి డి. మునిరత్నం నాయుడు
- తొలి వైస్ ఛాన్స్ లర్ గా బాధ్యతలు స్వీకరించిన డి. మునిరత్నం నాయుడుకు అభినందనలు తెలిపిన మంత్రి దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి -రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తొలి ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరించిన డి. మునిరత్నం నాయుడు మంగళవారం మంత్రి కందుల దుర్గేష్ ను హుకుంపేటలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఆయన్ను అభినందించారు. విశ్వవిద్యాలయానికి సంబంధించిన పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని, తెలుగు భాషా పరిరక్షణకు పాటు పడాలని సూచించారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కొత్త కోర్సులు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి దుర్గేష్ సూచనలు చేశారు.

## చించినాడ గోదావరిలో దూకి ఆత్మ హత్యకు పాల్పడిన తండ్రి, కుమారుడు, కుమార్తె గల్లంతు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పశ్చిమ గోదావరి జిల్లా చించినాడ గోదావరిలో దూకి ఆత్మ హత్యకు పాల్పడిన తండ్రి, కుమారుడు, కుమార్తె గల్లంతు అయినట్లు తెలిసింది.పశ్చిమ గోదావరి జిల్లా శిరిగినీడి దుర్గాప్రసాద్, (తండ్రి), కుమారుడు శిరిగినీడి మోహిత్ (14 సం.),ల మృతదేహాలు లభ్యం అయినట్లు సమా చారం.కాగా కుమార్తె శిరిగినీడి చిట్టి (11 సం.) మృతదేహాలు కోసం గజ ఈతగాళ్లు, పోలీసులు గాలిస్తున్నట్లు తెలిసింది.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ సాధించిన లేఖ నిహారిక.

### విజేతకు మంత్రి సుభాష్ ప్రశంసలు.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం



ఈనెల 16న కాకినాడలో జరిగిన నేషనల్ కరాటే పోటీల్లో బ్లాక్ బెల్ట్ సాధించిన రామచంద్రపురంకు చెందిన 8 వి తరగతి విద్యార్థిని కారుమూరి లేఖ నిహారిక ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంలు అభినందించారు. తాను గెలిచిన ట్రోఫీతో నిహారిక తన తల్లి దేవీ ప్రియతో కలిసి మంత్రి సుభాష్ ను క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. నేషనల్ కరాటే బ్లాక్ బెల్ట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో అనేక మంది క్రీడాకారిణిలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించిన నిహారిక మరో పక్క కిక్ బాక్సింగ్, బాక్సింగ్, క్లాసికల్ డాన్స్ తదితర విభాగాల్లో కూడా అంతర్జాతీయ స్థాయిలో గతంలో గోల్డ్ మెడల్స్ గెలుచుకున్నారు. నిహారిక ప్రతిభను ప్రోత్సహిస్తూ మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం తమ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు లక్షా 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన సంగతి తెలిసిందే. త్వరలో జరగబోవు ప్రపంచ కప్ కిక్ బాక్సింగ్ లో కూడా బంగారు పతకం సాధించాలని ఈ సందర్భంగా మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం లు ఆశీర్వదించారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, కృష్ణారావు పలువురు నిహారికను, ఆమె కోచ్ మాస్టర్ బి. కె. రత్నంను ఈ సందర్భంగా అభినందించారు.

## నాటు సారా తయారుచేసిన విక్రయించిన కఠిన చర్యలు

కె.వీరబ్రహ్మం, ఎక్సైజ్ సీఐ

మహాలక్ష్మిదేవిపేటలో నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తికి రిమాండ్



ప్రజా భూమి ప్రతినిధి - పోలవరం

నాటు సారా తయారు చేసిన విక్రయించిన రవాణా చేసిన అటువంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలవరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.వీరబ్రహ్మం హెచ్చరించారు. నాటు సారా విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో మంగళవారం పోలవరం మండలం గుటాల పంచాయతీ మహాలక్ష్మిదేవిపేట లో దాడులు నిర్వహించి నేతల నరేష్ అను వ్యక్తి ని అదుపులోకి తీసుకుని అతను వద్దనుండి రెండు లీటర్లు నాటు సారాను స్వాధీనం చేసుకుని నేతల నరేష్ ను రిమాండ్ కు తరలింనట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.వీరబ్రహ్మం తెలిపారు. ఎవరైనా నాటుసారా అమ్మిన రవాణా చేసిన తయారుచేసిన ఎక్సైజ్ అధికారులకు సమాచారం తెలియజేసి నాటు సారా నిర్మూలనకు సహకరించాలని ప్రజలను కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె వీరబ్రహ్మం , స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు..

## పండగలా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్

### రైతుల ఖాతాల్లో బుధవారం నిధులు జమ

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు బుధవారం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఏర్పాటుతో ఏటా రైతుల ఖాతాల్లో రూ.20 వేలు జమవుతున్నాయని జిల్లా వ్యవసాయ అధికారి డీఏంఎఫ్ విజయకుమారి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే తొలి విడతగా ఒక్కో రైతు ఖాతాలో రూ.7వేలు జమకాగా, ఈ ఏడాది రెండవ విడతగా బుధవారం మరో రూ.7 వేలు జమకానుంది. అందులో భాగంగా అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం నుంచి రెండో విడతగా ఒక్కో రైతుకు రూ.5 వేల చొప్పున జిల్లాలోని 1,18,629 మంది రైతుల ఖాతాల్లో రూ.59.31 కోట్లు జమకానుండగా పీఎం కిసాన్ కింద 2వ విడతగా ఒక్కో రైతు ఖాతాలో రూ.2 వేలు చొప్పున 1,02,015 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 20.40 కోట్లు జమకానుందని, కాగా మొత్తంగా 1,18,629 మంది రైతుల ఖాతాల్లో రూ. 79.72 కోట్లు జమకానుందని వివరించారు. జిల్లాలో మైలవరం నియోజక వర్గానికి సంబంధించి ఇబ్రహీంపట్నం మూలపాడు గ్రామంలో, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి సంబంధించి కే.వి కండ్రిక పిఏసిఎస్ నందు, జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించి బండిపాలెం రైతు సేవ కేంద్రం నందు, నందిగామ నియోజకవర్గానికి సంబంధించి నందిగామ నందుగల బాబు జగ్జీవన్ రామ్ హాల్ నందు, తిరువూరు నియోజకవర్గానికి సంబంధించి గంపలగూడెం ఎంఏఓ కార్యాలయం నందు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అంతే కాకుండా జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో స్మార్ట్ టీవీల ద్వారా ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కార్యక్రమములను ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులకు అందించనున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారు ఇప్పటికే క్షేత్రస్థాయి అధికారులకు, సిబ్బందికి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి కార్యక్రమాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారని వివరించారు.

# "దిశ" సమావేశం.. పనులు నత్త నడకగా సాగుతుండటంపై ఎంపీ ఆగ్రహం

- జిల్లాలో అభివృద్ధి పనుల్లో అలసత్వంపై ఎంపీ ఆగ్రహం.
- ఎంతో కష్టపడి తాను రోడ్లు, రైల్వే ఆర్వోబీలకు అనుమతులు తీసుకువస్తుంటే అధికారుల్లో చలనం ఉండటంలేదని ఎంపీ ఆవేదన.
- పనుల పురోగతిపై ఖచ్చితమైన డేట్ లైన్ విధించుకుని పనిచేయాలని హితవు.
- ఎంపీ అభిప్రాయాలను సమర్థించిన ఎమ్మెల్యే చింతమనేని.
- ఏలూరు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో అవకతవకలపై నిలదీసిన ఎంపీ
- ఎంపీ ప్రశ్నలకు నీళ్లు నమిలిన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు నత్త నడకగా సాగుతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరు పట్టణం 32వ డివిజన్ పరిధిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ. 64.08 లక్షలు ఎంపీ నిధులతో చేపట్టిన పోలీస్ విశ్రాంతి మహిళ, పురుషుల బ్యారక్ నిర్మాణ పనులు 9 నెలలైనా పూర్తికాకపోవడంపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు చివరిదశకు వచ్చాయని, నెల రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. జిల్లాలో దారుణంగా దెబ్బతిన్న రోడ్ల నిర్మాణంపై అధికారులు దృష్టి పెట్టాలని ఎంపీ కోరారు. అదేవిధంగా రోడ్ల నిర్మాణంలో నాణ్యతపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అధ్వాన్నంగా మారిన జంగారెడ్డిగూడెం- ఏలూరు రోడ్డు నిర్మాణం పనులు ఇటీవలే మొదలయ్యాయని, మొదటి దశలో 11 కోట్ల ఎండిబి 6 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. దీనిపై స్పందించిన ఎంపీ జంగారెడ్డిగూడెం- ఏలూరు రోడ్డును జాతీయ రహదారిగా మార్చేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ రహదారిని జాతీయ రహదారిగా మార్చేందుకు కేంద్రంతో మాట్లాడుతానని ఎంపీ తెలిపారు.ఏలూరు పార్లమెంట్ పరిధిలోని రైల్వే శాఖకు సంబంధించిన పనుల పురోగతిపై సమీక్షించిన ఎంపీ.. 12 ఆర్వీబీలకు కేంద్రం నుంచి అనుమతులు వచ్చినప్పటికీ నిర్మాణ పనులు ఇంత వరకూ మొదలు కాకపోవడంపై ప్రశ్నించారు. అప్రోచ్ రోడ్లతో సహా రైల్వే శాఖనే ఆర్వీబీల నిర్మాణ బాధ్యత చేపట్టాలని ఈ సందర్భంగా ఎంపీ స్పష్టం చేశారు. దీనిపై సమాధానమిచ్చిన రైల్వే అధికారులు.. ఎంపీ ప్రతిపాదనలను ఉన్నతాధికారుల వద్దకు తీసుకెళతామని చెప్పారు. ఏలూరు రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు 2026 ఫిబ్రవరి కల్లా పూర్తవుతాయని ఈ సందర్భంగా రైల్వే శాఖ అధికారులు హామీ ఇచ్చారు. కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్ డీపీఆర్ లో జంగారెడ్డిగూడెం వద్ద తప్పనిసరిగా రైల్వే స్టేషన్ ఉండాలని అధికారులకు సూచించారు ఎంపీ.

ఏలూరు పార్లమెంట్ పరిధిలో 62 పెద్ద పరిశ్రమలు ఉన్నాయని, సి ఎస్ ఆర్ కింద నిధులు ఇచ్చి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములయ్యేవిధంగా ఆఆ పరిశ్రమల అధిపతులతో



మాట్లాడాలని అధికారులను ఆదేశించారు ఎంపీ. ప్రతి మేజర్ కంపెనీ తమ లాభాల్లో 5 శాతం కార్పొరేట్ సామాజిక బాధ్యత ( సి ఎస్ ఆర్) కింద ఖర్చు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ, అనేక సంస్థలు నిధులు ఇవ్వటం లేదని, దీనిపై పరిశ్రమల శాఖ అధికారులు దృష్టి పెట్టాలని ఎంపీ సూచించారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం, ఆసుపత్రి నిర్వహణ తీరుపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేషెంట్లకు మందులు సరిగా ఇవ్వటం లేదని, చిన్న చిన్న స్థాయి వైద్యం చేయాల్సిన కేసులు కూడా విజయవాడ ఆసుపత్రికి పంపిస్తున్నారన్న ఆరోపణలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ పై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ అధ్వాన్నంగా ఉందని, సోమవారం రాత్రి ఆకస్మిక తనిఖీలో తాను స్వయంగా చూశానని చెప్పిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్, నిత్యం వందలాది మంది పేద ప్రజలు వైద్యం కోసం వచ్చే సర్వజన ఆసుపత్రి నిర్వహణ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమయంలో జోక్యం చేసుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించాల్సిన 108 వాహనాలను ఏలూరు ప్రభుత్వాసుపత్రి నుంచి విజయవాడకు పేషంట్లు తరలించడానికి ఉపయోగించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన ఆసుపత్రి సూపరింటెండెంట్.. ఆరోపణలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటానని, సిబ్బంది కొరత వల్ల కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవమేనని అంగీకరించారు. సమావేశం చివరిలో మాట్లాడిన కలెక్టర్ వెట్రి సెల్వి .. ఈ దిశా సమావేశంలో ప్రస్తావించిన విషయాలు, సమస్యలపై నిరంతర సమీక్షలు జరిపి, వచ్చే సమావేశంలోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం కొద్దిసేపు మీడియాతో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ఎంతో కష్టపడి తాను రోడ్లు, రైల్వే ఆర్వోబీలకు, ఇతర ప్రాజెక్టులకు అనుమతులు తీసుకువస్తుంటే అధికారుల్లో చలనం ఉండటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు పరిధిలో ఇప్పటికే ఐదు పరిశ్రమలు తీసుకువచ్చానని, మరో నాలుగు పరిశ్రమలకు వచ్చే రెండు మూడు నెలల్లో శంకుస్థాపనలు చేయనున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులకు అధికారులు సహకరించి వేగంగా పనిచేస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు.